# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

**బుధవారం, ఫిబ్రవరి 22, 2012**

**13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- I నంబరు -- 6**

**శక సంవత్సరం – 1933, ఫాల్గుణం –3**

## WEDNESDAY, THE 22nd FEBRUARY, 2012

**13 L.A. IX SESSION, VOL— I No. - 6**

**3 - Phalgun, 1933 - S.E.**

#

**శాసన సభ సచివాలయం**

**పబ్లిక్ గార్డెన్స్**

**హైదరాబాదు – 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్  శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్  కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : ఆరవ రోజు)

## బుధవారం, ఫిబ్రవరి 22, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా కార్యక్రమము

3. సభా సమక్షంలో పెట్టబడిన పత్రము

4. ప్రకటన

5. ప్రభుత్వ తీర్మానము

సభ నుండి టి.ఆర్.ఎస్. సభ్యులను రెండు రోజులు సస్పెండ్ చేయుట గురించి

6. సభా కార్యక్రమం

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

బుధవారం, ఫిబ్రవరి 22వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: I have received notices for admission of various Adjournment Motions. Let me read first.

1) An Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar Garu and others, regarding “ACB raids on Liquor Syndicates”.

2) An Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others, regarding “The need to adopt a resolution for formation of Separate Telangana State.”

3) An Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Saab and others, regarding “The alleged injustice to Urdu-Speaking candidates in the Recruitment Tests.”

4) An Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others, regarding “The need to provide immediate assistance in the areas declared as Drought Affected.”

5) An Adjournment Motion given notice of by Sri E. Lakshmi Narayana Garu, regarding “The alleged harassment of employees after the recent strike.”

6) An Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu, regarding “Regularization of employees working in Indira Kranthi Patham.

**All the notices have been disallowed.**

('తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు కొంత మంది పోడియం వద్దకు వచ్చి 'తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి' 'విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.)

( కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'మద్యం మంత్రిని బర్తరఫ్ చేయాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు.)

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) (మైక్‌లేకుండా) : రాష్ట్రంలో మద్యం సెండికేట్లు నాలుగు వందలు ఉన్నాయి. రాజకీయ నాయకులు పంచుకొంటోంది రూ.1200కోట్లు సార్.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట) (మైక్ లేకుండా): మాకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వండి. ఈ సమావేశాల్లో ఏదో ఒక రోజున తెలంగాణాపై తీర్మానం పెట్టమనండి. ప్రభుత్వం ఈ విషయాన్ని దాటవేస్తే ఎట్లా? ఇది అన్యాయం సార్.

(అంతరాయం)

('తెలంగాణా రాష్ట్ర సమితి' సభ్యులు కొంత మంది పోడియం వద్ద నిలబడి 'తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి' 'విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి' 'ఉపాధ్యాయ మరియు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి' 'హామీలు వద్దు, ఆచరణ కావాలి', 'తెలంగాణాపై శాసన సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి', 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' ' ఉద్యమ కారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అంటూ పదే పదే నినాదాలు చేశారు.)

( భారతీయ జనతా పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'తెలంగాణా విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి' అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు.)

**ఉ.9.10**

(అప్పటికే పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు 'తెలంగాణాకు చెందిన కాంగ్రెస్ సభ్యులారా స్పందించండి, తెలంగాణాకు చెందిన తెలుగు దేశం పార్టీ సభ్యులారా స్పందించండి' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు, భవనాల శాఖా మంత్రి) ః అధ్యక్షా, మీ ద్వారా సభకు అంతరాయం కలిగిస్తున్న టిఆర్ఎస్ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఐదవ పని దినము. ఇప్పటి వరకు ఒక్క ప్రశ్నకు సంబంధించిన సమాధానం కాని సంవత్సరం మొత్తానికి అవసరమైన పాలసీ డాక్యుమెంటు అయిన గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన చర్చ కాని యాన్యువల్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన చర్చ కాని చేపట్టడం జరగలేదు. ఇది మనందరికీ గౌరవం కాదు. బయట పౌరులు శాసనసభ గురించి తక్కువగా అంచనా వేసే ప్రమాదం ఉంది. ఇది ఏ సభ్యునికి, ఏ పార్టీకీ, ఏ శాసనసభ్యుడికైనా గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం అవుతుంది. ఈ వేదికను కేవలం పార్టీ రాజకీయాలకు మాత్రమే పరిమితం చేసినట్టు ఉండడం అనేది బాధ్యతా రాహిత్యం అవుతుంది. ఏ రాజకీయ పార్టీ ఇటువంటి పని చేసినా ప్రజలు అర్థం చేసుకుంటారని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సంబంధించినటువంటి పాలసీ డాక్యుమెంట్ అయినటువంటి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం గురించి చర్చించవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఆ తీర్మానం మీద చర్చ జరుపుదామని అన్ని పార్టీలు మీ దగ్గర కూర్చున్నప్పుడు ఒక అంగీకారానికి రావడం జరిగింది. దయచేసి పోడియం దగ్గర ఉన్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులను కోరుతున్నాను. ఇతర పార్టీ సభ్యులందరూ సహకరించడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితి సభలో నెలకొంది. దయచేసి వారికి ఉన్న అంశాలను చర్చించడానికి ఏదైనా ఒక రూపంలో అనుమతించినప్పుడు తప్పకుండా చర్చించడానికి అవకాశం ఉంది. అవసరమైన సందర్భంలో సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సరైన పద్ధతిలో వస్తే బాగుంటుంది తప్ప ఐదవ రోజు సభకు అంతరాయం కలిగించడం ధర్మం కాదని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సభ సజావుగా జరగడానికి సహకరించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

(అప్పటికే పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు జై తెలంగాణా, జై జై తెలంగాణా, ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలి, శాసనసభలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

جناب کے۔تارکہ راما راؤ (Sri K.Taraka Rama Rao): اسپیکر صاحب! ہمارا argument تو سن لیجئے۔ ہم کو بھی بولنے دیجئے صاحب۔

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మా గొంతు నొక్కుతారా? మేము ఎందుకు చేస్తున్నామో చెప్పుకునే అవకాశం లేదా? మాకు మాట్లాడే అవకాశం లేదా?

మిస్టర్ స్పీకర్ః రాజేందర్‌గారు I have been telling you. మీరు ఈ సభా సమయాన్ని ఉపయోగించుకోండి. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో మీరు కూడా మాట్లాడండి. ఈ అంశంపై మీరు కూడా మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావుః తెలంగాణాకు సంబంధించిన తీర్మానం ఈ రోజే పెట్టమని అనడం లేదు. ఈ రెజల్యూషన్ ఎప్పుడు పెడతారో చెప్పండి. మేము కూర్చుంటాము. సమాధానం చెప్పకుండా దాటవేస్తూ సభా సమయాన్ని వృధా చేస్తే ఎలా? సభ జరగకుండా చూస్తున్నారు. ప్రభుత్వానికి సభ జరపాలని లేదు. సభ వాయిదా వేసుకుని పోతే ఎలా? అవునా, కాదా అనేది చెప్పండి. ప్రభుత్వం చెప్పదు, ప్రతిపక్షం అడగదు. చెప్పే వాళ్లు చెప్పరు, అడిగే వాళ్లు అడగరు.

MR. SPEAKER: Now, the House is adjourned for half-an-hour.

**(The House then adjourned at 9-14 AM for half-an-hour)**

**ఉ.11.30**

(The House reassembled at 11.30 AM with the Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమం

(As soon as the House is reassembled the Members belonging go TRS trooped into the Well of the House raising slogans like 'Jai Telangana' 'Jai Jai Telangana')

MR. SPEAKER: All the Questions are postponed.

The Papers included in the Agenda are deemed to have been placed.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రము

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its Meeting held on 21st February, 2012.

MR. SPEAKER: I request the Hon'ble Members to please co-operate. As discussed in the BAC we must go with the Business of the House.

# ప్రకటన

I am to announce to the House that the Cut Motions on Demands for Grants for Budget 2012-13 will be received upto 5.00 PM on 24.12.2012.

Now, let us go into the Discussion on Motion of Thanks on Governor's Address.

I would like to remind to the House that the Time allotted for this Debate is 6 Hours.

| | | |
|---|---|---|
| INC | - | 2 Hrs. 15 Minutes |
| TDP | - | 1 Hr. 30 Minutes |
| PRP | - | 25 Minutes |
| TRS | - | 25 Minutes |
| MIM | - | 20 Minutes |
| CPI | - | 20 Minutes |
| CPI (M) | - | 10 Minutes |
| LS | - | 10 Minutes |
| Independents | - | 10 Minutes |

This is the time that has been arrived at on a consensus. We will have the Debate for six hours. I hope the House will run upto 4.00 PM with Working Lunch.

I request all the Members to please co-operate. Let us go on with the Discussion on Motion of Thanks on Governor's Address.

(INTERRUPTIONS BY TRS MEMBERS)

You are most welcome to come and participate in the Debate – that is what I have been asking all of you.

SRI K. TARAKA RAMA RAO (Sirisilla): We are ready to co-operate. Let them say when they are going to introduce the Resolution in the House.

(INTERRUPTIONS BY TRS MEMBERS)

# ప్రభుత్వ తీర్మానము

## సభ నుంచి టి.ఆర్.ఎస్. సభ్యులను రెండు రోజులు సస్పెండ్ చేయట గురించి

శ్రీ ధర్మాన ప్రసాద రావుః సర్, నేను మీ ద్వారా టి ఆర్ ఎస్ సభ్యులకు సభా కార్యక్రమాలు జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సభా కార్యక్రమాలు సక్రమంగా నడపడానికి తమరు సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. లేకపోతే సభా కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి ఇతర మార్గాలను అన్వేషించడానికి నాకు అవకాశమివ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER: I am requesting all the Hon'ble Members to please co-operate. Let us go on with the Debate in the House. You have a wonderful opportunity. మీరు లేవనెత్తాలనుకున్న అంశాలపై మీరు ఈ సందర్భంగా చర్చించవచ్చు.

శ్రీ ఈటెల రాజేందర్: నాలుగున్నర కోట్ల మంది తెలంగాణా ప్రజల గురించి మేము సెస్పెండ్ కావడానికి సిద్ధంగా వున్నాం సార్.

మిస్టర్ స్పీకర్: గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే చర్చకు గాను మీ పార్టీకి 25 నిమిషాలు కేటాయించాము. ఆ సందర్భంగా మీరు ఆ అవకాశాన్ని వినియోగించుకోండి.Rajender garu, I have allowed time to you. Please avail the opportunity.

(INTERRUPTIONS BY TRS MEMBERS)

I know Your constraint on the issue. I am giving you opportunity. Please use the opportunity. ఆ చర్చ సందర్భంగా మీరు లేవెత్తాలనుకున్న అంశాలపై కూడా మాట్లాడండి.

శ్రీ కె. తారకరామారావు: మా కమిట్‌మెంట్ తెలంగాణా అయినప్పుడు తెలంగాణాపై తప్ప వేరే విషయాలగురించి ఎలా మాట్లాడతాము సార్?

(INTERRUPTIONS BY TRS MEMBERS)

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సర్, గడచిన ఐదు రోజులుగా సభ నడవడం లేనందువలన గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను కొనసాగించలేకపోతున్నాము. అందువల్ల Speaker Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for two days:

Sri G. Arvinda Reddy
Sri K. Eswar
Sri T. Harish Rao
Sri N. Odelu
Sri K. Sammaiah
Sri K. Taraka Rama Rao
Sri K. Vidyasagar Rao
Sri P. Srinivas Reddy
Sri Somarapu Satyanayana

(INTERRUPTIONS BY TRS MEMBERS)

MR. SPEAKER: Please, I can only appeal to all the Members to please co-operate in the interest of the House. You must co-operate. Let us go on with the Business of the House.

(INTERRUPTIONS BY TRS MEMBERS)

Before the Motion is moved for voting, I request the Members to once again please co-operate.

(Even then the Members belonging to TRS did not relent and continued sloganeering)

Chair is constrained to go ahead with the Motion.

Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day:

Sri G. Arvinda Reddy
Sri K. Eswar
Sri T. Harish Rao
Sri N. Odelu
Sri K. Sammaiah
Sri K. Taraka Rama Rao
Sri K. Vidyasagar Rao
Sri P. Srinivas Reddy
Sri Somarapu Satyanayana

(PAUSE)

The Motion was carried and the Members were suspended from the service of the House for two days.

MR. SPEAKER: I request the Members suspended to leave the House.

శ్రీ కె.తారక రామారావుః ఓటింగ్ పెట్టండి సార్....... ఎన్ని సార్లు సస్పెండ్ చేస్తారు?

MR. SPEAKER: I request the Member to please leave the House. Please co-operate.

ఉ.11.40

(సస్పెండ్ అయిన టి.ఆర్.ఎస్ శాసనసభ్యులను మార్షల్స్ సభ బయటకు తీసుకెళ్లారు)

శ్రీ కె. సాంబశివ రావు (కొత్తగూడెం) : అధ్యక్షా, ఈరోజు తెలంగాణా రాష్ట్రం కోసం తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసినటువంటి కొంతమంది సభ్యులను సస్పెండ్ చేయడం చాలా బాధాకరం,

విచారకం. మీకు సభను నడిపించాలనే ఉద్దేశ్యం ఉన్నప్పటికీ, ఆ బాధ్యతను నిర్వర్తించినప్పటికీ కూడా ఇటువంటి పరిణామం తలెత్తడానికి కారణం ఈ ప్రభుత్వమేనని స్పష్టంగా మనవి చేస్తున్నాను. అనేక సందర్భాలలో, అనేక పర్యాయాలలో తెలంగాణా అంశం పట్ల, అనేక ప్రకటనలు, అనేక కమిటీలు వేసి ఆ విధంగా తెలంగాణా వస్తుందనే భావనను కల్పించి తద్వారా తెలంగాణా ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న కారణం వల్ల దాదాపు ఏడు వందల మంది విద్యార్థులు, యువతీయువకులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఈ పరిస్థితులలో పూర్తి బాధ్యతను వహించవలసింది ఈ ప్రభుత్వమే. ఇప్పటివరకూ ఈ సభను నడవనివ్వకుండా అడ్డుపడడానికి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలి. సభను నడిపించవలసిన బాధ్యత వారికి ఉండాలి. ప్రెస్టేజ్‌గా తీసుకోకుండా ఏదో ఒక సందర్భాన్ని ఫిక్స్ చేసి, తద్వారా తెలంగాణా రాష్ట్రం కొరకు ఒక తీర్మానాన్ని మన అసెంబ్లీ నుండి, కేంద్రానికి పంపిస్తే బాగుంటుందని తెలియజేస్తూ, వారిని సస్పెండ్ చేసిన దానికి నిరసనగా నేను వాకవుట్ చేస్తున్నాను.

( సిపిఐ పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ ఇ. లక్ష్మినారాయణ (నిజామాబాద్): అధ్యక్షా, ఎన్నికల్లో తెలంగాణా అంశాన్ని ప్రజల ముందు ఉంచి ఇవ్వాళ చాలా మంది శాసనసభ్యులయ్యారు. ఇక్కడ అధికారంలోకి వచ్చిన పార్టీ కాని, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీ కాని మిగతా రాజకీయ పార్టీల సభ్యులు, తెలంగాణా విషయాన్ని చెప్పి, తెలంగాణా కోసం కట్టుబడి ఉంటామని ఎన్నికై ఇక్కడకు రావడం జరిగింది. ఇక్కడికి వచ్చిన తరువాత ఇచ్చిన హామీకి కట్టుబడలేదు. 760 మంది యువతీయువకులు తమ ప్రాణాలను బలి తీసుకోవడానికి వారు కారణబూతులయ్యారు. కమిటీల పేరుతో తాత్సారం చేస్తూ, ఈ ప్రజలకు ఇచ్చిన హామీని విస్మరించి, మోసం చేస్తున్నారు. తెలంగాణా అంశానికి సంబంధించి తీర్మానం చేయాలని గత అయిదు రోజులుగా పట్టుబట్టినా కూడా ప్రభుత్వం అందుకు అనుకూలంగా వ్యవహరించకపోవడం బాధాకరం. ప్రధాన ప్రతిపక్షం ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వాన్ని నిలదీసే విషయంలో లేకపోవడం బాధాకరం. ఇచ్చిన మాట మేరకు వ్యవహరిస్తామని ఇక్కడ పట్టుబడితే కొంతమంది శాసనసభ్యులను సస్పెండ్ చేయడాన్ని నిరశిస్తున్నాను. వాయిదా తీర్మానాన్ని చర్చకు తీసుకోకపోవడానికి, ఈ సభ్యుల సస్పెన్షన్‌కు నిరసన తెలుపుతూ వాకవుట్ చేస్తున్నాను.

( బిజెపికి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, ఈరోజు యం.ఐ.యం పార్టీకి సంబంధించినటువంటి ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ గారు ఇతర సభ్యులు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని ఇవ్వడం జరిగింది. వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ పరీక్షలను ఉర్దూ భాషలో నిర్వహించాలని వారు అడ్జర్న్‌మెంట్

మోషన్‌ని ఇవ్వడం జరిగింది. అయితే, అధ్యక్షా, ఈ సందర్భంలో తమ ద్వారా గౌరవ సభ్యులకు అలాగే ఇతర సభ్యులందరికీ నేను మనవి చేసేది ఏమిటంటే, అక్బరుద్దీన్ గారు, వారి పార్టీకి చెందిన మిగతా సభ్యులందరూ కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్‌ని ఇవ్వడం జరిగింది. ఈ వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ పరీక్షలను ఉర్దూ భాషలో కూడా నిర్వహించాలని, ఒక తెలుగు భాషనే కాకుండా ఉర్దూ భాషని కూడా ఇందులో చేర్చినట్లయితే బాగుంటుందని, ఆ విధంగా పరీక్షల ప్రక్రియను మొదలుపెట్టాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి గారు, సి.సి.ఎల్.ఏ అధికారులకు, మిగతా అధికారులకు ఈ విషయమై పరిశీలించమని చెప్పడం జరిగింది. కాని అధ్యక్షా, ఇప్పటికే ఈ వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ పరీక్షల యొక్క ప్రక్రియ ప్రారంభమైనది. నోటిఫికేషన్‌ను కూడా ఇవ్వడం జరిగింది. జె.ఎన్.టి.యు ద్వారా ఈ పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనిచ్చింది. జె.ఎన్.టి.యు ఇన్‌టర్న్, కాన్ఫిడెన్షియల్ క్వశ్చన్ పేపర్‌గా తీసుకురావాలి అని భావించింది. ఇది మొత్తం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు పదకొండున్నర లక్షల మంది అభ్యర్థులకు సంబంధించిన పరీక్ష కాబట్టి దీని ప్రక్రియను వారు వేగవంతం చేయడం జరిగింది. ఇప్పటి కే దీనికి సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షల ప్రక్రియ ప్రారంభం కావడం వల్ల ఉర్దూలో దీనికి తీసుకురావడానికి వీలు కలుగలేదు. ఇవ్వాళ హోమ్ శాఖ ద్వారా ఇప్పుడు రిక్రూట్ అయ్యేటువంటి కొన్ని ఉద్యోగాలకు సంబంధించి ఉర్దూ భాషలో కూడా పరీక్షలను నిర్వహించాలని, ఆ విధంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించి జీఓని విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా రిక్రూట్‌మెంట్ జరిగే మిగతా పరీక్షల రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి ఉర్దూ భాషలో, తెలుగు భాషలో పరీక్షలను నిర్వహించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. సంబంధిత శాఖలతో మాట్లాడిన తరువాత ఒక నిర్ణయాన్ని ప్రకటించడం జరుగుతోంది. ఈ యొక్క సమాచారాన్ని తమ ద్వారా యం.ఐ.యం నాయకులకు చెబుతున్నాను.

## సభా కార్యక్రమం

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

MR.SPEAKER: I think that has been clarified from the Government side, definitely they will try to accommodate. Now, we will go into the Motion of thanks on the Governor’s Address.

SRI P.ASHOK GAJAPATHI RAJU: One submission Sir, It is a good precedent that the Government is responding to the Adjournment Motion notices given by the Members. I have two Adjournment Motions, we request you to kindly see that Government will respond to this on the Floor of this House.

MR.SPEAKER: Needless to say Ashok Gajapathi Raju Garu, I have already taken it up. We are ready for the Agenda.

ఉ.11.50

డా.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడుతూ మొన్న నేను చాలా క్లుప్తంగా చెప్పాను. ప్రభుత్వం గవర్నర్ గారితో చాలా అవాస్తవాలు చెప్పించింది. దానిలో ప్రతి కామా, ప్రతి అక్షరం, ప్రతి పదం కూడా ప్రభుత్వానివే, గవర్నర్ గారివి కావు. వ్యవసాయం గురించి చాలా విషయాలు ఆయనతో చెప్పించారు. ఇవాళ రాష్ట్రంలో చూస్తే రాష్ట్ర ప్రభుత్వమే వ్యవసాయ ఖర్చులు పెరిగాయని, కనీస మద్దతు ధర ఇవ్వాలని కేంద్రానికి సిఫారసు చేసింది. దాని ప్రకారం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2136 ఇవ్వాలి. అంటే ఒక బస్తా ధాన్యానికి చూస్తే రూ.1560 నుంచి రూ.1570 ఇవ్వాలి. రాష్ట్రంలో ఇవాళ ఒక బస్తా ధాన్యానికి అధికారికంగా ఇస్తున్న కనీస మద్దతు ధర రూ.810 ఉంది. నేను ప్రజలకు అర్థం కావడానికే ఇలా చెబుతున్నాను. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న కనీస మద్దతు ధరకు రెట్టింపు ధర వరి ధాన్యానికి ఇవ్వాల్సి ఉంది. జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్నది కూడా కాంగ్రెస్ పార్టీయే. దానిని పక్కన పెడదాం. రాష్ట్ర ప్రభుత్వం ఎకరా వరి సాగుకు రూ.7200 ఖర్చు పెరిగిందని దాని వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగిందని చెబుతున్నది. వరితోబాటు మిగిలిన అన్ని పంటల వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు పెరిగాయని చెబుతూనే కనీసం వరికి కనీస మద్దతు ధర ఇపుడు ఇస్తున్న ధర కంటె కనీసం వంద రూపాయలు ఎక్కువ రావడం కోసం కావలసిన విధానాలు పాటించడానికి సిద్ధంగా లేదు. మూడు రోజుల క్రితమే నాతోబాటు వేలాది మంది ప్రభుత్వం అక్రమంగా చట్ట విరుద్ధంగా పెట్టిన ఆంక్షలను ఉల్లంఘిస్తూ వేరే రాష్ట్రాలకు వెళ్లాం. ప్రభుత్వం చట్ట విరుద్ధంగా మేం చేశామని అనుకొంటే మమ్మల్ని జైలులో పెట్టాలి. చట్ట విరుద్ధంగా వారు ఆంక్షలు పెట్టారనుకుంటే వారు విధించిన ఆంక్షలను ఉపసంహరించుకోవాలి. మమ్మల్ని అరెస్ట్ చేయలేదంటే ఈ రాష్ట్రంలో పరిపాలన ఉందా? నిజంగా అక్కడ మేం చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే మేం చట్టానికి బద్ధులం. ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంఘిస్తే చేస్తున్న తప్పును సరిదిద్దుకోవాలి.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు గత 30 సంవత్సరాల నుంచి నిత్యావసర వస్తువుల చట్టం కింద వచ్చిన ఆదేశాలన్నీ నా దగ్గర ఉన్నాయి. 2002లో చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగించాలని, నిత్యావసర వస్తువుల రవాణా మీద ఆంక్షలు ఉండకూడదని ఆదేశాలు విధించింది. ఆ తరవాత కేంద్ర ప్రభుత్వం కొన్ని కంట్రోల్ ఆర్డర్స్ ఇస్తూ మీరు రాష్ట్రంలో స్టాక్ పెట్టుకోవచ్చు గానీ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి రవాణా గానీ, సరఫరా గానీ, చేయకూడదని పరిమితమైన ఆంక్షలు డిస్పోజల్ గానీ విధించింది. Provided that nothing in this Clause shall affect the transport, distribution or disposal of these commodities to places of the

said State, nor shall be applicable to import of these commodities. ఇవాళ ఉల్లిపాయల ధర పెరిగిందని పాకిస్థాన్ నుంచి దిగుమతి చేసుకొన్నాం. కందిపప్పు ధర వంద రూపాయలు, 90 రూపాయలు ఉందని ఈ సభలో చాలా హంగామా జరిగింది. ఇవాళ మన రాష్ట్రంలో కందుల ధర కిలో 30 రూపాయలు ఉంటే పట్టించుకొనే నాథుడే లేడు. ప్రభుత్వ లెక్కల ప్రకారం వ్యవసాయోత్పత్తి ఖర్చు, ఎరువుల ధరలు ప్రభుత్వమే పెంచడం చేత ప్రభుత్వ లెక్కల ప్రకారమే వ్యవసాయ ఉత్పత్తుల కోసం ఖర్చు పెరిగిందని చెబుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చాలా గొప్పగా అమలుచేస్తున్నామని సంవత్సరానికి రూ.7000 కోట్ల ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం ఘనంగా చెప్పుకొంటోంది. ఈ రెండూ ప్రభుత్వమే చెబుతోంది. వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్నా ఈ ప్రభుత్వం మిన్నకుండిపోతూ రైతులను ఇంకా కిందికి దిగజారుస్తూ, రైతులను నాశనం చేయాలనే ఏకైక లక్ష్యంతో ఎలాగైనా రైతులను ఇంకా బాధ పెట్టాలని, వ్యవసాయం ఏమైనా ఫర్వాలేదనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తూ వ్యవసాయంకోసం మేం బోలెడంత పని చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. ఇంతకంటె బూటకం మరొకటి లేదు.

ఇవాళ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరిగాయని పెట్రోలు ధరలు పెంచుతున్నారు. విద్యుదుత్పత్తి ఖర్చులు పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాయి. తాగునీటి సరఫరా ఖర్చు పెరుగుతుందని హైదరాబాద్ నగర నీటి ఛార్జీలు కిలో లీటరు ఛార్జీ పెంచారు. గ్యాస్ ఖర్చు పెరుగుతుందని చెప్పి గ్యాస్ రేటు పెంచి మహిళలకు ఇబ్బందులు కలిగించారు. ఆర్టీసీ ఖర్చులు పెరుగుతున్నాయని చెప్పి ఆర్టీస్ బస్ ఛార్జీలు పెంచారు. అంటే ప్రభుత్వం చేతుల్లో ఉన్న ప్రతి దాని మీద మీరు రేట్లు పెంచారు. ఎందుకంటే ఖర్చులు పెరిగాయని అంటున్నారు. మేం అర్థం చేసుకోగలం ప్రభుత్వమేమీ నోట్లు ముద్రించడం లేదు. ముఖ్యమంత్రి గారి ఆస్తుల నుంచి, శాసనసభ్యుల ఆస్తుల నుంచి రావడం లేదు. వచ్చిన ఆదాయం కంటె పెట్టే ఖర్చు ఎక్కువగా ఉంది. ప్రభుత్వమే వ్యవసాయదారుల సాగు ఖర్చులు పెరిగాయని ఒప్పుకొంటోంది కానీ వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గాయని ప్రభుత్వమే చెబుతున్నా కూడా, ధరలు పెంచడం కోసం కాకుండా ధర తగ్గించడం కోసం మీరు విధానాలు చేపట్టడం చూస్తే, మీది వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న ప్రభుత్వమా, వ్యవసాయాన్ని నాశనం చేసే ప్రభుత్వమా అని స్పష్టంగా అడుగుతున్నాను. ఏ రంగంలో అయితే ప్రజలకు అన్యాయం చేస్తున్నామో ఆ రంగం మీద దెబ్బ తీయాలని ప్రభుత్వ నియమావళిలో ఉందా? వ్యవసాయానికి ఎంత అన్యాయం చేస్తున్నారో స్పష్టంగా తెలుస్తుంది. రైతే రాజు అని చెప్పారు, వ్యవసాయమే దేశానికి వెన్నెముక అని చెప్పారు. పల్లెసీమలే పట్టుగొమ్మలు అని సినిమా డైలాగులా చెప్పి వ్యవసాయానికి మాత్రం ఆదాయం లేకుండా చేయాలని కనిపిస్తున్నది.

ఈ ప్రభుత్వం పదే పదే చెప్పుకొనేది ఈసారి గవర్నర్ గారి ప్రసంగంలో ఆర్థికంగా మేం చాలా గట్టిగా నిర్వహిస్తున్నామని, Fiscal Responsibility and Budget Management చాలా గట్టిగా

అమలుచేస్తున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వమే ఈ పుస్తకం సభ్యులందరికీ సరఫరా చేసింది. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ గారి ఆడిట్ 2010-11 లెక్కలు ఇచ్చారు. దయచేసి మంత్రులు కొందరైనా దీనిని చదవమని కోరుతున్నాను. 2008-09 లో మన ప్రభుత్వం ఈ చట్టం ప్రకారం చేశామని రూ.703 కోట్ల కేంద్ర ప్రభుత్వం నుంచి పొందింది. ఆ తరవాత చాలా పెద్ద అప్రతిష్ట ఈ రాష్ట్రానికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం దొంగ లెక్కలు చూపెట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి అక్రమంగా రూ.703 కోట్లు పరిహారాన్ని పొందిందని కేంద్ర ప్రభుత్వం ఆ రూ.703 కోట్ల తిరిగి తీసుకొంది. ఈ విషయం నేను సొంతంగా చెప్పలేదు. ఇది కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాకు వచ్చిన ఈ వివరాల ప్రకారం చెబుతున్నాను. అలాగే 2009-11 మరలా నిబంధనల ప్రకారం మేం చేశాం కాబట్టి మాకు నిధులు ఇవ్వాలని చెబితే కేంద్ర ప్రభుత్వం మీ లెక్కలు తప్పు, నిధులు ఇవ్వమని అంటే అప్పుడు అకస్మాత్తుగా పిడి లో ఉన్న మొత్తాన్ని ఉపసంహరించి ఆ అకౌంట్‌లోని ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా చూసి, అవసరాలను నిషేధించి ఆ నిధులను ల్యాప్స్ చేసి ఆ రూపంలో ఈ బడ్జెట్ మేనేజ్‌మెంట్ అర్హత సంపాదించి అప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకొంది. గవర్నర్ గారి ప్రసంగంలో బడ్జెట్ మేనేజ్‌మెంట్ బాగా చేస్తున్నామని చెప్పారు. ఇంత కంటె అవాస్తవం ఉంటుందా?

ఇంకొక చిన్న ఉదాహరణ చెబుతాను. దీనిలో ఒక వాక్యం మానవ వనరుల గురించి కొన్ని బాధలున్నాయి, సందేహాలున్నాయి, కన్సర్న్స్ ఉన్నాయని అన్నారు. ఎడ్యుకేషన్ ఉంది కానీ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఉండడంలేదు. యూనివర్సిటీలలో చదువుకున్నా కూడా ఉపాధి కష్టమవుతుంది అన్నారు. ఎక్కడైనా దానిని అధిగమించడానికి ఫలానా పని చేస్తామని చెప్పలేదు. మిణుకుమిణకుమనే ఆశతో చూసినా కూడా ఎక్కడా ఆ ఆనవాలు లేదు. మన రాష్ట్రంలో సుమారు 29 విశ్వవిద్యాలయాలున్నాయి. జిల్లాకొక విశ్వవిద్యాలయం పెట్టడమే గానీ వాటిలో 24 విశ్వవిద్యాలయాల్లో చాలా కాలం వైస్‌ఛాన్సలర్స్ లేరు. 14 విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. కొన్నింటికి వైస్ ఛాన్సలర్స్‌ను నియమించినా వారి సామర్థ్యాల గురించి సందేహాలున్నాయి. పాపం విద్యార్థులు చాలా కష్టపడి జీవితాన్ని ఫణంగా పెట్టి, రుణాలు తీసుకొని కష్టపడి చదవడానికి విశ్వవిద్యాలయాలలో చేరడం తప్పు, విద్యార్థుల తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన సొమ్ముతో అవస్థలు పడడం తప్ప ఈ ప్రభుత్వం ప్రజాధనం వేల కోట్ల రూపాయలు విద్యార్థుల చదువుకోసం ఖర్చు పెట్టడం తప్ప డిగ్రీలు పొందినా కూడా వారు జీవితంలో ఎందుకూ పనికిరాకుండా పోతున్నారు. లక్షల మంది యువత కష్టపడే తత్వం ఉన్నవారు తలెత్తుకొని బతకాలనే కోరిక ఉన్నవారు కూడా కేవలం ప్రభుత్వ అసమర్థత వల్ల, నిర్వాకం వల్ల, విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలు లేవని ప్రభుత్వానికి తెలిసి కూడా, కళాశాలల్లో, పాఠశాలల్లో ప్రమాణాలు లేవని ప్రభుత్వమే చెబుతున్నది, గవర్నర్ గారితో చెప్పించింది. మానవ వనరులలో మాకు కొన్ని కన్సర్న్స్ ఉన్నాయని, మాకు కొంత ఆందోళన ఉందని చెబుతున్నా ఒక్క చర్య కూడా తీసుకోలేదు. కనీసం తీసుకోవడనికి సిద్ధంగా

ఉన్నామని గవర్నర్‌గారి ప్రసంగంలో ఒక్క మాట కూడా లేదు. ప్రతి ఏడాది లక్షల మంది ఇంజనీరింగ్ గానీ, మెడిసిన్ గానీ, యూనివర్సిటీ డిగ్రీలు పొందుతున్నవారి పట్ల మనకు ఏమీ అక్కర లేదా?

మ.12.00

లక్షల మంది ఇంజనీరింగ్ గానీ, మెడిసిన్ గానీ లేదా యూనివర్సిటీ డిగ్రీలు పొందుతుంటే వాళ్ల బ్రతుకుల గురించి మనకేమీ అక్కర లేదా? కేవలం వాళ్లకు బిచ్చమేసినట్లుగా ఫీజు రీఇంబర్స్‌మెంటు ఇచ్చాము కానీ చదువు మాత్రం మీకు అందదు, ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్ అన్నట్లు మీ బ్రతుకులు మాత్రం శూన్యం అని వ్యవస్థను నిర్మాణం చేసి వాళ్లకు బ్రతుకులు లేకుండా చేస్తున్నారు. కేవలం ఫలానా తల్లి గర్భాన పుట్టారు కాబట్టి వాళ్లు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి విదేశాల్లోనో లేదా బాగా ఖరీదైన సంస్థల్లోనో చదువు చెప్పించుకోలేరు కాబట్టి వాళ్ల బ్రతుకు ఇంతే అని నిర్ణయం చేసామా? అంటే బీదరికం శాశ్వతంగా కొనసాగాలి, నైపుణ్యం పెరగకూడదు, ఆర్థిక ఉత్పత్తిలో, ప్రగతిలో వారు భాగస్వాములు కాకుండా ఉండటమే ప్రభుత్వం లక్ష్యమా? విషయం తెలిసి కూడా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుండి కూడా..... ఇవాళ విద్యా రంగంలో పాఠశాల విద్యకు గానీ, ఉన్నత విద్యకు గానీ రూ.20,000 కోట్లు బడ్జెట్‌కు మీరు ఈ సభ ద్వారా ఆమోదం పొంది ఖర్చు పెడుతున్నారు. ఈ డబ్బు ఎక్కడకు పోతున్నది? పోనీ పాఠశాల విద్య బాగుందా అని అంటే 40 శాతం మంది పిల్లలకు 4, 5 తరగతుల్లో ఉన్న పిల్లలకు మన రాష్ట్రంలో చదవడం రాదు. సర్వశిక్షా అభియాన్ పథకం ద్వారా వందల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి వస్తున్నాయి. మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా వందల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి వస్తున్నాయి. ఇది కేవలం కాంట్రాక్టర్ల కోసం భవన నిర్మాణ పథకాలు అయ్యాయి తప్ప విద్య ఎక్కడుంది. ఇవేళ నిరుపేదలైన పిల్లలు, దళిత పిల్లలు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్నారు.

43 సంవత్సరాల క్రితం నా 13 సంవత్సరాల వయస్సులో స్కూల్‌కు వెళుతున్న రోజుల్లో ఆనాడు పాఠశాలల్లో క్లాసు రూములు ఉండేవి కావు. టీచర్లకు డెబ్బై రూపాయలో, వంద రూపాయలో జీతం ఉండేది. చాలా అధ్వాన్న పరిస్థితులు ఉన్నా కూడా చాలా అద్భుతమైన విద్యనందించేవారు. ఇక్కడ కూర్చున్న వాళ్లలో చాలా మంది ఆనాడు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన వాళ్లున్నారు. ఇక్కడ మనం కూర్చోగలుగుతున్నాం అని అంటే సమాజానికి ఒక మార్గాన్ని చూపించగలుగుతున్నామని అంటే విద్య ఆనాడు అందింది. డబ్బు లేని నాడే సమాజాన్ని ప్రభుత్వాలు పట్టించుకున్నాయి. ఇవేళ జీతాలు చాలా పెంచాం. బిల్డింగులు చాలా కడుతున్నాం. వేల కోట్ల రూపాయల పద్దులు చూపెడుతున్నాం. అధ్యక్షా, గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పండి. మనం చదువుకున్న పాఠశాలలకు ఇప్పుడు మనం వెళ్లినట్లైతే ఆ స్కూళ్లల్లో పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఎంత మంది శాసన సభ్యులు ఇక్కడ కూర్చున్న వారు చెప్పగలరు. ఎన్ని నియోజక వర్గాల్లో స్కూళ్లు బాగున్నాయి? అక్కడ చదువు బాగా అందుతున్నదా?

దళితుల పిల్లలు, బలహీన వర్గాల పిల్లలు, నిరుపేదల పిల్లలు అక్కడకు వెళ్లినప్పుడు ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం కాబట్టి ఆ పిల్లలకు మంచి ప్రమాణం కలిగిన విద్య అందుతుంది, వాళ్ల భవిష్యత్తు బాగుంటుందనే విశ్వాసం ఏమన్నా ఉందా? దాన్ని పట్టించుకోకపోతే బీదరికాన్ని తొలగించడానికి మేమున్నాం అని చెప్పే హక్కు ఈ సభకు, ఈ ప్రభుత్వానికి ఉందా? అంటే ప్రజల్ని బిచ్చగాళ్లుగా మార్చి ప్రతి రోజూ అదిస్తాం, ఇదిస్తాం అని చెప్పి తాత్కాలికంగా వాళ్లను ఏమార్చి వాళ్ల బ్రతుకులు బాగు పడకుండా, నైపుణ్యం రాకుండా, ఆదాయాన్ని పెంచకుండా ఈ వికృత రాజకీయాన్ని కొనసాగించడమే ప్రభుత్వం లక్ష్యమైతే ఈ ప్రభుత్వం అద్భుత విజయాలను సాధిస్తున్నది. మీరు ఈ ప్రభుత్వం ఒక్కటేనా అని అనవచ్చు. నిజమే గతంలో చేసిన పాపాల ఫలితమే ఇది అనవచ్చు. కానీ గతంలో మనమంతా ఉన్నాం కదా? గతం గురించి నేను ఆలోచించడం లేదు. ఇప్పుడేమి చర్యలు తీసుకుంటున్నారో ఒక్కసారి ఆలోచించండి. విద్య విషయంలో ఇన్ని వేల కోట్ల రూపాయలు మనం ఖర్చు పెడుతుంటే మనం ఏమి చర్యలు తీసుకుంటున్నాం. పోనీ ఖర్చన్నా సరిగా పెడుతున్నామా? కేంద్రం నుంచి డబ్బు వస్తుంటే రాష్ట్రం నుంచి మీరు మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వడం లేదు కాబట్టి ఇప్పటికీ కూడా సర్వశిక్షా అభియాన్‌లో గానీ, మాధ్యమిక శిక్షా అభియాన్‌లో గానీ ఆ డబ్బును పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నాం.

శ్రీ కె.పార్థసారధి (మైకు లేకుండా) ః ఈ సంవత్సరం నిధులు లాప్స్ కాలేదు.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ ః గత సంవత్సరం సంగతి నేను చెబుతున్నాను. ఈ సంవత్సరం ల్యాప్స్ కాకపోతే సంతోషం. ఇదే అంశాన్ని రెండు, మూడు సార్లు నేను ఈ సభలో ప్రస్తావనకు తీసుకు వచ్చాను.

ఆరోగ్యం విషయానికొస్తే ఇప్పటికి కూడా దేశ సగటుతో పోల్చినా, దక్షిణాది రాష్ట్రాలతో పోల్చినా కూడా ఆరోగ్యశ్రీతో కలిపి మన రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్యం కోసం పెట్టే ఖర్చు చాలా తక్కువ. కేవలం నాలుగు శాతం మాత్రమే మనం ఆరోగ్యం కోసం ఖర్చు పెడుతున్నాం. కేరళ రాష్ట్రం అయిదు శాతం ఖర్చు పెడుతున్నది. భారత దేశంలో అన్ని రాష్ట్రాలతో కలిపి సగటు 4.6 శాతం ఉన్నది. మన రాష్ట్రంలో పెట్టే ఖర్చు కూడా దుర్వినియోగం అవుతున్నది, సద్వినియోగం కావడం లేదు. ఈ మధ్య గాంధీ హాస్పిటల్‌కు, మిగతా హాస్పిటల్స్‌కు నేను వెళ్లాను. అక్కడ విద్యార్థులందరూ స్ట్రైక్ చేస్తున్నారు. స్టైఫండ్ విషయం పక్కన పెట్టండి. అక్కడ వచ్చిన మౌలికమైన ఆరోపణ ఏమిటంటే ఉస్మానియా ఆసుపత్రి నుంచి గాంధీ ఆసుపత్రికి ఒక డయాబెటిక్ పేషెంటును రిఫర్ చేసారు. ఎందుకంటే AMC (Acute Medical Centre) లో కనీసం యూరిన్ షుగర్ చూడటానికి కూడా పరికరాలు లేవు. మా దగ్గర యూరిన్ షుగర్ చూడటానికి కూడా పరికరాలు లేవు, మా దగ్గర Dextrose, Glucose సెలైన్లు కూడా లేవు, కాబట్టి గాంధీ హాస్పిటల్‌లో చేర్చండి అని పేషెంటుకు రిఫర్ చేసారు. నేను స్వయంగా ఆ కాగితాన్ని చూసాను. నేను

నలభై ఏళ్ల క్రితం మెడిసిన్ చదివాను. నలభై ఏళ్ల క్రితం వైద్య కళాశాలల్లో ఉన్నటువంటి మౌలికమైన కనీస ఏర్పాట్లు కూడా లేకుండా ఈవేళ ఒక వార్డులో, యూరిన్‌లో కీటోన్ బాడీస్ గానీ, గ్లూకోస్ గానీ టెస్టు చేయడానికి ఏర్పాట్లు లేకుండా కనీసం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పేషెంట్లకు సేవ చేస్తున్నామనే విశ్వాసం కలిగించే ఏర్పాట్లు కూడా చేయకుండా.....

శ్రీ కొండ్రు మురళి : సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆ ఏర్పాట్లున్నాయి.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ : లేదండీ. నేను మొన్న కూడా గుంటూరులో వైద్య కళాశాలకు వెళ్లాను. మురళీ గారూ నేను చెప్పిన తరువాత మీరు సమాధానం చెప్పండి. మీకు ఆ హక్కున్నది. అధ్యక్షా, నేను స్పష్టమైన ఆరోపణలు చేస్తున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గానీ, టీచింగ్ ఆసుపత్రుల్లో గానీ ఇవేళ కనీసమైన ఏర్పాట్లు కూడా లేవు. ఉదాహరణకు కమ్యూనిటీ హెల్తు సెంటర్లలో 188 స్పెషలిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో కనీసం 488 కమ్యూనిటీ హెల్తు సెంటర్లు కావాలి. ప్రస్తుతం కేవలం 200 లోపు మాత్రమే ఉన్నాయి. నిజానికి నా దృష్టిలో 700 పైగానే కావాలి. ప్రతీ లక్షకు ఒక కమ్యూనిటీ హెల్తు సెంటర్ ఉండాలని జాతీయ ఆరోగ్య పథకాన్ని తయారు చేస్తూ ప్రతిపాదించాను. నేనే ఆ పథకాన్ని రాసాను. విద్యను గురించి, ఆరోగ్యం గురించి నేను ఆషామాషీగా మాట్లాడటం లేదు. పూర్తిగా వాస్తవాలు మాట్లాడుతున్నాను.

మీరు ఆరోగ్యశ్రీ ఉందంటున్నారు. ఒక్క ఆసుపత్రిలో మీరు Cochlear implants కోసం ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రోజే కోటిన్నర రూపాయలు ఖర్చు పెట్టారు. ఆరోగ్య మంత్రి గారు దాంట్లో 80 శాతం వృథా అయిపోయిందని చెప్పారు. కానీ లక్ష మందికి ఒక కమ్యూనిటీ హెల్తు సెంటర్ ఏర్పాటు చేయడానికి ఈనాటికీ ప్రభుత్వానికి కనీసం సంకల్పం కూడా లేదు. చెయ్యగలుగుతారో లేదో తరువాత చూద్దాం. కనీసం ఆ ప్రయత్నం కూడా లేదు. కనీసం పది కిలోమీటర్ల పరిధిలో ఉన్న జనానికి అందుబాటులో ఉండి, దానికేమన్నా సమస్య వస్తే నలుగురు స్పెషలిస్టులు చూస్తారనే విశ్వాసం కూడా కలిగించకుండా మళ్లీ పేషెంట్లకు న్యాయం చేస్తామంటే ఎట్లా? ఆ పేషెంటు ప్రభుత్వం మీద విశ్వాసం పూర్తిగా పోయి ఏ చిన్న జబ్బు వచ్చినా కూడా లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఆరోగ్యశ్రీ క్రింద ట్రీట్‌మెంటు ఇస్తే సరే. కానీ వివిధ కారణాల వల్ల ఆ ఆసుపత్రిలో చాలా మంది మాకు ఆరోగ్యశ్రీ వద్దంటున్నారు. పేషెంట్లు భయపడుతున్నారు. మనందరి దగ్గరకు వస్తున్నారు. మనం చూస్తున్నాం. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు భయపడి పోతున్నారు. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు (ముఖ్యమంత్రి గారి వైపు చూస్తూ). ఎందుకంటే ఆరోగ్యశ్రీని నేను విమర్శిస్తున్నానని. అయినా నేను ఇప్పటికి కూడా విమర్శిస్తున్నాను. మీరు కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీకి ఖర్చు పెట్టి నివారించ దగ్గ వ్యాధులను మీరు నివారించకుండా మీరు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒక బెడ్ కోసం రూ.800/-లు ఖర్చు పెడుతున్నారు. కానీ

గవర్నమెంటు ఆసుపత్రుల్లో మీరు మందుల కోసం ఒక్క రోజుకు కేవలం రూ.20/-లు, రూ.30/-లు మాత్రమే కేటాయిస్తున్నారు. ఆ విధంగా ఉంటే ఆరోగ్యం ఏమౌతుంది?

అధ్యక్షా, విద్యుత్ రంగం విషయానికొస్తే, నేను టారిఫ్‌లను చూసి మాట్లాడటం లేదు. ఎప్పుడో గుజరాత్ రాష్ట్రంలో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను వేరు చేసి గ్రామీణ ప్రాంతాలకు 24 గంటలు విద్యుత్ ఇచ్చారు. దాంతో 40 నుంచి 50 శాతం గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఆగిపోయాయి. కనీసం గ్రామాల్లో నివసించడానికి 24 గంటలు విద్యుత్ ఉంటే అటు జీవన ప్రమాణాలు, ఆర్థిక వ్యవస్థ పెరిగి, చిన్న చిన్న పరిశ్రమలు వచ్చి బ్రతుకుతామన్న నమ్మకం పెరుగుతుంది. ఇవేమీ లేకుండా ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి ప్రస్తుతానికి పట్టణాల్లో విద్యుత్ కొరత లేకుండా చేసారు. ఎలక్షన్ల గొడవ లేనప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా నవంబరు, డిశంబర్ మాసాల్లో సభ్యులకు గుర్తుండే ఉంటుంది, రోజుకి 8, 10 సార్లు కరెంటు పోయింది.

ఇప్పుడు మునిసిపల్ ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి కేవలం ఎలక్షన్ల తంతుగా విద్యుత్ ఇస్తున్నారు. పట్టణాల్లో పరిశ్రమలకు విద్యుత్ ఇవ్వొద్దు, ఆర్థిక వ్యవస్థను చచ్చిపోనివ్వండి, ఉద్యోగులు జీతాలు పోనివ్వండి, వాళ్ల జీవితాలు కాలిపోనివ్వండి. కానీ ఎలక్షన్లలో ఓట్లు కావాలి కాబట్టి ప్రస్తుతానికి పట్టణాల్లో ఇళ్లకు విద్యుత్ వీలైనంత ఇవ్వండి, గ్రామాల్లో వాళ్ల చావు వాళ్లను చావనివ్వండని అంటున్నారు. అధ్యక్షా, పరిశ్రమలకు ఇవేళ కూడా విపరీతమైన కోత ఉంది. భారత దేశంలో ఎక్కడా కూడా పరిశ్రమలకు ఇంత హాలిడే లేదు. గతంలో ముఖ్యమంత్రి గారు అవిశ్వాస తీర్మానం పైన చర్చలో మాట్లాడుతూ 96 శాతం డిమాండ్‌ను మేము మీట్ అవుతున్నాం అని చెప్పినప్పుడు నేను సంతోషించాను. నిజమే కాబోలు అనుకున్నాను. తరువాత వాస్తవాల్లోకి వెళ్లాక పాపం ముఖ్యమంత్రి గార్ని తప్పు దారి పట్టిస్తున్నారని నాకు అర్థమైంది. రాష్ట్ర విద్యుత్ సంస్థలు ఈ సంవత్సరం మాకు జల విద్యుత్ రాదు కాబట్టి వివిధ కారణాల వల్ల విద్యుత్ కొరత ఉంటుంది కాబట్టి అర్జెంటుగా విద్యుత్‌ని ఉత్పత్తి చేయలేం కాబట్టి మేము విద్యుత్‌ని కొంటాం, కనీసం పరిశ్రమల అవసరాల్ని, గృహావసరాల్ని తీర్చడానికి అనుమతి ఇవ్వమని కోరితే, ఎక్కడో నాకు తెలియదు గానీ, ఆ ఫైలుని ఆరు నెలలు పెండింగులో పెట్టుకున్నారు. దాని వల్ల విద్యుత్ కొనే అవకాశం కూడా లేకపోయింది. అది వాస్తవమా, కాదా అనేది విద్యుత్ శాఖా మంత్రి గార్ని చెప్పమనండి.

విద్యుత్ కొనుగోలుకి అవకాశం ఉండి కూడా సకాలంలో ప్రభుత్వం స్పందించక పోవడం వల్ల, దీర్ఘ కాలం ఎట్లాగూ చేయలేం, నాశనం చేస్తున్నాం, స్వల్ప కాలానికి సంబంధించి కూడా చర్యలు తీసుకునే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేకపోవడం వల్ల ఇవేళ పరీక్షల కాలంలో గ్రామాల్లో విద్యుత్ లేదు. ఎదగాల్సిన కాలంలో పరిశ్రమల్లో విద్యుత్ లేదు. ఉపాధి రావలసిన టైమ్‌లో ఉపాధులు కోల్పోతున్నాం. కొన్ని లక్షల కోట్ల రూపాయలు వస్తాయని మురిసి పోతున్నాం గానీ పరిశ్రమల్లో ఎవరు పెట్టుబడి పెడతారు, తలకు మాసిన వాడా?

ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే రాజకీయంగా మమ్మల్ని ఇబ్బందులపాలు చేయరనే విశ్వాసముంటే.. విద్యుత్ అన్నా ఉంటుందంటే పౌరులెవరైనా వస్తారు గాని, కాగితాల మీద ఏం చెప్పినా కూడా అవి వాస్తవ రూపం ధరించాలి అంటే ప్రభుత్వం మీద విశ్వాసం వుండాలి. ఇవేళ ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మీద విశ్వాసం లేదు. ఆ కారణంగానే ఆర్థికంగా మరింత వేగంగా ఎదగాల్సిన వాళ్లం ఇప్పుడు దేశ ఆర్థిక ప్రగతితో పోలిస్తే కొంచెం తక్కువగా వున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కంక్లూడ్ చేస్తారా..

డా. ఎన్.జయప్రకాశ్ నారాయణ్ః ఐదు నిమిషాలు అధ్యక్షా. ఈ సభ నుండే కొన్ని చర్చలు జరిగాయి. తీర ప్రాంతంలో 430 కిలోమీటర్లని ఒకే ఒక్క గ్రూపుకు కొన్ని ప్రైవేట్ పోర్టులకు కట్టబెట్టారు. ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. ఇంతకు వంద రెట్లు సరుకును రవాణా చేస్తున్న ఓడరేవులకు కూడా ఇలాంటి పరిస్థితి రాలేదని ఈ సభలోనే చర్చ జరిగింది. ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ప్రజల వనరులను మళ్లీ తిరిగి తీసుకుంటుందని ఆ తరువాత ఆశించాం. ఇంతవరకు దాని ఊసే లేదు. ఒక మాటన్నారు. మేము కేంద్ర ప్రభుత్వాన్ని రెండవ ఓడరేవు కోసం కోరుతున్నాం అన్నారు. అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితమే మిమ్మల్ని ఆంధ్రప్రదేశ్‌లో రెండవ ఓడరేవును పెడతామని కోరింది. ఎందుకంటే మన మీద దయతో కాదు. వెయ్యి కోట్ల రూపాయలకు మన షిప్‌యార్డును డిఫెన్స్‌కి ఇవ్వడం వల్ల అక్కడ షిప్పింగ్ మినిస్ట్రీకి వెయ్యి కోట్ల రూపాయలు వచ్చింది. ఈ రాష్ట్రంలో వనరులను మనం బదలాయించడం వల్ల మనకు వెయ్యి కోట్ల రూపాయలు వచ్చింది కదా, వెయ్యి కోట్లను మన రాష్ట్రంలో వాడదామనే సదుద్దేశంతో మనల్ని కోరితే ఈనాటి వరకు, ఈక్షణం వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రెండవ ఓడరేవుకు స్థలాన్ని చూపెట్టలేకపోయింది.

శ్రీ కె. పార్థసారథి (మాధ్యమిక విద్యా శాఖా మంత్రి) ః వాళ్లు సర్వే చేసుకుంటున్నారు.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అదే అందుకనే రెండేళ్ల నుండి సర్వేలు అవుతున్నాయి. రెండేళ్ల నుండి జిపిఆర్ఎస్‌లో స్మార్ట్ ఫోన్‌ల ద్వారా ఇక్కడ కూర్చుని నొక్కితే మ్యాప్ మాకు వచ్చేటటువంటి ఈ కాలంలో రెండేళ్ల నుండి అంత పెద్ద భారత ప్రభుత్వం, ఇంత గొప్ప రాష్ట్ర ప్రభుత్వం కలిసి తీర ప్రాంతంలో ఈ ఓడరేవుకు, షిప్‌యార్డుకు ఏది సరైన స్థలమో చెప్పలేదు. దానికీ వెళదాం. మళ్లీ బడ్జెలో వస్తుంది. మీరెక్కడ ఇస్తామంటున్నారో, వాళ్లేం కావాలంటున్నారో, ఏది సరైందో, ఎందుకివ్వలేకపోతున్నారో దానికీ వెళదాం. అధ్యక్షా.. హైదరాబాదు నగరాన్ని గురించి ఒక మాట యధాలాపంగా అన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః జయప్రకాశ్ నారాయణ్ గారూ.. ప్లీజ్ కంక్లూడ్..

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః ముగిస్తున్నాను సార్. నీటిని గురించి ఏర్పాటు చేస్తామన్నారు. దాదాపు కోటి జనాభా ఇక్కడ వున్నారు. నీటి ఎద్దడి ఇప్పుడే నవంబర్, డిసెంబర్ మాసాల్లోనే తీవ్రంగా వుంది. వర్షపాతం తక్కువైనా కూడా పడ్డ ప్రతి వర్షపు చుక్కను సద్వినియోగం చేయడం కోసం ఓల్టా చట్టం వుంది. ఈ నగరంలో గాని, రాష్ట్రంలో గానీ ఎక్కడా కూడా ఆ చట్టాన్ని కాగితం మీద తప్ప అమలుచేసే ధైర్యం లేదు. దాంతో ఏమౌతోంది? అక్టోబర్, నవంబర్, డిసెంబర్, జనవరి మాసాలకే నీళ్లు లేక జనం కటకటలాడుతున్నారు. బోర్‌వెల్స్ వేయాలంటే భూగర్భ జలాలు ఇంకో నాలుగైదు మీటర్లు అడుగంటిపోయింది. ఖర్చు తప్ప ప్రయోజనం ఉండదు. ప్రత్యామ్నాయంగా నీళ్ల కోసం కృష్ణా జలాలు త్వరగా తీసుకురండి అని ఏళ్ల తరబడి శాసన సభ్యులందరూ పార్టీలకు అతీతంగా పోరాడుతుంటే, ఈనాటికి కూడా కృష్ణా ఫేజ్-3ని వచ్చే ఏడాదికల్లా ఖచ్చితంగా పూర్తి చేద్దామనే సంకల్పం గాని, దానికి వనరుల కేటాయింపు గాని లేదు. ఇప్పటికి కూడా గోదావరి గురించే మాట్లాడుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో కూడా గోదావరి గురించి మాట్లాడారు.

అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్టులో 23.5 టిఎంసిల నీళ్లు బాగా వస్తే చేరుతుంది. కానీ అది శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు దిగువన వున్నది. శ్రీరాంసాగర్ నిండితేనే మీకు నీళ్లు వచ్చేది. మంచినీళ్ల కోసం మీకు ఎల్లంపల్లి సెక్యూర్డ్ ప్రాజెక్టు కాదు. మీకు 100 పర్సంట్ డిపెండబిలిటీ లేదు. మహానగరంలో మంచినీళ్ల కోసం ప్రపంచంలో ఎక్కడా కూడా 100 పర్సంట్ డిపెండబిలిటీ లేకుండా మీరు ఆ ప్రాజెక్టు చేపట్ట కూడదు. మీరు ఐదేళ్లకో, ఆరేళ్లకో వర్షం లేకుండా ఆ ప్రాజెక్టు నిండకపోతే మహానగరానికి నీళ్లు ఆపేస్తారా అధ్యక్షా. అది సాధ్యమా? నాగార్జునసాగర్‌లో 400 టిఎంసీల నీళ్లు వుంటే, రెండు ఫేజులు మీరు పూర్తి చేస్తే, భూసేకరణ సమస్య లేదు. సంవత్సర కాలంలో తక్కువ ఖర్చుతో వేగంగా తీసుకురావచ్చు. కృష్ణలో రెండేళ్ల పాటు అక్కడ వర్షపు చుక్క లేకపోయినా అక్కడ డెడ్ స్టోరేజీ వాటర్ హైదరాబాదు నగరానికి సరిపోతుంది. తక్కువ ఖర్చుతో వేగంగా తీసుకురావొచ్చు. 100 పర్సంట్ డిపెండబిలిటీ వుంది. ప్రభుత్వం కూడా ఇప్పటికీ దాన్ని వేగంగా తీసుకురాకుండా నత్తనడక నడుస్తోంది. కబుర్లు చెబుతున్నారు, కాలయాపన చేస్తున్నారు.

రూ.7,000 కోట్లు ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీం క్రింద ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం చాలా గర్వంగా చెప్పుకుంది. బీదలకు డబ్బులు అందుతున్నాయి. విజ్ఞత గల ఏ ప్రభుత్వమైనా ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీంకు ఇంత ఖర్చుపెడుతున్నప్పుడు దాంట్లో అత్యధిక ప్రాధాన్యతనివ్వాల్సింది మెట్ట ప్రాంతాల్లో వర్షపాతం తగ్గినా కూడా మీకు పంటలు దెబ్బతినకుండా వుండటం కోసం డ్రౌట్ ప్రూఫింగ్

కోసం ప్రధానంగా ఏర్పాట్లు చేయాలి. జాతీయ స్థాయిలో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్టును ఏర్పాటు చేస్తున్నప్పుడు నేను కీలకమైన పాత్ర వహించాను. జాతీయ సలహా మండలిలో నేను సభ్యుడిని. అప్పుడు నేను, ఈ రాష్ట్రానికి చెందిన ప్రసిద్ధ ఆర్థిక వేత సి.హెచ్. హనుమంతరావు గారు కూడా ప్రణాళికా సంఘానికి వెళ్లి ప్రత్యేకంగా కోరాం. అయ్యా! ఈ నిధులు మళ్లీ మళ్లీ మీకు రావు. ఇది గొప్ప అవకాశం. ఈ మొత్తాన్ని వాటర్ షెడ్ పథకాల కోసం అని, గ్రామ ప్రాంతాల్లో మెట్ట వ్యవసాయాన్ని బాగు చేయడం కోసమని వర్షపు నీరు సద్వినియోగం చేసుకోవడానికి మీరు వినియోగించండని కోరాం. ఏడాదికి రూ.7000 కోట్లు ఖర్చుబెడుతూ, ఈ రాష్ట్రంలో ఇప్పటికే రూ.20,000 కోట్లు ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీంపై ఖర్చుపెడుతూ.. అధ్యక్షా, మీరు అనంతపురం కావొచ్చు, కర్నూలు కావొచ్చు, మహబూబ్‌నగర్ కావొచ్చు, మరో జిల్లా కావొచ్చు. కొద్దిపాటి వర్షపాతం తగ్గితే లక్షల ఎకరాలు ఎందుకు ఎండిపోతున్నాయి? ఎందుకని ప్రతి వర్షపు చుక్కని సద్వినియోగం చేసుకునే వ్యవస్థని ఏర్పాటు చేయలేకపోతున్నారు? ఈనాటికి కూడా పథకాలు ఎందుకు లేవు అంటే ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలు పందేరంగా పెట్టడం, ఓటు బ్యాంకులుగా మార్చుకోవడం తప్ప, రాష్ట్ర ఆర్థిక ప్రగతి కోసం, వ్యవసాయ ప్రగతి కోసం, త్రాగునీరు శాశ్వతంగా రావడం కోసం, సహజ వనరులు రక్షించుకోవడం కోసం ఏర్పాట్లు చేయాలన్న బాధ్యత లేదా అధ్యక్షా? దాన్ని గురించి కనీసం ఆలోచన చేస్తున్నట్లు కూడా మాట మాత్రం ప్రస్తావన లేదు. అధ్యక్షా, దీంట్లో ప్రస్తావించిన వాటిల్లో ఎన్ని అవాస్తవాలు, అభూత కల్పనలున్నాయో, ప్రస్తావించని వాటిల్లో సైలెన్స్‌లో అంత మర్మముంది.

అవినీతిని గురించి రాష్ట్రమంతా కోడై కూస్తోంది. Today Andhra Pradesh is the Epi Centre of corruption in this country. దేశవ్యాప్తంగా అవినీతిని గురించి విపరీతమైన అలజడి చెలరేగుతోంది. ఏ పత్రిక చూసినా, ఏ టీవీ చూసినా అదే. సీబిఐ రైడ్లు, ఐఏఎస్ ఆఫీసర్ల గొడవలన్నీ మనం చూస్తున్నాం. కానీ ఇక్కడ సభలో చూస్తే, అసలు రాష్ట్రంలో జరుగుతున్నది, సభలో చర్చకి రెండింటికీ ఏ మాత్రం పొంతన వుండకూడదని ఒట్లు పెట్టుకున్నాం అధ్యక్షా. తెలంగాణా సమస్య గురించి ఏళ్ల తరబడి ఇంత రాద్ధాంతం జరుగుతుంటే, ఆవేశాలు చల్లారినా ఇంకా ఆవేదన వుంటే దాన్ని గురించి ఒక ప్రస్తావన చేయం. సమన్యాయం చేస్తామన్న మాట గాని, గతంలో ఏం జరిగిందన్న విషయాలు గాని, ఇక ముందు ఏం చేయబోతున్నామన్న పథకాలు గాని, ఒక్కమాట కూడా మనం చెప్పం. అవినీతి గురించి రాష్ట్రమంతా కోడై కూస్తుంటే, అసలు అవినీతి అన్నదే లేనట్టుగా నీతిమంతమైన రాజ్యమన్నట్లుగా మనం ఇక్కడ నటన చేస్తున్నాం. ఒక్కమాట ప్రస్తావన లేదు.

అధ్యక్షా స్థానిక ప్రభుత్వాల విషయం. మూడో అంచె ప్రభుత్వాలకు అధికారం రావడం లక్ష్యంగా చెప్పుకుంటూనే కనీసం మాట మాత్రం కూడా దాని గురించి ప్రస్తావన లేదు. చాలా స్వల్పమైన డబ్బును కేటాయించడం తప్పితే, ఇంత హైరానా పడుతున్నాం, ఇంత కష్టపడుతున్నా పనులు కావడం లేదు,

ప్రజలకు తృప్తి కలగడం లేదు. జనం చేతుల్లో అధికారం, బాధ్యత పెడదామన్న సంకల్పం గాని, ఆలస్యమైనందుకు సంజాయిషీ గాని, ఇకముందు ఏం చేస్తారన్న పథకం ఒక్కటి కూడా లేదు. అధ్యక్షా, సిటిజన్స్ చార్టర్. ఈ రాష్ట్రంలోనే చట్టబద్ధత లేకుండా సకాలంలో పని జరగడం కోసమని..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః జయప్రకాశ్ నారాయణ్ గారూ.. ఒక్క నిమిషం. మనం ఈ చర్చ కోసం ఆరు గంటల సమయం కేటాయించుకున్నాం. ఆరు గంటల్లో మీకు పది నిమిషాలు కేటాయించాం. మీరు ఇప్పటికే 25 నిమిషాలు మాట్లాడారు. మిగతా వాళ్లందరూ మాట్లాడాలంటే దాదాపు 15 గంటలు కావాలి.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ ః నేను గమనించాను అధ్యక్షా. నాకు ఒక అరగంట సమయమిస్తే నేను పది నిమిషాల్లో ముగించేవాడిని. కొంచెం సమయం ఎక్కువ అవుతోంది. సిటిజన్ చార్టర్ క్రింద 'మీ సేవ' అంటున్నారు. ఇప్పటికైనా స్పష్టంగా కాలపరిమితి పెట్టి చట్టబద్ధత తీసుకువచ్చి, సకాలంలో పని జరగకపోతే రోజుకు వంద రూపాయల పరిహారమిచ్చే వ్యవస్థని ఏర్పాటు చేయండి. రోజువారీ వ్యవహారాల్లో అవినీతి లేకుండా ఏ పని జరగదు. వ్యవస్థ నడుస్తున్నది. దాన్నుంచి బయటపడటం కోసం ప్రజలకు ఏర్పాట్లు చేయండి. అధ్యక్షా, ఈ మధ్యనే 2జి స్పెక్ట్రమ్ మీద సుప్రీంకోర్టు తీర్పిచ్చింది. దాని మీద సుప్రీంకోర్టుకు వెళ్లింది లోక్‌సత్తానే. దేశంలో ప్రముఖులందర్నీ, మాజీ ఎన్నికల కమీషనర్లని, మాజీ విజిలెన్స్ కమీషనర్లందర్నీ కలిపి సుప్రీంకోర్టుకు వెళ్లి ఖచ్చితంగా ఆ స్పెక్ట్రంని రద్దు చేయాలని కోరాము. సుప్రీంకోర్టు దానికి అంగీకరించి రద్దు చేసింది. దాని ఉద్దేశమేమంటే అవినీతి రూపంలో ఏ వనరు పొందినా కూడా రేప్పొద్దున డబ్బు పోతుంది, పాపపు సొమ్ముతో వనరులు వచ్చినవి కూడా పోతాయనే భయం కలగాలనే ఉద్దేశంతోనే. సుప్రీంకోర్టు ఆ విషయంలో మాట్లాడుతూ ఇది భూములకు వర్తిస్తుంది, ఇది గనులకు వర్తిస్తుందని చెప్పింది. ఈ రాష్ట్రంలో first cum first served అన్న పేరుతో గనుల విషయంలో ఎన్ని అక్రమాలు జరిగాయో, ఏ రకంగా లాలూచీలు పడి, వాటాలు పొంది కొంతమందికి కట్టబెట్టారన్నది సర్వవిదితం. జరిగిందేదో జరిగిపోయింది అధ్యక్షా. ఇప్పటికైనా ఈ రాష్ట్రంలో సహజవనరుల కేటాయింపుల్లో ప్రమాణాలు పాటిస్తాం, పారదర్శకత వుంటుంది, పోటీ వుంటుంది, కేంద్రంతో కూర్చుని ఈ చట్టం మార్చడం కోసం ప్రయత్నం చేస్తాం, ఇక నుంచి ఖజానాకు ఖచ్చితంగా లాభం వచ్చేటట్లుగా చేస్తామన్న సంకల్పం గాని, ఒక్క మాట గాని, ఒక్క చర్చ గాని పొరపాటున కూడా ప్రభుత్వ పక్షం నుండి రావడం లేదు.

మ.12.20

అంటే ఏమనుకోవాలి అధ్యక్షా? యథాస్థితి కొనసాగడమే కావాలా? మరొక విషయం, మద్యం అధ్యక్షా.. ఈ రోజు రాష్ట్రమంతా కోడైకూస్తోంది. మద్యంలో లావాదేవీలను గురించి మద్యంలో ఉన్న ఆమ్యామ్యాలను గురించి.. మామూళ్లను గురించి.. మేము దాని గురించి మాట్లాడటం లేదు.

శ్రీ వై.శ్రీనివాసరావు (గురజాల) (మైకు లేకుండా)ః మీ బ్యాంకు అకౌంటులో అన్ని డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయి?

(అంతరాయం)

డా.జయప్రకాశ్ నారాయణ్ ః ఎవరైనా సరే మద్యం డబ్బుల్ని ఒక రూపాయి నేను సేకరించాను అని మీరు గనుక ..

(అంతరాయం)

మద్యం డబ్బుల్ని ఒక్క రూపాయి సేకరించాను అని...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః జయప్రకాశ్ నారాయణ్ గారూ.. మాట్లాడండి.

(అంతరాయం)

డా.జయప్రకాశ్ నారాయణ్ ః ఖచ్చితంగానండీ... అవినీతిని గురించి మాట్లాడే హక్కు ఆ నైతిక స్థైర్యం, ఆ ప్రమాణాలు లోక్‌సత్తాకి మాత్రమే ఉన్నాయి. భారతదేశంలో ఈ రోజు ఏ పార్టీలో కూడా రోజుకు ముప్పై చెక్కులు తీసుకుంటే సంతకం పెట్టి, ముప్పై రిసీట్లను ఇచ్చే పార్టీ మరొకటి లేదు.

శ్రీ వై.శ్రీనివాసరావు (మైకు లేకుండా)ః లోక్ సత్తా పార్టీ అకౌంటులో అన్ని డబ్బులు ఎక్కడ నుండి వచ్చాయి. కరప్షన్ గురించి మాట్లాడే హక్కు మీకు లేదు.

డా.జయప్రకాశ్ నారాయణ్ ః అధ్యక్షా.. చాలా విచిత్రమైన వాదన వినిపిస్తోంది. లోక్‌సత్తాకు కరప్షన్ గురించి మాట్లాడే హక్కు లేదట. బ్యాంకులో ప్రతి రూపాయి నిజాయితీగా చెక్కు రూపంలో విరాళాలను సేకరించి, ప్రతి దానికి రిసీట్ ఇచ్చి, ప్రతి దానికి వారికి ఆదాయపు పన్ను రాయితీనిచ్చి, ప్రతి ఖర్చు చెక్కు రూపంలో ఖర్చుచేసి, ఒక్క ఓటును కూడా కొనకుండా, బ్రాంది చుక్క పంచకుండా నిజాయితీకి, విలువలకి ఈ దేశంలో ఒక మంచి మార్గాన్ని చూపించే పార్టీకి హక్కు లేదటా.. దేశాన్ని తెగ దోచుకుతింటూ .. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తూ..

(అంతరాయం)

ఎన్నికల్లో ప్రతి సీటుకి పది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఒక ఓటును అయిదు వేల రూపాయల చొప్పున కొని, జనాన్నంతా ఓటు బ్యాంకులుగా మార్చి, పేదరికాన్ని కొనసాగించే వాళ్లకు మాత్రం అవినీతిని గురించి మాట్లాడే హక్కు ఉందంటూ చాలా విచిత్రమైన వాదన చేస్తున్నారు.

లోక్‌సత్తా ఖర్చుపెట్టిన ప్రతి రూపాయి, సేకరించిన ప్రతి రూపాయి వివరాలను చట్టబద్ధంగా ప్రజల ముందు వెబ్‌సైట్లో ఉంచాము. ఎన్నికల కమీషన్ ముందు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం అడక్కుండానే వివరాలన్నీ కూడా బయట పెట్టే ఏకైక పార్టీ భారత దేశంలో లోక్‌సత్తా పార్టీనే.

శ్రీ టి.జయప్రకాష్ రెడ్డి (సంగారెడ్డి) (మైకు లేకుండా) : లోక్ సత్తా పార్టీ అందుకే ఒక్క సీటు గెలిచిందా?

డా.జయప్రకాశ్ నారాయణ్ : ఖచ్చితంగా. అందుకే ఒక్క సీటు గెలిచాం, అందులో అనుమానం లేదు.

MR.DEPUTY SPEAKER: Please conclude.

డా.జయప్రకాశ్ నారాయణ్ : ఒక్క సీటే గెలవడానికి కారణం – లోక్‌సత్తా పార్టీ కోట్లు ఖర్చుపెట్టదు, ఓట్లు కొనదు, బ్రాందీ పంచదు కాబట్టి. వికృత రాజకీయం కొనసాగే వ్యవస్థ కాబట్టి లోక్‌సత్తా పార్టీ ఈ రోజు ఈ బాధ భరించాల్సిందే. దానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఇది ఎంత దీర్ఘకాల పోరాటమైన ముళ్లబాటైనా మేము సిద్ధంగా ఉన్నాం. మేం రాజీపడదల్చుకోలేదు. వ్యవస్థను మార్చడం కోసమే మేము పోరాటం చేస్తున్నాం.

MR.DEPUTY SPEAKER: Please conclude.

డా.జయప్రకాశ్ నారాయణ్ : కాబట్టి, అనవసరంగా కొన్ని మాటలు మాట్లాడి వారిని వారు నగుబాట్లు పాలు చేసుకుంటున్నారు. ప్రజల్లో మరింత అపఖ్యాతిపాలు అవుతున్నారు. మిత్రులకు నేను సూచిస్తున్నాను మంచి మనస్సుతో .. మీకేమైనా బాగుపడాలనే కోరికుంటే సంతోషం. నేను ఏనాడు కూడా నేనొక్కడినే నీతిమంతుండ్ని అనలేదండి. నీతిమంతులు చాలా మంది ఉన్నారు. వ్యవస్థ కుళ్లిపోయిందని చెబుతున్నాను. వ్యక్తిగతంగా ఎప్పుడైనా ఎవరి మీదనైనా ఆరోపణలు చేసానా? ఇంతకాలం సభలోపల బయట మీరు చూసారు. భారతదేశంలో ఉన్న ఏ పార్టీనైనా చెప్పమనండి. జయప్రకాశ్ నారాయణ్ గానీ, లోక్‌సత్తా పార్టీ గానీ, ఏ పార్టీనైనా వ్యక్తినైనా దురుద్దేశపూర్వకంగా అబద్దాలు చెప్పి ఎప్పుడైనా

విమర్శించామని ఒక్క మాట చెప్పమనండి. నేను వ్యవస్థలో మార్పు కోసం ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పటికీ కూడా మనం ప్రయత్నించవద్దా.. ఈ దేశం ఇట్లాగే ఉండాల్సిందేనా? ఇదంతా బాగుంది అనుకొంటున్నారా? మనల్ని బయట ఎంత తిట్టుకుంటున్నారు? రాజకీయాన్ని ఎంత అవమానిస్తున్నారు? దాని గురించి ఆత్మావలోకం లేకుండా..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః జయప్రకాశ్ నారాయణ్ గారూ.. కంక్లూడ్ చేయండి.

డా.జయప్రకాశ్ నారాయణ్ ః అధ్యక్షా, ఆరు రోజుల పాటు ఒక నిమిషం కూడా సభ జరగలేదు. ఇప్పుడైనా అవకాశమివ్వండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ఇది మనందరం మాట్లాడుకొని నిర్ణయించుకున్న సమయం.

డా.జయప్రకాశ్ నారాయణ్ ః ముగిస్తున్నాను అధ్యక్ష. నేను కోరేదేమంటే, ఇప్పటికైనా ఆత్మావలోకనం లేకుండ ఉండి, ఇప్పటికైనా జరుగుతున్న కీడును అర్థం చేసుకోకుండా ఉంటే, వ్యవస్థ కుళ్లిపోయిందని మనం ప్రైవేటుగా అనుకుంటున్న మాటలు బహిరంగంగా చెప్పి, సంజాయిషీ చేప్పుకొని మార్పు తీసుకురాకుంటే ఈ జాతి మనల్ని క్షమించదు.

మద్యం విషయంలో అధ్యక్షా.. నేను లంచాల గురించి మాట్లాడటం లేదు. అది ఎలాగో తరువాత చర్చకు వస్తుంది. మద్యం విధానం ఎంత వికృతమైందో తెలిసి కూడా, నాలుగు వేల కోట్ల రూపాయల పైన లైసెన్సు ఫీజుగా ఖర్చు పెట్టి, గుంటూరు జిల్లా దాచేపల్లిలో రూ.5.18 కోట్లు లైసెన్స్ ఫీజు, ఒక గ్రామీణ ప్రాంతంలో ఉండే లిక్కర్ షాపుకి నాకు తెలిసినంత వరకు బహుశా ప్రపంచ చరిత్రలో లైసెన్సు ఫీజు ఒక్క లిక్కర్ షాపుకి ఇంత ఉండి ఉండదు. దీని వల్ల విపరీతంగా అమ్మకపోతే మేము బ్రతకలేము అన్న వ్యవస్థను నిర్మాణం చేసి, ప్రభుత్వమే టార్గెట్లు పెట్టి, ఇంకా ఎక్కువ అమ్మించి కేవలం మద్యం మీదనే రూ.17,000 కోట్లును పన్నుల రూపంలో ప్రభుత్వం సేకరిస్తూ, లక్షల బీద కుటుంబాలను మద్యానికి బానిసలుగా చేసి, బీదరికాన్ని కొనసాగిస్తుంటే.. కనీసం మద్యం విధానాన్ని గురించి మేము పునఃసమీక్షిస్తామని చెప్పండి. దాన్ని గురించి ఒక ఆలోచన చేయాలి, ఈ రాష్ట్రం ఏమవుతుంది? లక్షలాది బీద కుటుంబాలు, మహిళలు ఏమవుతున్నారు? వాళ్ల భవిష్యత్తు ఏమిటన్న ఆలోచనైనా కనీసం వస్తుందని ఆలోచించాం. ప్రతి సారి చెప్పుకున్నది మరొకసారి చెప్పుకోవడం తప్ప, అధికారులో మరొకళ్లో ఇష్టం వచ్చినట్లు రాసేయడం తప్ప, పొరాపాటున కూడా నిజాయితీగా క్రొత్త ఆలోచన చేయడం గానీ, గత విధానాలను సమీక్ష చేసుకోవడం గానీ, ప్రజలకు న్యాయం చేయడం గానీ, పొరపాటున కూడా లేదు.

కేంద్రం ఇచ్చే పథకాలను కూడా ఉపయోగించుకోవడం లేదు. మీకు గ్రామీణ న్యాయాలయాల కోసం 2009లో చట్టం వచ్చింది, ఆ చట్టాన్ని 2006లో లోక్‌సత్తా తయారు చేసి జాతీయ స్థాయిలో ఒప్పిస్తే 2009లో చట్టం వచ్చింది. ఈ సభలో రెండు సార్లు ప్రశ్నలడిగాను. కేంద్రం కోర్టులు పెట్టడానికి, ఆ కోర్టులను నడపడానికి కూడా డబ్బులు మేమిస్తాం పెట్టుకోండంటే.. సామాన్య ప్రజలకు ఇంటింట న్యాయం అందించడం కోసం ఆ కోర్టులను పెట్టే శక్తి కూడా ఈ ప్రభుత్వానికి లేదు. అంటే ఏమి చేస్తున్నాం? మన ప్రభుత్వం ఏమి పని చేస్తుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః జయప్రకాశ్ నారాయణ్ గారు దయచేసి ముగిస్తారా?

డా.జయప్రకాశ్ నారాయణ్ ః అధ్యక్షా, కాబట్టి నేను కోరేది. గవర్నర్ గారి ప్రసంగం అన్న పేరుతో అవాస్తవాలను చెప్పే ప్రయత్నాన్ని చేశారు. నిజాన్ని ఎంతో కాలం దాచలేరు. ఇప్పటికైన ఆత్మావలోకనం చేసుకోండి. సంఖ్యాబలం ఉంటే చాలదు. నిజమైన సమీక్ష చేసుకోవాలి. మనం రాష్ట్రంలో కొన్ని భయంకరమైన తప్పులు చేశాము, చేస్తున్నాము. అది ఒక ప్రభుత్వంలో జరిగిందా? ఒక ముఖ్యమంత్రి కాలంలో జరిగిందా? ఒక పార్టీ కాలంలో జరిగిందా? ఇవన్నీ ప్రజలకు అప్రస్తుతం. ఈ జాతి తీవ్రంగా నష్టపోతుంది. గత కాలపు పాపాలు, నీడలు, భవిష్యత్తులో మనల్ని వెంటాడుతాయి. ఎవరు కూడా శాశ్వతంగా ఉండరు. ఈ వేళ ఇక్కడ కూర్చొని మనం ఏద్దైనా మాట్లాడితే చెల్లుతుందనుకోవచ్చు. కానీ చరిత్ర మనల్ని తేలికగా చూడదు. మనలను కఠినంగా చూసుద్తి. నిర్దయగా చూస్తుంది. మన మంచిని చెడును చాలా తీవ్రంగా పరిశీలిస్తుంది. దయచేసి ఆత్మావలోకనం చేసుకోండి. ఇప్పటికైనా ఈ చర్చను సహృదయంతో ఆహ్వానించి, ఏదో రకంగా సభలో రచ్చ చేయడానికి కాకుండా దీని నుంచి పరిష్కారాలను అన్వేషించండి. అన్వేషించినట్లయితే మంచి పరిష్కారాలు వస్తే, నూటికి నూరు పాళ్లు సభలోపల గానీ, సభ బయట గానీ ఒక వ్యక్తిగా నేను లోక్‌సత్తా పార్టీ ఒక పార్టీగా ఒక ఉద్యమంగా ఆయా అంశాల ప్రాతిపదికగా మీకు మద్దతునిస్తుంది. అంతేగానీ ప్రతి దానిని రాజకీయంగా రచ్చ చేసుకొని, బూతులు తిట్టే సంస్కృతి, నిరాధారమైన ఆరోపణలు చేసే సంస్కృతి, ప్రతి విషయంలో కూడా ఏదో రకంగా పై చెయ్యి చూపించాలనే దోరణి, ఈ దేశం నాశనమైనా పర్వాలేదు, మనం మాత్రం బ్రతికుండాలంటే.. సమాజం మొత్తాన్ని స్మశానం చేసి ఏరుకునే పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి నుండి బయటపడమని కోరుతూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం) ః అధ్యక్షా, గవర్నర్స్ ఎడ్రస్‌ను ఎవరు తయారు చేస్తారో ఈ సభలో ఉన్న అందరికీ తెలుసు. ప్రభుత్వం తయారు చేసి, ఈ యొక్క గవర్నమెంటు పాలసీని గానీ, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల పైన వీళ్ల విధాన పత్రాన్ని గవర్నర్ ద్వారా చెప్పిస్తారు. అయితే, ఈ ప్రసంగాన్ని మీరొక్కసారి చూడండి. ప్రారంభంలోనే గడచిన సంవత్సరం ఒక చారిత్రక

సంవత్సరం అని అన్నారు. అది హన్రెడ్ పర్సెంట్ రైట్. భారత దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడా కూడా జరిగి ఉండదు. అంత చరిత్ర ఈ రాష్ట్రంలో జరిగింది. ఏ పేపర్ చూసినా.. ఏ టీవి చూసినా.. చెంచల గూడ జైలు, నాంపల్లి సీబీఐ కోర్టు, సీబీఐ డైరీ, ఏసీబీ దాడులు, మంత్రుల పేర్లు, ఇవి తప్ప ఇంకొకటి ఉండే పరిస్థితి లేకుండా పోయింది.

(అంతరాయం)

ఒక విధాన పత్రం తయారు చేసినప్పుడు, మీ పాలసీని తయారు చేసినప్పుడు, వాస్తవాలకు దగ్గరగా ఉంటే ప్రజలు చాలా సంతోషిస్తారు. వాస్తవాలకు దూరంగా అవస్తవాలను, తప్పులను కూడా గవర్నర్ గారి చేత చెప్పించడం చాలా బాధాకరం. అందుకనే గవర్నర్ ప్రసంగాన్ని, మేము పూర్తిగా సమర్ధించలేకపోతున్నామనే. విషయం మీకు తెలియజేస్తున్నాను. రెండవది, ఆ చరిత్ర ఇంకా కూడా కంటిన్యూ అవుతూ ఉంది. మేము నిన్న స్పీకర్ గారి దగ్గరకు వచ్చి పెద్ద ఎత్తున ధర్నా చేసి, అసెంబ్లీ నడపండి అని గట్టిగా పోరాడితే, ఈ రోజు అసెంబ్లీని నడిపే పరిస్థితికి వచ్చారు.

మ.12.30

2004 సంవత్సరంలో...................

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

పాపం సభ్యులు చాలా బాధ పడుతున్నారు. మీకు కావాలంటే మైకు ఇస్తారు, ఏం చెప్పుకోవాలంటే అది చెప్పుకోండి. వాటికి మేం సమాధానాలు చెప్పడానికి సిద్దంగా ఉన్నాం.

(కొందరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఆహా, ఓహో అని అనసాగారు)

ఆహా, ఓహో అనడం కాదు. మీ సంగతి ప్రజలకు తెలుసు. మీ ప్రభుత్వం పూర్తిగా అప్రతిష్ట పాలైపోవడమే కాకుండా ప్రజలు విమ్మల్ని చూస్తేనే అసహ్యించుకునే పరిస్థితికొచ్చారనే విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు మాట్లాడే నైతిక హక్కును కూడా కోల్పోయారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించి కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేసి భావి తరాల భవిష్యత్తును అంధకారం చేసిన మీకు మాట్లాడే అర్హత కూడా లేదనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలి.

2004 సంవత్సరంలో గవర్నర్ గారి ప్రసంగం నుంచి మూడు, నాలుగు అంశాల గురించి ఏ విధంగా చెప్పించారనే విషయం అవగాహన కోసం చెబుతున్నాను. 2004 సంవత్సరంలో గవర్నర్ ప్రసంగం పేజి.నెం. 5 లో "ఉత్పాదకత స్థాయిని పెంచి, సాగు వ్యయాన్ని తగ్గించి తద్వారా రైతు నికర

ఆదాయాన్ని పెంచుతాం" అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎనిమిది సంవత్సరాల పాలనలో రైతులకు క్రాప్ హాలీడే ప్రకటించారు. రైతులు వ్యవసాయం చేయలేమని మొండికేసే పరిస్థితికొచ్చారంటే అది ఈ ప్రభుత్వం సాధించిన ఘన విజయం. ఇంకా వివరాలు చెప్పాలంటే చాలా ఉన్నాయి. రాష్ట్రంలో రోజు రోజుకు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. మీ ప్రభుత్వం కాల్ సెంటర్లను ఏర్పాటు చేశారు, అవి ఏమయ్యాయని అడుగుతున్నాను. కాల్ సెంటర్లకు వాయిస్ కూడా పోయే పరిస్థితికి వచ్చింది. మాటలు మాత్రం కోటలు దాటాయి, చేష్టలు మాత్రం గడప దాటడం లేదన్నది యథార్థం.

రెండవది విద్యుత్ గురించి మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాలలో 2005 సంవత్సరం నాటికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది " అని చెప్పారు. మేం ఆ రోజు కరెంట్‌ను సర్‌ప్లస్‌గా మీకు అప్పజెప్పాం. అదే విధంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు సర్‌ప్లస్‌గా బడ్జెట్‌ను మీకు అప్పజెప్పితే ఆ డిపార్ట్‌మెంటును పూర్తిగా అస్తవ్యస్థం చేయడమే కాకుండా వర్షాకాలంలో కూడా కరెంట్ లేని పరిస్థితిని తీసుకొచ్చారు. చివరకు ముఖ్యమంత్రి గారి పేషి, సెక్రటేరియట్‌లో కూడా కరెంట్ లేని పరిస్థితిని తీసుకొచ్చారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.

మూడవది స్థానిక సంస్థలకు సంబంధించి "పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగం కింద అర్థవంతమైన పూర్తి అధికారాలివ్వడం జరుగుతుంది" అని అన్నారు. ఈ రోజు మీ ప్రభుత్వాన్ని చూసినట్లైతే మునిసిపాలిటీలకు ఎన్నికలు పెట్టలేరు, సర్పంచులకు ఎన్నికలు పెట్టలేరు, మండల ప్రజాపరిషత్తులకు ఎన్నికలు పెట్టలేదు. స్థానిక సంస్థలు మొత్తం స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఉండే పరిస్థితికొచ్చింది. "బయో టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ వంటి అత్యధిక ప్రాధాన్యం కలిగిన రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది " అని అన్నారు. ఇప్పుడు ఫ్యాబ్ సిటీ 'ఫేక్ సిటీ'గా తయారైంది. సైన్స్ సిటీ ఎత్తి పోయింది. 'నాలెడ్జ్ సిటీ' ఎక్కడుందో దిక్కు లేకుండా పోయింది. ఇవన్నీ మీరు ఆత్మ విమర్శ చేసుకుంటే మేం అభినందిస్తాం. మీరు కనీసం ఆత్మ విమర్శ చేసుకోకపోగా ఒక్క శాతం కూడా సెల్ఫ్ రిట్రాస్పెక్షన్ లేదంటే ఏ విధంగా మీ మనసును వంచించుకొని ప్రజలను మోసం చేస్తున్నారనేది మీరు ఆలోచించుకోవాలి. రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయింది. మా హయాంలో అప్పులు రూ.50,925 కోట్లు. అప్పుడు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని చెప్పారు. ఇప్పుడు మీ ప్రభుత్వం చేసిన అప్పులు రూ.1,40,000 కోట్లు ఎస్టిమేటెడ్‌గా, ఉంటే అది ఈ మధ్య రూ.1,65,000 కోట్లు అయింది, వచ్చే సంవత్సరం రూ.1,70,000 కోట్లు అవుతుంది. దీనికి మీరు సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. అంటే మీకు అధికారం ఉన్నదని ఇష్టానుసారంగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు తప్ప ఇంకొకటి కాదు.

మానవ వనరుల అభివృద్ధి బ్రహ్మాండంగా చేశామని మాట్లాడారు. నేను డీటైల్స్‌లోకి వస్తున్నాను. మానవ వనరుల అభివృద్ధిలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఎలిమెంటరీ స్కూల్స్‌ను పెంచి ప్రతి ఒక్క కిలో మీటరుకు ఒక ఎలిమెంటరీ స్కూల్, ప్రతి మూడు కిలో మీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రతి అయిదు కిలో మీటర్లకు ఒక హైస్కూల్, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజి, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఇంజనీరింగ్ కాలేజి, జిల్లాకు ఒక మెడికల్ కాలేజిని పెట్టాం. భారత దేశంలో పది సంవత్సరాల సెన్సస్ చూస్తే 16% లిటరసీ యాడ్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. మా ప్రభుత్వం స్కూల్స్‌ను పెడితే అందులో కనీసం టీచర్లను కూడా నియమించలేకపోయింది మీ ప్రభుత్వం. మీ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు డిఎస్సీలు కూడా నిర్వహించలేకపోయింది. మా ప్రభుత్వ హయాంలో 16% లిటరసీని యాడ్ చేస్తే వనరులు పెరిగాయి, కాన్‌సెన్‌ట్రేషన్ వచ్చింది, రైట్ టు ఎడ్యుకేషన్ వచ్చినా కూడా మీరు కనీసం 6% లిటరసీని యాడ్ చేయలేకపోయారంటే మీరు అభివృద్ధిలో ఎక్కడున్నారనేది ఆలోచించుకోవాలి. ఏ అయిదు రాష్ట్రాలైతే లిటరసీలో చివర్లో ఉన్నాయో అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండే పరిస్థితికొచ్చిందంటే ఎంత దారుణమో మీరే ఆలోచించుకోవాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నిరుద్యోగ సమస్య గురించి కూడా చెబుతాను. రాష్ట్రాన్ని దోచుకున్న విషయాల గురించి కూడా చెబుతాను. మీరేం భయపడనవసరం లేదు. అన్ని విషయాల గురించి మాట్లాడుకుందాం. మీ రాజీవ్ యువ కిరణాల కథ కూడా తేలుస్తాను. మీకు అవగాహన లేకపోతే దేవుడే మిమ్మల్ని రక్షించాలి. జయతీ ఘోష్ కమిటీ నివేదికపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకుంటామని మాట్లాడారు. నిజాయితీతో కూడిన సమర్థవంతమైన, స్వచ్ఛమైన, బాధ్యతాయుతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం ఉందని గవర్నర్‌తో మాట్లాడించే పరిస్థితికొచ్చారు. దృఢ సంకల్పం అవినీతికి పోయింది. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయే పరిస్థితికొచ్చింది.

43 భారీ మధ్య తరగతి ప్రాజెక్టులపై రూ.46,000 కోట్లు ఖర్చు చేసి 65 లక్షల ఎకరాలకు సాగునీరు, 26 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 1.2 కోట్ల జనాభాకు త్రాగునీరు, 2,700 మెగావాట్ల జలవిద్యుత్‌ను అందిస్తామన్నారు. మేం ఆ రోజే అన్నదేమిటంటే వీరి యొక్క ప్రపోజల్ చూస్తుంటే అసెంబ్లీలోనికి కూడా నీళ్లు వస్తాయని మేం ఎన్నో సార్లు చెప్పాము. జల విద్యుత్‌కు మీరు రూ. 72,000 కోట్లు ఖర్చు పెడితే కనీసం 7 వేల ఎకరాలకు కూడా నీళ్లు అందించలేకపోయారు. నేను అప్పుడు చెప్పిన విషయాలను మీరు కావాలనుకుంటే రికార్డ్ చూసుకోవచ్చు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మూడు, నాలుగు సంవత్సరాలలో పోలవరం ప్రాజెక్టును కడతామంటే, ప్రతిపక్ష నేతగా నేను చెప్పిందేమిటంటే మీరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. రెండు, మూడు సంవత్సరాలలో పూర్తి

చేయగలిగే ప్రాజెక్టులను తీసుకొని పూర్తి చేస్తే దాని వల్ల రాష్ట్రానికి ఫలితాలుంటాయి గనుక అటువంటి వాటికి మేం పూర్తిగా సహకరిస్తామన్నాం.

మీరు జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తే మిమ్మల్ని వదిలిపెట్టమని ఆరోజు చెప్పాం కానీ చివరికి అదే జరిగింది. పోలవరం ప్రాజెక్టు మూడు, నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు కానీ ఇంతవరకు చేయలేదు గనుక కనీసం 2014 వరకైనా పూర్తి చేస్తే ఇదే సభలో రాజశేఖర్ రెడ్డి గారికి సన్మానం చేస్తామని అప్పుడు చెప్పాం. ఇప్పుడు ఆ మహానుభావుడు లేరు గానీ జలయజ్ఞాన్ని మొత్తం ధనయజ్ఞం చేసి రాష్ట్రానికి ప్రాజెక్టులను గుది బండలుగా చేశారు తప్ప ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేసే పరిస్థితిలో లేరు. ఇది చాలా బాధాకరం. 1994 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మొత్తం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైపోయి కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకురావడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు, సంస్థలకు ప్రాధాన్యతనివ్వడం చేశాం. హైదరాబాదు నగరంలో రోడ్లు వెడల్పు చేయడం, కన్‌వెన్షన్ సెంటర్స్ ఏర్పాటు గాని, సైబరాబాదు సిటీని ఏర్పాటుచేయడం గాని ఎయిర్‌పోర్టు గాని, బయో టెక్నాలజీ పార్క్ గాని, స్టేడియమ్స్ గాని, పార్కులు గాని, హైటెక్ సిటీ గాని ఏర్పాటు చేసింది తెలుగు దేశం పార్టీనే.

మ.12.40

అదే విధంగా రోడ్ల విషయానికొస్తే, ఆ రోజునే ఫోర్ లైన్స్ రోడ్లు రాష్ట్రంలో ప్రారంభమైనాయి. అదే విధంగా విమానాశ్రయాలు గానీ, పోర్ట్స్ గానీ, పవర్ ప్రాజెక్ట్సుతో సహా చివరకు గ్రామ గ్రామంలో సిమెంట్ రోడ్లు, వాటర్ స్కీమ్స్, స్కూల్ బిల్డింగ్స్‌తో ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి ఆ రోజున జరిగింది తప్ప, వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్ధరించింది ఏమి లేదు. కావాలంటే, నాతో పాటు గ్రామానికి రమ్మంటున్నాను. ధైర్యం ఉంటే రమ్మంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి ప్రభుత్వ చీఫ్ విప్, శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి, విప్‌లు, శ్రీ ఎ. అనిల్ కుమార్, శ్రీ ఆరెపల్లి మోహన్ మరియు కొంత మంది సభ్యులు వారి స్థానాల్లో నిల్చొని ప్రతిపక్ష నేత ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు)

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు అంతరాయం)

రేపొద్దున ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా రావు, మీకు అడ్రస్ కూడా ఉండదు. ఆ పరిస్థితిని మీరే చూడబోతారు. ఆ రోజున మేము ఒక పద్ధతి ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. మానవ వనరుల అభివృ

ద్ధి కోసం ముందుకు పోయాం. ఇరిగేషన్ ప్రాజెక్టులను ఒక పద్ధతి ప్రకారం చేపట్టాం. ఆరోగ్యం విషయంలో కూడా ఒక పద్ధతి ప్రకారం నడిచాం. ఒక విజన్ తయారు చేశాం. ఆ విషయాల్ని ఈ రోజున మేము చెప్పడం కాదు. ఆరోజున వీళ్లు ఎగతాళి చేశారు. విజన్ 2020 తయారుచేసి, భారత దేశం ప్రపంచంలోనే ఒక అగ్ర దేశంగా తయారు కావడానికి అవకాశం ఉందని, ఈ రోజున వీళ్లు చేసే పనులను పదహేను సంవత్సరాల క్రిత ం కంటే ముందుగానే చెప్పిన ఘనత ఒక్క తెలుగు దేశం పార్టీదే. వీళ్లు మాట్లాడుతున్నారు. వీళ్లు దోచుకోవడానికి వచ్చారు. ఏదైతే అభివృద్ధి జరిగిందో, ఆదాయాలు పెరిగాయి, సమాజానికి సంపద వచ్చింది, అక్కడి నుంచి ఇలాంటి దారి ** • తయారైయ్యారు. ఎక్కడ చూసినా దోచుకోవడం తప్ప ఇంకొకటి లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి ప్రభుత్వ చీఫ్ విప్, శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి, విప్‌లు, శ్రీ ఎ. అనిల్ కుమార్, శ్రీ ఆరెపల్లి మోహన్ మరియు కొంత మంది సభ్యులు వారి స్థానాల్లో నిల్చొని ప్రతిపక్ష నేత ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు)

నేను ఒకరి గురించి మాట్లాడడం లేదు అధ్యక్షా. దోచుకున్నోళ్ల అందరి గురించి మాట్లాడుతున్నాను. మీరు దోచుకోకపోతే బాధ పడనక్కర్లేదు. దోచుకున్నోళ్లుంటే బాధ పడండి. నేనడిగింది........

(చీఫ్ విప్ శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరారు)

(అంతరాయం)

ఎవరైతే దోచుకున్నారో వాళ్ల గురించి చెప్పాను నేను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఒక నిమిషం చంద్రబాబు నాయుడు గారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నేను మాట్లాడిన తరువాత వాళ్లను చెప్పమనండి. నాకేమి బాధ లేదు. లాస్ట్‌లో అవకాశం తీసుకుని వాళ్లను మాట్లాడమనండి.

• Expunged as ordered by the Chair

అధ్యక్షా,  ఈ రోజున ఈ ప్రభుత్వం చెబుతోంది. అభివృద్ధి రేటును ఒకసారి చూడండి. అభివృద్ధి రేటును చూస్తుంటే, 12వ పంచవర్ష ప్రణాళికలో పది శాతం అభివృద్ధి సాధిస్తాం. మొదటి నాలుగు సంవత్సరాలు........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఒక నిమిషం చంద్రబాబు నాయుడు గారు, దయచేసి కూర్చొండి. చీఫ్ విప్, గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (భూపాలపల్లి): అధ్యక్షా,  గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒక విషయాన్ని గుర్తించాలి.  వారు మాట్లాడవచ్చు. కానీ, వారు మాట్లాడుతున్నప్పుడు వాడేటటువంటి భాష అభ్యంతరకరంగా ఉంది. అది భాషే కాకుండా అసందర్భమైనటువంటి  పదజాలాన్ని వాడుతున్నారు. గౌరవంగా ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉండి పనిచేసినటువంటి వ్యక్తి వారు.  వారే ఆ భాషను వాడవచ్చా ?  వారి పట్ల మేము ఎప్పుడైనా ఆ విధంగా ప్రవర్తించామా?  ** •  అనే పదాన్ని వారు వాడారు. రికార్డుల్లో నుంచి ఆ యొక్క  వ్యాఖ్యల్ని తొలగించాల్సిన అవసరం ఉందని  నేను కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: We will examine and correct it. O.K. please sit down. తప్పనిసరిగా  రికార్డులు పరిశీలించి, తొలగించడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: చంద్రబాబు నాయుడు గారు  మాట్లాడినటువంటి పదజాలాన్ని విత్‌డ్రా చేసుకోవాలి. రికార్డుల్లో నుండి ఆ భాషను తొలగించాలి.

MR. DEPUTY SPEAKER: We will examine and correct it. O.K. please sit down. తప్పనిసరిగా  రికార్డులు పరిశీలించి, తొలగించడం జరుగుతుంది. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఎవరో, ** అంటే, భుజాలు తడుముకుంటే నేనేమి చెప్పలేను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: పదజాలం విషయాన్ని గురించి వారు  అడిగితే, నేను  పరిశీలించి చెబుతానని చెప్పాను.

---

• Expunged as ordered by the Chair

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నేను ** అని అన్నాను. మీరు ** కాకపోతే గమ్మున ఉండండి. ఎందుకు భుజాలు తడుముకుంటారు?

అధ్యక్షా, చెప్పాల్సినటువంటివి చాలా ఉన్నాయి. నేను లాస్ట్‌కు వస్తాను. ఏమిటంటే, ప్రపంచం మొత్తం మీద ఎవరైతే ఇలాంటి దోపిడి చేశారో, వాళ్లందరూ ఇవాళ ఏమైయ్యారో మనం చూస్తున్నాం. కేంద్రంలో కూడా దోచుకున్నవాళ్లందరూ ఏమైయ్యారో, ఎక్కడున్నారో మనం చూస్తున్నాం. నేను ఆ విషయమే చెప్పాను. ఈ ప్రజాస్వామ్యంలో ఎవరు కూడా తప్పించుకోలేరు. తప్పు చేసిన వాళ్లను తప్పకుండా ఏదో ఒక రోజున శిక్షించే పరిస్థితి వస్తుంది. ఆ విషయం మాత్రం గుర్తుపెట్టుకోవాలని నేను వీళ్లకు చెప్పాను.

అధ్యక్షా, గ్రోత్ విషయం గురించి చెప్పారు. 2011-12వ సంవత్సరంలో 8.6 శాతం అంచనా వేశారు. రెండవ అర్థిక సంవత్సరం గురించి ఇంకా మాట్లాడలేదు. కరువు వచ్చింది కాబట్టి ఇంకా తగ్గే పరిస్థితికి వస్తుంది. ఈ రోజున దేశంలోని ఇతర రాష్ట్రాలైన బీహార్ రాష్ట్రం 14 శాతం గ్రోత్ గడచిన నాలుగు సంవత్సరాలుగా ఉంది. 2005వ సంవత్సరం నుండి 2010వ సంవత్సరం వరకు కర్ణాటక రాష్ట్రం 8.7 శాతం అభివృద్ధి అయింది. కేరళ రాష్ట్రం 8.1 శాతం అయింది. కానీ మన రాష్ట్రంలో జరిగింది కేవలం 7.4 శాతం. దీన్ని గురించి గొప్పగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, నా ఆవేదన ఒకటే. ఏమిటంటే, ఒక మంచి సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 1991వ సంవత్సరంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభం కావడం జరిగింది. 1994వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. అదే విధంగా 2004వ సంవత్సరం వరకు Second Generation Reforms అన్నింటినీ ఇక్కడ ప్రారంభించడం వల్ల 2004వ సంవత్సరంలో దేశం మొత్తం బూమ్ వచ్చింది. మన రాష్ట్రంలో ఇంకా పెద్దయెత్తున ఆ ఫలితాలు కనబడ్డాయి. నా బాధంతా ఏమిటంటే, భారత దేశంలోనే అగ్రస్థానంలో ఉండాల్సిన మన రాష్ట్రాన్ని మీరు భ్రష్టు పట్టించారు, స్థాయిని దిగజార్చారు, మళ్లీ సమర్థించుకుంటున్నారు. దాని మీద నేను బాధపడుతున్నాను తప్ప ఇంకొకటి కాదు. అందుకే మీరు చెప్పినటువంటివన్నీ అవాస్తవాలు అని నేను మీ ముందు చెబుతున్నాను. వీళ్లు ఇంకో విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలి. ఏదో ఒక ముఖ్యమంత్రి గారు తినిపోయారు, రెండవ ముఖ్యమంత్రి గారు వెళ్లిపోయారు, మూడవ ముఖ్యమంత్రి గారు వచ్చారు. నాకు ఈ ఒక సంవత్సరమే సంబంధమని చెప్పడానికి కూడా వీలు లేదు. ఈ సంవత్సరం జరిగిన తప్పులతో సహా గత కాలంలో జరిగిన తప్పులకు కూడా వీళ్లే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

రెండవది ఏమిటంటే, తలసరి ఆదాయం గురించి గొప్పగా చెప్పారు. 2011-12 వ సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.60,484/- చాల గొప్పగా వీళ్లు చెప్పుకున్నారు. దీన్ని బట్టి చూస్తే, 2004 వ సంవత్సరానికి, ఇప్పటికీ గ్రోత్ రేట్ 152 శాతం. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆ విషయంలో మన రాష్ట్రం తక్కువగానే ఉంది. తరువాత పన్నుల భారం మాత్రం 290 శాతం మేరకు వేశారు. రూ.18,573 కోట్లు పన్నుల ద్వారా 2004 వ సంవత్సరంలో రాష్ట్రానికి ఆదాయం వస్తే, రూ.73,264 కోట్లకు పన్నుల్ని పెంచారు. పన్నుల భారాన్ని విపరీతంగా పెంచి, ఈ రోజున per capita income పెరిగిందని మీరు చెప్పుకునే పరిస్థితి వచ్చింది. In Delhi State the per capita income is Rs.1,35,814. In Haryana State it is Rs.92,337, similarly in Tamilnadu State the per capita income is Rs.72,993. ఈ రోజు per capita income లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పదవ స్థానంలో ఉంది. ఆ విషయాన్ని కూడా చెప్పుకొని ఉంటే చాలా బాగుండేది.

ఈ రోజున వీళ్లు చెప్పింది చూస్తే, మొత్తం రెవెన్యూ వసూళ్లల్లో మన రాష్ట్రం నెంబర్ వన్ అధ్యక్షా. పేదవాణ్ణి ఎన్ని విధాల దెబ్బ తీయాల్నో అన్ని విధాల దెబ్బతీశారు. ఇవాళ వాళ్ల రక్తాన్ని పీల్చే విధంగా ప్రభుత్వం ట్యాక్స్ రూపేణా వాళ్లను చితక్కొటే పరిస్థితి వచ్చింది. రూ.26,868 కోట్లు పన్నుల రూపేణా 2003-04 వ సంవత్సరంలో ఉంటే, ఈ రోజున రూ.1,09,095 కోట్ల మేరకు పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేసే పరిస్థితి కల్గింది. భారత దేశంలోనే per capita taxation highest అధ్యక్షా. ఏ రాష్ట్రంలో కూడా లేనంతగా, పెద్దయెత్తున ప్రజలపై పన్నులు మోపే పరిస్థితికి వచ్చారు. అదే విధంగా పెట్రోల్ మీద 33 శాతం, డీజల్ పైన 22 శాతం పెంచారు. మీరు చూసినట్లైతే, ఈ మధ్యే వీళ్లు చేసిందేమిటంటే, 10 శాతం నుండి 12.5 శాతానికి vat పెంచారు. 4% నుండి 5% VAT పెంచారు. దేశంలో ఎక్కడ కూడా వస్త్రాల మీద ట్యాక్స్ లేదు. ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వ్యాట్‌ను అమలుపరుస్తున్నారు. ఉదాహరణకు తమిళనాడు రాష్ట్రం వేసింది. మరి కొన్ని రాష్ట్రాలు వ్యాట్ వేశాయి. వ్యాట్ అమలుచేయడం వల్ల ట్రేడ్ దెబ్బతింటుందని, టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ దెబ్బతింటుందని, harassment వస్తుందని, అవినీతి పెరుగుతుందనే ఉద్దేశంతో దేశంలోని అన్ని రాష్ట్రాలు రద్దుచేస్తే, ఈ దేశంలో వస్త్రాల పైన ట్యాక్స్ వేసే ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే అధ్యక్షా. ఇది సిగ్గుచేటో, కాదో, ఒకసారి వీళ్లు డిసైడ్ చేసుకోవాల్సిన అవసరముంది. అదే మాదిరిగా ఈ రోజున ఇంకొక వైపు అప్పుల విషయానికొస్తే, రూ.58,770 కోట్ల రూపాయల నుంచి రూ.1,41,150 కోట్లకు నిన్నటికి వచ్చింది.

మ.12.50

అదే విధంగా ఈ రోజు మరొక ప్రక్కన అప్పులు చూసినట్లయితే రూ.58,770 కోట్ల నుండి రూ.1,41,150 కోట్లకు చేరుకున్నాము. ఈ బడ్జెట్‌లో రూ.25,000 కోట్లు పెంచుతారు. మొత్తం నిలువు దోపిడీ తప్ప మరొకటి కాదు. ఈ రోజు టాక్సేషన్ చూసినట్లయితే చివరకు చేనేత కార్మికులు తయారుచేసే

వస్త్రాల మీద 5 శాతం టాక్స్ వేసే పరిస్థితికి వచ్చారు. ఎక్కడ చూసినా, అడ్మినిస్ట్రేటివ్ ప్రైజ్ అని ఎరువుల మీద ఆర్‌టిసి ఛార్జీల మీద, విద్యుత్ మీద పెంచారు. చివరకు పట్టణాలలో ఆస్తి పన్ను, నీటి పన్ను అన్నీ పెరిగాయి. కరెంటు ఛార్జీలు విపరీతంగా పెంచే పరిస్థితికి వచ్చారు. చాలా దారుణంగా పెంచే పరిస్థితికి వచ్చారు. బ్రాండెడ్ వస్తువుల పైన కూడా పెంచారు. రోగులు తినే బ్రెడ్ మీద 5 శాతం టాక్స్ అంటే ఎంత దారుణమో ఆలోచించుకోవాలి. పక్క రాష్ట్రాలలో వ్యాట్ పెరిగినందున ఆదాయం 14 శాతం అయితే మన రాష్ట్రానికి ఆ ఆదాయం 22 శాతం అంటే సమర్ధవంతంగా అడ్మినిస్ట్రేషన్ జరగడం లేదనేది తెలుస్తోంది. ఇష్టం వచ్చినట్లు పేదల రక్తాన్ని త్రాగే విధంగా టాక్స్ వేశారు, వారిని చితక్కొట్టారు తప్ప మరొకటి లేదు.

అదే కాదు, బియ్యం, పప్పులు అన్నింటి మీద ఏది దొరికితే దాని మీద వేశారు. అగ్గిపెట్టెల మీద, చివరకు జుట్టు మీద కూడా టాక్స్ వేసే పరిస్థితికి వచ్చారు. ఎక్కడైనా ప్రపంచంలో టాక్స్ రేషనలైజేషన్ ఉండాలి. ఈ రోజు అభివృద్ధి జరిగింది. ఆదాయాలు పెరిగాయి. ఆదాయం పెరిగినప్పుడు దానిని సద్వినియోగం చేసే పరిస్థితిని ఆలోచించాలి. ఇష్టం వచ్చినట్లు టాక్స్ వేసి వచ్చిన ఆదాయాన్ని వచ్చినట్లే దోచుకోవడం, దుర్వినియోగం చేసుకోవడం మంచిది కాదు. ఇంత ఆదాయం వచ్చిందని నిర్దిష్టంగా ఒక ప్రాజెక్ట్ చేయగలమని చెప్పగలరా? చెప్పే పరిస్థితిలో లేరు. ఎక్కడ చూసినా దుర్వినియోగం అయింది. రాష్ట్రం వెనుక పడిపోయింది. చాలా సమస్యలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. దాదాపు రూ.25,000 కోట్లు డెఫిసిట్ చూపిస్తున్నారు. డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా పన్నులు వడ్డిస్తున్నారు. విద్యుత్ ఛార్జీల మీద ఎంత వడ్డిస్తారో తెలియదు. ఈ రోజు ఆ వ్యవస్థని పూర్తిగా భ్రష్టు పట్టించే పరిస్థితికి వచ్చారు.

వాహనాల మీద పన్నులు వేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున టాక్స్‌లు వాహనాల మీద టాక్స్ వేసే విధంగా చేశారు. లైఫ్ టాక్స్ పెట్టారు. ఈ రోజు ఇవన్నీ చూసినట్లయితే, ఆదాయం పెరిగితే ప్రజలకు న్యాయం జరగాలి, అభివృద్ధి జరగాలి. సంక్షేమం జరగాలి. పేద వర్గాలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఆదుకున్నారా అని అడుగుతున్నాను. ఎవరిని ఆదుకున్నారు అధ్యక్షా? వారు వారే దోచుకున్నారు. ప్రజలను ఎక్కడా ఆదుకోలేదు. రాష్ట్రంలో అదే జరిగింది. కొన్ని వందల మంది కోటీశ్వరులయ్యారు. ప్రజా ధనాన్ని దోచుకొని ప్రజల ముందు దోషులుగా నిలబడ్డారు తప్ప ప్రజలకు న్యాయం జరగలేదు.

అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలలో 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జనవరి నెలలో 127 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ రోజు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధర పెరిగింది. ఆటోమ్యాటిక్‌గా ఎరువుల ధర పెంచారు. డిఏపి రూ.450 నుండి రూ.1,050కి పెంచారు. 9 సంవత్సరాల తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో డిఏపి కాని ఏ ఎరువుల కొరత

కానీ రాలేదు. ఇప్పుడు చూసినట్లయితే ఒక బస్తా కావాలంటే పోలీస్ స్టేషన్‌లో ఒక పాస్ బుక్‌కి ఒక బస్తా ఇచ్చిన ఘనత వీరిదే. వారు దీనికి ఏమి సమాధానం చెబుతారో ఆలోచించుకోమనండి. కొన్ని జిల్లాల్లో అయితే రాత్రిపూట అక్కడ క్యూలో కూర్చొని చివరకు అక్కడే పడుకొని బాత్‌రూమ్‌కి వెళ్లాలంటే క్యూలో చెప్పులు పెట్టి వెళ్లివచ్చారు, ఎంత దారుణమో ఆలోచించుకోవాలి. ఒక రైతుకు 10 బస్తాలు ఎరువు కావాలంటే, ఒక బ స్తా ఎరువు ఇవ్వలేని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు.

వ్యవసాయం ఖర్చులు 300 శాతం పెరిగాయి. డిఏపి పెరిగింది. ఎరువుల ధరలు పెరిగాయి. విత్తనాల ధరలు పెరిగాయి. కూలి రేట్లు పెరిగాయి. పురుగు మందుల రెట్లు పెరిగాయి . రోజు రోజుకూ పెరుగుతున్నాయి. కావాలనే పెంచుతున్నారు. రైతు ఉత్పత్తి చేసిన పంటకుగాను వారికి అమ్ముకునే హక్కు ఉంది, ఆ హక్కు రాదా? మా ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాలు పండించిన పంటకు సరైన ఎంఎస్‌పి ధర ఇచ్చిన ఘనత మాదే. వీరు రైతులకు ఏమి చేశారు?

కోనసీమలో చూసినట్లయితే క్రాప్ హాలిడే ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఒక లక్ష ఎకరాలు గోదావరి డెల్టా ప్రాంతంలో మేము వ్యవసాయం చేయలేము, వ్యవసాయం చేస్తే నష్టం వస్తుంది మా వల్ల కాదని స్వాతంత్ర్య భారత దేశంలో మొట్ట మొదటిసారిగా భారతదేశంలో కోనసీమలో గోదావరి డెల్టాలో క్రాప్ హాలిడే డిక్లేర్ చేశారు. సిగ్గు పడవలసినది, బాధ పడవలసినది పోయి ఎగతాళి చేసే పరిస్థితికి ప్రభుత్వం వచ్చింది. ఎప్పుడయితే వ్యవసాయ ఖర్చులు పెరిగాయో, దానికి అనుగుణంగా వ్యవసాయోత్పత్తుల ధరలు పెంచాలి. ఈ రోజు వరి ఉత్పత్తికి ఎకరానికి రూ.29,000, పత్తికి రూ.33,000 వేరుశనగకి రూ.16,000, చెఱకుకి రూ.80,000 ఖర్చు పెడుతున్నారు. అవన్నీ పరిగణనలోనికి తీసుకున్నారా? స్వామినాధన్ కమిటి రిపోర్ట్ ఇచ్చారు. స్వామి నాధన్ కమిటి స్పష్టంగా చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఖర్చులకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయించాలని అన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలి. 50 శాతం లాభం రావాలని చాలా స్పష్టంగా చెప్పారు.

ఎందుకు కేంద్రం వేసిన కమిటిని కేంద్రం ఆమోదించలేకపోయింది? అమలు చేయలేకపోయింది. ఎందుకు అలా ఆలోచించలేదు. వారే వేశారు, వారే చెప్పారు. రూ.12 లక్షల కోట్లు కేంద్ర బడ్జెట్ అయితే రూ.1.45 లక్షల కోట్లు వీరు చెబుతున్నారు. రైతుకు ఒరిగింది ఏమిటి? రైతు కూలీలకు, కౌలు దార్లకు ఏమి వచ్చింది? రైతులు బాగా ఉన్నారని అంటే పోదాం రండి, ఏ ఊరికి వెళ్లి చూసినా రైతు పూర్తిగా అప్పులపాలు అయ్యాడు. 82 శాతం రైతులు అప్పులలో మునిగి ఉన్నారు. వీరికి పట్టదా? ఎందుకు ఇటువంటి ఆర్ధిక విధానాలు అమలుచేస్తున్నారని అడుగుతున్నాను. పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటి వల్ల ఈ ఇబ్బంది వచ్చింది. ఈ రోజు వీరు ఆహార భద్రత బిల్లు తెస్తామంటున్నారు. వ్యవసాయ

శాఖ మంత్రిగారు చెప్పారు. ఇది నా వల్ల అమలు కాదు. ఆహార భద్రత బిల్లు రావాలంటే రైతు బాగుండాలి. వ్యవసాయం బాగా ఉండాలంటే, బడ్జట్ పెంచాలనే పరిస్థితి వచ్చింది.

ఈ రోజు అనేక విధాలుగా రైతు కష్టాలలో ఉన్నారు. రైతు దగ్గర ధాన్యం ఉంది. గోడౌన్ లేదు. ఎక్స్‌పోర్ట్స్ ఆగిపోయాయి. రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారు. వారి వద్దకు వెళ్లి ఏమి చేయాలనే ఆలోచన చేసే దాఖలాలు లేవు. దెబ్బ మీద దెబ్బ వచ్చింది. జల్ తుఫాను, లైలా తుఫాను, కరువు వచ్చాయి. పండిన పంటకు ఎంఎస్‌పి లేదు. ఒక క్వింటాల్ ధాన్యానికి రూ.2,100 ఖర్చు అవుతుంది. మహా అయితే రూ.1,050, రూ.1,130 ఇస్తున్నారు. అది కూడా ఎక్కడా రావడం లేదు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. రూ.700, రూ.800 వచ్చాయి తప్ప రూ.1,130 ఇప్పించలేని వీరిని ఏమి అనాలి? రైతు దీనావస్థలో ఉన్నారు. ఒక వైపు ధాన్యానికి ధర లేదు. చెఱకుకు కనీసం స్టేట్ అడ్వైజరి ప్రైస్ డిసైడ్ చేయలేదు. చాలా దారుణంగా పరిస్థితి ఉంది. ధర తగ్గుతోంది. ఈ రోజు వారు అంతా క్లోజ్ చేసే పరిస్థితి ఉంది. రూ.2,500 మెట్రిక్ టన్నుకి అడిగితే, పోయిన సంవత్సరం రూ.2,000 ఇచ్చి ఈ సంవత్సరం రూ.1800 ఇచ్చే పరిస్థితికి వచ్చారు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అన్నీ అబద్దాలే అంటూ నినాదాలు )

పోదాం రండి, కావాలంటే వారిని వెళ్లి రమ్మనమనండి, ధైర్యం ఉంటే మాతో రమ్మనమనండి. అందరూ వెళ్లి చూసి మళ్లీ ఇక్కడికి వద్దాము

మ.1.00

22 రోజుల పాటు నేను రైతుల కోసం తిరిగాను. 15 కి.మీలు 'రైతు పోరుబాట' చేశాం. వాస్తవాలు తెలుసుకొన్నాం. రైతుల కోసం నిరవధిక నిరాహారదీక్ష చేశాం. జాతీయ స్థాయిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను సంఘటితం చేశాం. రైతులకు న్యాయం జరిగే వరకు, వ్యవసాయం లాభసాటిగా జరిగే వరకు ఈ పోరాటం ఆగదు. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మీరు కరవు మండలాలుగా 872 మండలాలను డిక్లేర్ చేస్తారా? ఇదెంత అన్యాయం అధ్యక్షా. మనం ఫిబ్రవరి మాసంలో ఉన్నాం. మరో మూడు మాసాలు గడిస్తే వర్షాలు వచ్చే పరిస్థితి ఉంది. సెంట్రల్ టీమ్ వారు నిన్న వచ్చారు. ఖరీఫ్‌లో పంటలు ఎండిపోయాయి. వారేమో రబీలో వచ్చి ఇన్స్‌పెక్ట్

చేస్తారు. వారు వచ్చి ఏమి చూస్తారు? ఫొటోలు చూస్తారు. అంత దూరం పోయి ఫోటోలు చూడాలా అధక్షా? సెంట్రల్ టీమ్‌ని కూడా సకాలంలో రాష్ట్రానికి రప్పించలేని మీరు, రైతులకు న్యాయం చేస్తారన్న నమ్మకం ఏమిటి అధ్యక్షా. ఇది అసమర్ధత ఔనా? కాదా? కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడ ప్రధాన మంత్రి గారు వచ్చారు. వెయ్యి కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. కాని ఇచ్చింది మాత్రం రూ.600 కోట్లు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

కొండ్రు మురళీ నీకు ఏదో మంత్రి పదవి అవకాశం వచ్చింది. కూర్చోవయ్యా కూర్చో. మంత్రి పదవి వచ్చిందని ఎగిసి పడకు. కూర్చో.

(అంతరాయం )

రైతులు ఇబ్బందుల్లో ఉండి, దెబ్బపై దెబ్బ పడుతుంటే ప్రభుత్వానికి ఆలోచించాల్సిన పని ఉందా? లేదా? తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో వరి ధాన్యంపైన వారు బోనస్ ఇస్తుంటే మీరు ఇవ్వలేరా? ఇక్కడ జరిగిన అవినీతి నుండి, కేవలం ఒక్క దాన్నుండి మీరు రికవరి చేస్తే రైతులకు పది సంవత్సరాల వరకు బోనస్ ఇచ్చే అవకాశం ఉంటుంది. ఆ విషయాన్ని మీరు ఆలోచించుకోవాలి. రైతుల విషయానికి వస్తే మీ దగ్గర డబ్బులు ఉండవు. మీరు మాత్రం విపరీతంగా అవినీతికి పాల్పడి రాష్ట్ర సంపదను దోచుకొనే పరిస్థితికి వచ్చారు. నా బాధ అంతా .... ఇప్పుడు మీరు అడుగుతున్నారు. ఇప్పుడు మీరు డబ్బు అడిగితే ఎప్పుడు వస్తుంది? అది ఎప్పుడో వస్తుంది. ఇంతవరకు త్రాగునీటి సమస్యకు ఆల్టర్‌నేటీవ్ చూడలేదు. పశువులకు గడ్డి విషయం చూడలేదు. కూలీలకు ఉపాధి అవకాశాల విషయం పట్టించుకోలేదు. రైతులు కోలుకోడానికి వారికి కాంపెన్సేషన్‌గా మీరేమి ఇచ్చారని అడుగుతున్నాను. రైతులకు ఎకరానికి రూ.10,000/- హెక్టారుకి రూ.25,000/- చొప్పున ఇవ్వమని 'హుదా' కమిటి చెప్పింది. ఆ కమిటీ నివేదికను చెత్తబుట్టలో పారేశారు. యాక్షన్‌తీసుకొనే పరిస్థితి లేకుండా పోయింది.

మేము గొప్పనాయకులం అని అంటున్నారు. కేంద్రంలో మీ పార్టీనే అధికారంలో ఉంది. మన రాష్ట్రం నుండి 32 మంది ఎమ్.పి.లు ఉన్నారు. 2004వ సంవత్సరం నుండి 2010వ సంవత్సరం వరకు రూ.42,553 కోట్లు కేంద్రాన్ని అడిగితే, వారు ఇచ్చింది రూ. 2,012 కోట్లు మాత్రమే. అంటే, 4.7 శాతం. వీరు అసమర్ధులు కారా అధ్యక్షా. రాష్ట్రం అంటే ఎమ్.పి.లకు పడదా? ఈ ముఖ్యమంత్రులు ఏమి చేశారు? నేను కిరణ్‌కుమార్‌రెడ్డి గార్ని అడగడం లేదు. మీ కంటే ముందు ఇద్దరు, ముగ్గురు ముఖ్యమంత్రులు ఉన్నారు. మిమ్మల్ని చూస్తే మాకు ఒక్కోమారు జాలేస్తూ ఉంటుంది. ఢిల్లీకి పోతారు. పదవులకు మాత్రం

పైరవిలు చేసుకొంటున్నారే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు, హక్కుల కోసం మీరెప్పుడూ పోరాడింది లేదు. అందుకే మీరేమీ చేయలేరని ఢిల్లీలో కూడా మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది.

ఎరువులు, విత్తనాలు కౌలు రైతులు విషయాలకు వస్తే, 40 లక్షల మంది కౌలు రైతులకు ఋణ అర్హత కార్డులను పంపిణీ చేస్తామని కేవలం ఐదు లక్షల మందికే ఇచ్చారు. కానీ అందులో ఋణాలు ఇచ్చింది కేవలం లక్ష మందికి మాత్రమే. అంటే రెండు శాతం మందికి కూడా ఇవ్వలేదు. వీరు చెపుతున్నా అక్కడ ఇచ్చే పరిస్థితి లేదు. 'పావలా వడ్డీ కి ఋణాలు' అంటూ 2008లో ఒక పథకాన్ని ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల్లో రూ.92,000 కోట్లను ఋణాలుగా ఇచ్చారు. రూ.3,000/- కోట్లను వారికి వడ్డీ ద్వారా ఇవ్వాలి. వీరు ఇచ్చింది రూ.300 కోట్లు మాత్రమే. మళ్లీ మీరు ఇప్పుడు ఉచిత ఋణాలు ఇస్తామని, పావలా వడ్డీ ఇస్తామని ఊరిస్తున్నారు. బడ్జెట్‌లో డబ్బులు కేటాయించలేని పరిస్థితి వచ్చింది. గడచిన ఎనిమిది సంవత్సరాల్లో 17,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారంటే, సమస్య ఎంత దారుణంగా ఉందో అర్ధం చేసుకోవచ్చు.

'ఆదర్శ రైతులు' అంటున్నారు. ఏ ఆదర్శరైతుకైనా వ్యవసాయం గురించి తెలుసా? అని అడుగుతున్నాను. ఒక్క ఆదర్శ రైతుకి కూడా వ్యవసాయం గురించి తెలియదు. 41,181 మంది కాంగ్రెస్ కార్యకర్తలను మీరు వ్యవసాయ ఆదర్శ రైతులుగా పెట్టి ఇష్టానుసారంగా దోచుకొనే పరిస్థితి వస్తోంది. ఆదర్శ రైతుకి మనం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ గానీ, మరొకటి గానీ, దాన్ని కూడా మీరు మిస్‌ప్రాపియేట్ చేసి తినేసే పరిస్థితికి వచ్చారు. 10,196 మందికి అదనంగా ఇస్తామని నిన్ననో, మొన్ననో చెపుతున్నారు. మీకేమధికారం ఉందని నేను అడుగుతున్నాను. ఎంత దారుణం ఇది. ఒక్క ప్రక్క ఎక్స్‌టెన్షన్ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. ఎక్కడా జరిగే పరిస్థితి లేదు. ఈ ఆదర్శ రైతులు ఎక్కడ చూసినా దోపిడీ చేసుకొంటున్నారు. భూమి లేని వ్యక్తిని ఎక్కడో ఆటోనో రిక్షానో నడుపుకొనే వ్యక్తిని , బెల్ట్ షాప్ పెట్టుకొనే వ్యక్తిని మీరు ఆదర్శ రైతుగా పెడుతున్నారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా.

ఈ మధ్య మీరు 'ఉద్యోగ జాతర' అన్నారు. కనీసం ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులనైనా భర్తీ చేయండి. దీని వల్ల ఉపయోగం జరుగుతుంది. అలాగే 'పశు క్రాంతి' అన్నారు. అది 'పశు భ్రాంతి'గా తయారైంది. రైతులు ఎవరైతే పశువులు పట్టుకొన్నారో వారంతా, అప్పుల పాలయ్యారు. అనేక విధాలుగా దెబ్బతిన్నారు. పశువులు పాలిచ్చే పరిస్థితి లేదు. వీరు ఏదీ కూడా ప్రాక్టికల్‌గా ఒక పద్ధతి ప్రకారంగా చేయడం లేదు. చాలా దారుణంగా పాలించే పరిస్థితికి వచ్చారు. వ్యవసాయం సంక్షోభంలో ఉంది. రైతులు ఇబ్బందుల్లో ఉన్నా మీరు పట్టించుకొనే పరిస్థితుల్లో లేరు. దీనికి ప్రధానమైన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలే తప్ప మరొకటి కాదు. ఏ రైతైనా ఈ రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ దెబ్బతిన్నా అది మీ అసమర్ధత, మీ పనికిమాలిన తనం. దీనివల్లే దెబ్బతినే పరిస్థితి వస్తోంది. ఈ

విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా సరే మీలో ఒక పరివర్తన రావాలి. ఈ రాష్ట్రంలో మార్పు రావాలి. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి. నిర్దిష్టమైన విధానాలతో ముందుకు వెళ్లాలి. మీరు తొమ్మిది గంటల పాటు కరెంటు ఇస్తామని అన్నారు. 2009వ సంవత్సరంలో కూడా తొమ్మిది గంటల పాటు కరెంట్ ఇస్తామని అన్నారు. కానీ నేడు మీరు ఇస్తోంది కేవలం ఏడు గంటలు మాత్రమే. నేడు అది కూడా నాలుగైదు గంటలకు తగ్గించారు. తొమ్మిదిగంటల పాటు కరెంట్ ఇస్తామని చెప్పి, నాలుగైదు గంటలు కరెంట్ సరఫరా చేస్తూ ఏ విధంగా సమర్థించుకొంటారని అడుగుతున్నాను. నేను తెలుగుదేశం పార్టీ తరపున ఇక్కడ, బయట ఏదైతే చెప్పానో నూటికి నూరు శాతం రేపు ఎన్నికల ప్రణాళికలో పెడతాం. తప్పకుండా అమలు చేస్తామే తప్ప వదిలిపెట్టే పరిస్థితే లేదు.

వ్యవసాయానికి ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టండి. డిస్కస్ చేద్దాం. ఈ రోజు రైల్వే బడ్జెట్ ఉంది. రైల్వే బడ్జెట్ మాదిరిగా వ్యవసాయానికి కూడా ఇక్కడ గానీ, కేంద్రంలో గానీ ప్రత్యేక బడ్జెట్‌ను పెట్టి చర్చించాల్సిన అవసరం ఉంది. కర్నాటక రాష్ట్రంలో పెట్టారు. కేంద్రం కూడా ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

వెనుకబడిన వర్గాల విషయానికి వస్తే, ఎందుకో గానీ ఈ ప్రభుత్వానికి వెనుకబడిన వర్గాల వారంటే చాలా కోపం, కక్ష. ఏ ప్రభుత్వం ఉన్నా కక్ష చూపించదు కానీ, ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వారి రిప్రజంటేటీవ్‌గా మీరు ఉన్నారు. నేను చెప్పే ఫిగర్స్ అన్నీ వినండి. విని మీరే రైట్ అనుకొంటే మీరేమైనా చేయండి నాకు బాధ లేదు. ఈ రోజు నేను చెప్పింది న్యాయం అనుకొంటే, కనీసం మీ గవర్నమెంట్‌తో పోరాడండి.

( సభ్యులు శ్రీ ఎ. మహేశ్వర్‌రెడ్డి నుండి అంతరాయం)

నీవు కొత్తవాడివి, కంపారిటీవ్ స్టేట్‌మెంట్ నీకు వద్దులేమ్మా. కొత్తవాడివి ఎగిరెగిరి పడుతున్నావ్. నిన్ననే వచ్చావు.

మ. 1.10

(శ్రీ అల్లేటి మహేశ్వర రెడ్డిచే అంతరాయం )

అధ్యక్షా, ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఎవరైతే పేదవాళ్లుంటారో, ఎవరైతే భూములు లేకుండా, ఇతర ఆదాయం లేకుండా వుంటారో ఆలాంటి వారందరినీ ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వెనుకబడిన వర్గాల ప్రజలు కాని, పేద ప్రజలు కాని తమ ప్రయోజనాల కోసం పెద్దయెత్తున

ఆందోళన చేస్తున్నారు. వెనుకబడిన వర్గాల ప్రజలకు రాజకీయ పదవులలో ప్రాధాన్యమిచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం. అదేమాదిరిగా మొట్టమొదటి సారిగా రాజకీయాల్లో 80 శాతం రిజర్వేషన్స్ కల్పించింది ఎన్‌టి రామారావు గారు. తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో ఇచ్చింది. మండల్ కమీషన్‌ను కాంగ్రెస్ గవర్నమెంటులో వేశారు. ఆ కమీషన్ వారు రిపోర్ట్ ఇచ్చారు. మండల్ కమీషన్ రెకమెండేషన్స్‌ను ఆమోదించాలని వీళ్లు ఎన్నడూ ఆలోచించలేదు. ఆ తరువాత నేషనల్ ఫ్రంట్ గవర్నమెంటు వచ్చిన తరువాత ఎన్‌టి రామారావు గారు ఛైర్మన్‌గా వున్నప్పుడు మొత్తం భారత దేశం అంతటా వెనుకబడిన వర్గాల వారికి ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్స్ కల్పించింది. అలాంటిది ఈ మధ్య కాలంలో మీరు చూస్తే 27 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ వెనుకబడిన వర్గాల వారికి వుంటే మీరు అందులో నాలుగున్నర శాతం ముస్లింలకు ఇవ్వాలనుకుంటున్నారు. ఇవ్వండి. మేం కూడా సపోర్ట్ చేస్తున్నాము. వాళ్లకు కూడా జనాభా దామాషా పద్ధతిన ఇద్దాము. కాని ఆ 27 పర్సెంట్‌లో ఈ నాలుగున్నర పర్సెంట్ తగ్గించడం కరెక్ట్ కాదని చాలా స్పష్టంగా చెప్పాము. ఇదే మాదిరిగా మండల్ కమీషన్ ఎప్పుడో రెకమెండ్ చేస్తే , 27 శాతం ఇస్తే, అందులో కూడా నాలుగున్నర శాతం తగ్గించే పరిస్థితికి వచ్చారు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా కులాలను వెనుకబడిన వర్గాల్లో చేర్చారు. మేం వెల్‌కం చేస్తున్నాము. కాని వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ కల్పిస్తూ రిజర్వేషన్స్ శాతాన్ని పెంచడం పోయి తగ్గిస్తున్నారంటే మీరు వెనుకబడిన వర్గాల వారికి ఎంత ద్రోహం చేస్తున్నారోఅర్థం చేసుకోండి. ఇది చాలా బాధాకరం

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

నేను ఒకటే అడుగుతున్నాను. నేను చెబుతున్నది అవాస్తవాలు అయితే మీరు చెప్పండి. నేను సమాధానం చెబుతాను. వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరిగితే తెలుగుదేశం పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదు. పోరాడతాం, సాధిస్తాం. వదిలిపెట్టే సమస్యే లేదు. నేను ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ మీ ముందు పెడుతున్నాను. 93 కులాలు వెనుకబడిన వర్గాల్లో వుంటే వాటిని 143 కులాలకు పెంచారు, సంతోషం. జనాభా పెరిగింది కాబట్టి జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్స్ కూడా పెంచాలి. కాని అలా పెంచకుండా మీరు తగ్గిస్తారు. ఇదెక్కడి న్యాయం? సమాధానం ఏం చెబుతారు? సమాధానం చెప్పే ధైర్యముంటే చెప్పమనండి నేను మైకు ఇస్తాను. వాళ్లు సమధానం ఇవ్వగలిగితే ఇవ్వమనండి నేను కూర్చుంటాను. (ముఖ్యమంత్రి గారి నుద్దేశించి) ముఖ్యమంత్రి గారికి నవ్వుగా వుంటుంది. ఎందుకంటే బీసీలు కాబట్టి కక్ష తీర్చుకున్నాం, ఇష్టానుసారంగా చేశాం తన ఆట సాగింది అని నవ్వొచ్చు ఆయన. కాని ఇది మంచిది కాదు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): సార్, నేను చాలా ఏళ్ల నుంచి అసెంబ్లీలో వున్నాను. మైకుకు అనుమతిని ఇచ్చేది స్పీకర్ గారు. కాని ఆయన మాకు మైకు ఇస్తానంటారు.... నాకు అర్థం

కావటం లేదు. ఆయన చాలా ఆవేశంగా వున్నారు. వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారు. బీసీల గురించి మాట్లాడుతున్నారు. అన్నీ బాగా చేసి వుంటే ఆ ప్రక్కన ఎందుకు కూర్చునే పరిస్థితి వచ్చింది? దురదృష్ట వశాత్తూ ఇన్ని సంవత్సరాలైనా కూడా ప్రజలిచ్చిన తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారు. అందువల్లనే ఆ ఇబ్బంది వస్తున్నది. ప్రజలు ఎందుకు ఇలా తీర్పునిచ్చారు, ప్రజలు ఎందుకు అపోజిషన్‌లో కూర్చోబెట్టారు అనేది వారు గమనిస్తే వాళ్లకు మేలు జరుగుతుంది. ఎప్పుడు కూడా the opposition has its say and the Government has its way అన్నట్లు ఆయనకు సే వరకే పెట్టారు. అంటే మీరు మాట్లాడండి, మీరు దానికే పనికొస్తారని ప్రజలు నిర్ణయించారు. మేం నిర్ణయించలేదు. మీరు మాట్లాడేటప్పుడు దయచేసి సలహాలివ్వండి. నేను అపోజిషన్ లీడర్‌ను కోరేదొక్కటే. మీ భాషను కొంచెం చూసుకొని మాట్లాడండి. ప్రతి విషయంలోనూ దోచుకుంటున్నారు, దోపిడీ చేస్తున్నారు అనే భాష మంచిది కాదు. ఇదేదో గొప్ప అనుకుంటున్నారు. ప్రజలు ఈ అసెంబ్లీని చూసి అసహ్యించుకునే పరిస్థితికి ఆస్కారం కల్పించవద్దని కోరుతున్నాను. దయచేసి ఈ హౌస్ సక్రమంగా నడవాలి ఈ హౌస్‌లో భాష సక్రమంగా ఉపయోగించాలి అని చెప్పాల్సిన సీనియర్ మీరు. ఆరు సార్లు గెలిచిన సీనియర్ మీరు. హౌస్‌లో మాట్లాడేటప్పుడు చూసుకొని మాట్లాడాలి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మేము ప్రతిపక్షంలో వున్నాము. కాంగ్రెస్ పార్టీ కూడా కేంద్రంలో తొమ్మిది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉంది. ప్రజలు ఆ విధంగా నిర్ణయించారు. తరువాత రెండు సార్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో వుంది. రెండవ విషయమేమిటంటే, ఇదే కాంగ్రెస్ పార్టీకి 1994లో 26 సీట్లు వచ్చి ప్రతిపక్ష స్థానం కూడా వీళ్లకు రాలేదు. ఆ విషయాన్ని కూడా వీళ్లు గుర్తుపెట్టుకోవాలి. అంటే మీరు మాట్లాడడానికి ఆ రోజు అర్హత లేదా? ఆ రోజున నేను ముఖ్యమంత్రిగా ఉండి మీరు ప్రతిపక్షంలో మాట్లాడుతుంటే నేను ప్రోత్సహించాను. ఎప్పుడు కూడా నేను మిమ్మల్ని కించపర్చలేదు. మీకు ప్రతిపక్ష హోదా లేకపోయినా, నేను సమానావకాశాలు ఇచ్చాను తప్ప ఎప్పుడు కూడా ఈ ప్రతిపక్షానికి హోదా లేదని గానీ, మీకు మాట్లాడే అర్హత లేదని, మీరు మాట్లాడొద్దని నేను ఎప్పుడు చెప్పలేదు. ప్రజా సమస్యలను చెప్పే అవకాశం, అధికారం మాకు ఉంది. ఇటీవల, ఈ రాష్ట్రంలో జరిగిన అవినీతి, ప్రపంచంలో వేరే ఎక్కడా.......

(అంతరాయం)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః అధ్యక్షా.....

SRI N. CHANDRABABU NAIDU: No, I am not yielding, I have to continue. No. It is not fair (repeatedly)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: సార్, ఒక నిమిషం, దయచేసి నేను కోరేది, చెప్పేదేమిటంటే, ఇక్కడ మాట్లాడేందుకు అవకాశం ఇచ్చేది స్పీకర్ గారు. అంటే, మీరు అధికారంలో ఉన్నప్పుడు స్పీకర్ గారిని కంట్రోల్ చేశారా? నేను స్పీకర్ గారిని కంట్రోల్ చేయడం లేదు. మీరేమైనా స్పీకర్ గారిని కంట్రోల్ చేస్తున్నారా? నేను స్పీకర్ గారికి అధికారం ఇచ్చాను, మీరు ఇవ్వడం లేదని మాట్లాడడం కరెక్టు కాదు. This is not correct. అవకాశం మీకు వచ్చినప్పుడు దయచేసి మీరు మాట్లాడండి. ప్రతి సభ్యుడికి కూడా హౌస్‌లో మాట్లాడడానికి అవకాశం ఉంది. ఎక్కడ కూడా నేను మిమ్మల్ని కించపర్చలేదు. వాస్తవ పరిస్థితిని గురించి మీరు ప్రతిపక్ష హోదాలో ఉన్న విషయాన్ని గమనించి, మీరు ఇప్పటికైనా ఆ విషయాన్ని జీర్ణించుకోవాలని మాత్రమే నేను కోరడం జరిగింది తప్ప మిమ్మల్ని కించపర్చి మాట్లాడలేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రతిపక్షంలో ఏ విధంగా మాట్లాడాలో, ఏమి మాట్లాడాలో నాకు నేర్పించాల్సినంత అర్హత కూడా ఈ ముఖ్యమంత్రికి లేదు. ఆ అవసరం గుర్తు పెట్టుకోవాలి. ఎందుకన్నానంటే, ఇదే హౌస్‌లో ప్రతిపక్షంలో వీళ్లు కూర్చునప్పుడు ఏ విధంగా వీళ్లు ప్రవర్తించారో, కనీసం ఎలాంటి బూతు మాటలు మాట్లాడారో, అలాంటి పార్టీకి చెందిన వీళ్లు మాట్లాడేదేమిటి? అధ్యక్షా, నేను ఏమి చెప్పాను ఇప్పుడు? నేను ఒకే మాట చెప్పాను. ఏమిటంటే, ఆరోజు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్పీకర్‌గా ఉన్న వ్యక్తి గానీ, సభా నాయకుడిగా గానీ, మేము ఆ రోజున మీకు గౌరవం ఇచ్చాం. ప్రతిపక్ష హోదా కూడా మీకు లేదని నేను ఆ నాడు ఎప్పుడు మిమ్మల్ని కించపర్చలేదు. ఈ రోజున మీరు చెప్పేదేమిటి? 92 మంది మేము గెలిచాం. 85 మంది దాక సభలో ఉన్నాం. 85 మంది సభ్యులు ఉన్నప్పుడు, మా రేషియో ప్రకారం ఈ హౌస్‌లో చర్చ జరుగుతున్నప్పుడు, ప్రతి మూడు గంటల చర్చకు ఒక గంట సమయం మాకు ఇవ్వాలి. ఆ ప్రకారంగా మాకు అవకాశాలు ఇవ్వాలి. అది మా రైట్. మీరేదో దయాదాక్షిణ్యాల పైన మీరు మాట్లాడతారు. నేను ఆ మాటే చెప్పాను. ఆ రోజున మీకు అవకాశాలు మేం ఇచ్చాం. మీకున్న నెంబర్ కంటే ఎక్కువ సమయాన్ని సభలో మాట్లాడేందుకు ఆనాడు మీకు అవకాశం ఇచ్చామనే మాటనే నేను చెప్పాను. అదే విధంగా ముఖ్యమంత్రి గారు ఏదో భాష గురించి మాట్లాడుతున్నారు. నేను ఎప్పుడు కూడా assertiveగా మాట్లాడుతున్నాను తప్ప, ఎప్పుడు కూడా అసభ్య మాటలు గానీ, లేకుంటే వేరే ఏ విధంగా మాట్లాడడం లేదు.

(దోచుకోవడం అనే మాట మాట్లాడారని ట్రెజరీ బెంచెస్ నుంచి వినపడింది)

దోచుకోవడమనే మాట అన్‌పార్లమెంటరీ కాదు. ఇదే వేరే దేశాల్లో అయితే నడిరోడ్డున ఉరి వేసే వాళ్లు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజున ఈజిప్ట్‌లో ఏమైంది, సిరియాలో ఏమైంది. ఆ విషయాలను మీరు గుర్తుపెట్టుకోవల్సిన అవసరం ఉంది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు గట్టిగా చెప్పవల్సిన బాధ్యత నాపైన ఉంది. emphatic గా చెబుతున్నాను. ఇంకా గట్టిగా

చెబుతాను. మీరు కూడా విని, దాన్ని కరెక్టు చేసుకోవాల్సిన బాధ్యత మీకు ఉంది. మీరు డైజెస్ట్ చేసుకోవాలి. మీకు ఒళ్లంతా కంపరం పుడితే నేనేమి చేయలేను. మీరు చేసిన తప్పులన్నీ నేను గట్టిగా చెబుతుంటే, మీరు భరించలేకపోతే, నేనేమి చేయలేను. మాకు ఏ మాత్రం బాధ లేదు. ప్రతిపక్షంలో ఉన్నాం, ప్రజా పక్షంలో ఉన్నాం, ప్రజల తరుపున పోరాడుతాం ప్రభుత్వాన్ని ఎండగడతాం. వదిలిపెట్టే సమస్యే లేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. మీరు డైజెస్ట్ చేసుకోలేకపోతే దానికి నేనేమి చేయలేను. అది మీ ఇష్టం.

మ. 1.20

నేను ఈ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారికి సంబంధించి ముందు ఉంది ఇంకా బ్రహ్మాండమైన కాలం అని ప్రజలను ఊరిస్తూ కొన్ని అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇస్తున్నారు. మీ ఒక్క సంవత్సరం పాలన కాదు, ఎనిమిది సంవత్సరాల మీ కాంగ్రెస్ పార్టీ పాలనకు సంబంధించి కూడా మీరు బాధ్యత తీసుకోవాలి.

బిసిలకు సంబంధించి ఫెడరేషన్సు పెట్టారు. 8 సంవత్సరాలలో రజకులకు వీళ్లు ఇచ్చింది మొత్తం రు.3.57 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రు.1.45 కోట్లు, ఒడ్డెరలకు రు.62 లక్షలు మొత్తం కలిపి రు.5.64 కోట్లు మాత్రమే ఫెడరేషన్సు పైన ఖర్చు పెట్టిన మీరు ఏమి సమాధానం చెబుతారు? వేరే కమ్యూనిటీ కాకుండా బిసిలతో అవునా, కాదా అనే సమాధానం చెప్పించండి.

(అంతరాయం)

శ్రీ బి. సారయ్య (వరంగల్-తూర్పు)ః అధ్యక్షా, వారు కూడా ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. గతంలో టి. అంజయ్యగారి హయాంలో నాయి బ్రాహ్మణుల, వాషర్‌మెన్‌ల ఫెడరేషన్సు పెట్టడం జరిగింది. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో మైనారిటీలకు సంబుంధించి ఐదు ఫెడరేషన్సు ఏర్పడ్డాయి. కిరణ్ కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారిని ఒప్పించి, మెప్పించి కనీవినీ ఎరుగని రీతిలో ఎక్కువగా నిధులు తెచ్చిన విషయం మొన్ననే బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత విద్యా, ఉద్యోగాలకు గతంలో ఇచ్చిన రు.4,000 కోట్లు కాకుండా రు.5,000 కోట్లు ఉపకార వేతనాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను అడిగేది ఒక్కటే. ఫెడరేషన్సు పెట్టడం గొప్ప కాదు, దానికి కుర్చీలు, బెంచీలు లేకుండా ఫెడరేషన్సు పెట్టిన ఘనత వారికే దక్కింది. ఎనిమిది సంవత్సరాలలో మొత్తం ఫెడరేషన్సుకు రు.5.64 కోట్లు మాత్రమే ఇచ్చారు. సారయ్యగారు మంత్రిగా ఉన్నారు కాబట్టి సమర్ధించుకోవాలి కాబట్టి సమర్ధించుకుంటున్నారు. ఎనిమిది సంవత్సరాలలో బిసి కార్పోరేషన్‌కు ఎంత

కేటాయించారు? 2004-05లో రు.3.64 కోట్లు, 2005-06లో రు.3.93 కోట్లు, 2006-07లో రు.4.61 కోట్లు , 2007-08లో రు.4.56 కోట్లు, 2008-09లో రు.5 కోట్లు, 2009-10లో రు.1.25 కోట్లు, 2010-11లో రు.1.25 కోట్లు మొత్తం కలిపి రు.24.24 కోట్లు మాత్రమే ఇచ్చారు. 55 శాతం జనాభా ఉన్న వెనుకబడిన వర్గాలకు, ప్రపంచీకరణలో, ఆధునికీకరణలో పూర్తిగా వృత్తులు కోల్పోయి, చేతి వృత్తులు కోల్పోయి మీ ప్రభుత్వ విధానాల వల్ల దెబ్బతిన్న వ్యక్తులకు మీరు రు.24 కోట్లు మాత్రమే కేటాయించిన మీరెలా సమర్ధించుకుంటున్నారు? ఇదే హౌస్‌లో 2006-07లో రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద రు.2400 కోట్లు ఖర్చు పెడతామని రు.10.3 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు.

(అంతరాయం)

8 సంవత్సరాలలో మొత్తం కలిపితే 55 శాతం ఉన్న బిసిలకు వారు ఖర్చు పెట్టింది రు.52 కోట్లు మాత్రమే. ఇది వారిని అవమానం చేయడం కాదా అని అడుగుతున్నాను.

చేనేత కార్మికులకు సంబంధించి 2007వ సంవత్సరం అక్టోబర్‌లో బకాయిలు పూర్తిగా మాఫీ చేస్తామని అన్నారు. 2008-09, 2009-10, 2010-11లకు సంబంధించి రు.312 కోట్లు బకాయిల కోసం ఇస్తామన్నారు. నాలుగు సంవత్సరాలైంది. 2011 ఫిబ్రవరిలో చీరాలలో ఆదివారం నాడు ధర్నా చేపడితే రు.108 కోట్లతో జి.ఒ. ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు వస్తున్నాయని రు.27 కోట్లు ఇచ్చారు. చేనేత కార్మికులకు రు.200ల ఫించన్ ఇచ్చి చాలా గొప్పగా ఇచ్చామని చెప్పుకుంటున్నారు. తమిళనాడులో రు.1000ల ఫించను ఇస్తున్నారు. వారికి మీరు భిక్ష వేయడం లేదు.

(కాంగ్రెస్ పార్టీ నుండి శ్రీ కొండ్రు మురళీ మోహన్ మాట్లాడాలని ప్రయత్నం చేశారు.)

నేను ఈ ల్డ్ అవ్వను. ఇది ఫెయిర్ కాదు. వారికి అవకాశం వచ్చినప్పుడు మాట్లాడమనండి. వేరే రాష్ట్రాలలో చేనేత కార్మికులను పూర్తిగా ఆదుకుంటుంటే ఈ ప్రభుత్వం మాత్రం చేనేత కార్మికుల పొట్ట కొట్టే పరిస్థితి వచ్చింది. గడచిన ఎనిమిది సంవత్సరాలుగా చేనేత కార్మికులకు, వెనుక బడిన వర్గాలకు అన్యాయం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే అన్ని విధాల కక్ష కట్టి వారిని అణచి వేసే ప్రయత్నం చేశారు. నేను ఇచ్చిన సాక్ష్యాధారాల కంటే ఎక్కువ సమాచారం అవసరం లేదు.

రాజీవ్ విద్యా మిషన్‌లో రు.225 కోట్ల యూనిఫార్మ్‌లో 50 శాతం ఇవ్వమంటే 25 శాతం ఇస్తామని 6 శాతం మాత్రమే ఇచ్చారు. పావలా వడ్డీకి సంబంధించి రు.15 కోట్లు బకాయి పడే పరిస్థితికి వచ్చారు. యార్న్‌పై సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదు. చేనేత కార్మికులు వృత్తి వదులుకొని కూలి పనికి పోయే పరిస్థితి వచ్చింది. చాలామంది పట్టణాలకు వలస వెళ్లి వారి ఉపాధి కోసం ఆటో రిక్షాలు నడపడం, డ్రైవర్లుగా,

రిక్షా కార్మికులుగా పని చేస్తున్నారు. వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇవన్నీ చూస్తే చాలా బాధ వేస్తుంది.

ఎస్‌సి, ఎస్‌టిలకు న్యాయం చేశారా? వారికి కూడా న్యాయం చేయలేదు. శ్యాచురేషన్ పాయింట్ వచ్చిందని ఎస్‌సిలకు ఇళ్లు కట్టే పరిస్థితిలో లేరు. తెలుగు దేశం పార్టీ సంక్షేమ కార్యక్రమాల వల్ల పేద వాళ్లకు, ఎస్‌సి, ఎస్‌టిలకు లబ్ది చేకూరింది. అది వాస్తవము. ఈ రోజు 450 గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టాము. వారిని చదివించడానికి సోషల్ వెల్ఫేర్ హాస్టల్సులో ప్రత్యేకంగా ట్యూషన్సు పెట్టించి స్పెషల్ కోచింగ్ పెట్టి విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. ఈ 8 సంవత్సరాలలో ఎస్‌సి సబ్ ప్లాన్‌లో రు.31,513 కోట్లు పెట్టవలసి వస్తే మీరు ఖర్చు పెట్టింది రు.17,023 కోట్లు మాత్రమే.

మ.1.30

అధ్యక్షా, దగ్గర దగ్గర రూ.14, 512 కోట్ల కోత పెట్టారు. ఇంకొక పక్క ట్రైబల్ సబ్ ప్లాన్‌లో రూ.12,815 కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తే, రూ.10,362 కోట్లు ఖర్చు పెట్టారు. దీంట్లో రూ.2000 కోట్ల పైన ఖర్చు పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్‌కి సంబంధించి వారి ఎలిజిబిలిటీ చూస్తే రూ.44,350 కోట్లు చూస్తే, వీరు ఖర్చు పెట్టింది రూ.22, 385 మాత్రమే రూ.17,716 కోట్లు కోత పెట్టే పరిస్థితికి వచ్చారు. దీనిని ఏ విధంగా సమర్థిస్తారు? వీరికి పూర్తిగా అన్యాయం జరిగింది తప్ప ఇంకొకటి కాదు. వాళ్లకు భూములు లేవు, ఆస్తులు లేవు. ఎస్.సి, ఎస్.టిలకు ప్రత్యేకంగా మనం ఇది చేయాలని అనుకోవాలి. వారికి రిజర్వేషన్స్, సబ్ ప్లాన్ ఇలాంటివి తీసుకొచ్చినప్పటికీ అమలు చేయలేకపోయారంటే చాలా దారుణం. దీని వల్ల పేద వాడు పేదవాడిగానే మిగిలిపోయారు. ఈ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో మిగలిన వాళ్లు ముందుకు వెళ్లారు ఎక్కడ చూసినా రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాల పైన దాడి. ఏమి చేశారు? మీ ఆంక్షలేమైనా ఉంటే మీరు చూసుకోండి. అంబేద్కర్ విగ్రహాలను కాపాడలేకపోయారంటే అర్థం చేసుకోవాలి. సాక్షాత్తు రిపబ్లిక్ డే రోజున, దేశం అంతా రిపబ్లిక్ డే జరుపుకుంటుంటే, అంబేద్కర్ గారికి నివాళులు అర్పించే రోజున విగ్రహాలు కూలగొట్టారంటే, ఎంత దారుణమో ఆలోచించాలి. అంబేద్కర్ గారికి ఏదైనా న్యాయం జరిగిందంటే అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగింది. నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పుడు అంబేద్కర్ గారికి భారత రత్న ఇచ్చారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ గారి ఫోటో పెట్టింది నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ కాని వీరు కాదు అధ్యక్షా. ఫస్ట్ టైం బాలయోగి గారిని లోక్‌సభలో స్పీకర్‌గా పెట్టింది తెలుగుదేశం పార్టీ. కనీసం మిమ్మల్ని (భట్టి విక్రమార్క) స్పీకర్‌గా చేయకుండా డిప్యూటి స్పీకర్‌ని చేశారు. భారతదేశ రాష్ట్రపతిగా నారాయణన్ పెట్టింది తెలుగుదేశం పార్టీ. చీఫ్‌సెక్రటరీగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌గా ఎస్.సి.

అధికారులను నియమించింది తెలుగుదేశం పార్టీ. ఎస్.సి కమీషన్ వేశాము. ఎస్.సి, ఎస్.టి కమీషన్ వేసింది తెలుగుదేశం ప్రభుత్వం. ఈ ప్రభుత్వం కనీసం కమీషన్ ఛైర్మన్‌ని వేయలేకపోయారు. వీరు మాట్లాడుతున్నారు, ఏమి మాట్లాడతారు అధ్యక్షా. నేను చెబుతుందీ వాస్తవమా కాదా? సమాధానం చెప్పమనండి అధ్యక్షా. కమీషన్ వేయడానికి చేత కాదు. మాటలు చెప్పి ఎస్.సిలను శాశ్వతంగా పేద వాడిగా ఉంచి మీరు రాజకీయాలు చేస్తున్నారు తప్ప , వాళ్ల అభివృద్ధిని సంక్షేమాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదు. అందుకని తెలుగుదేశం పార్టీకి రైట్ ఉంది. అందుకని చెప్పాము. దళితులను అవమానించే పరిస్థితికి వచ్చారు. వాళ్ల మనోభావాలను కించపరిచే విధంగా మీరు ప్రయత్నిస్తున్నారు. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. పేద వాడి గురించి మీకు మాట్లాడే అర్హత లేదు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని హైదరాబాదులో పెట్టింది తెలుగుదేశం పార్టీ. జగజ్జీవన్ రాం గారి పేరుతో కమ్యూనిటీ హాల్‌ని పెట్టింది తెలుగుదేశం పార్టీ. ఇవన్నీ హిస్టారికల్ ఈవెంట్స్ అధ్యక్షా. చరిత్రను ఎవరూ చెరిపేయలేరు. కావాలంటే మభ్య పెట్టగలుగుతారు, తప్పించుకుని తిరగగలుగుతారు. మీరు అంబేద్కర్ గారికి, ఎస్.సిలకు ఏమి చేశారో ధైర్యం ఉంటే చెప్పండి. ఊరికే మాట్లాడడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, ఇంకొక పక్క మైనారిటీ సోదరుల విషయంలో హైదరాబాదులో మత కలహాలు లేకుండా చేసింది తెలుగుదేశం పార్టీ. మీ పార్టీకి ఏమి అర్హత ఉంది? చెన్నా రెడ్డి గారు ఆ కుర్చీలో కూర్చున్నప్పుడు నన్ను కుర్చీలో నుండి దించడానికి కడప, విజయవాడ నుండి కొంత మంది మనుషులను తీసుకొచ్చారు, మతకలహాలను సృష్టించారని సాక్షా త్తు ఆ రోజు ముఖ్య మంత్రి గారే చెప్పారు.

(ఈ దశలో శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు మాట్లాడడానికి ప్రయత్నించారు)

No, I am not yielding.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : క్లారిఫికేషన్స్ అండీ.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిని శ్రీ టి.వి. రామారావు, శ్రీమతి టి. వనిత, శ్రీ యం. లింగారెడ్డి, శ్రీ టి. ప్రభాకర రావు, శ్రీ డి. నరేంద్రకుమార్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు (గ్రామీణాభివృద్ధి, జాతీయ ఉపాధిహామీ శాఖా మంత్రి): స్పీకర్ సార్, నేను ఏమీ మాట్లాడను. చంద్రబాబు నాయుడు గారు దళితులకు సంబంధించి, పేద వర్గాలకు సంబంధించి తన ప్రభుత్వ హయాంలో చాలా చేసానని చెప్పారు. నాకు అభ్యంతరం లేదు. ఆయన చెప్పే విషయాలు కొన్ని అర్ధ సత్యాలని మీ ద్వారా సభకు తెలియదలచుకున్నాను. వారు ఎప్పుడూ

కూడా ఆత్మ శుద్ధితో దళిత వర్గాల వారు బాగు పడాలని ఎప్పుడు తెలుగుదేశం పార్టీ ఆలోచించలేదు. కాంగ్రెస్ పార్టీ నెహ్రూ గారి హయాం నుండి, శ్రీమతి ఇందిరా గాంధి గారి హయాం నుండి, సోనియా గాంధి గారి నాయకత్వంలో ఈరోజు దేశంలో అనేక కార్యక్రమాలు దేశం కోసం జరుగుతున్నాయి. ఎక్కడైనా కొన్ని ఇన్సిడెన్స్ జరిగాయి. కొన్ని ప్రభుత్వ హయాంలో దళితుల మీద దాడులు జరిగాయి, ఏ ప్రభుత్వ హయాంలో జరిగాయో ఆలోచించుకోవాలి. వారు మాట్లాడే విషయాలు అర్థ సత్యాలు. దళితులకు ఏమి మేలు చేశారో చెప్పమనండి. దళిత వర్గాలకు మేలు చేయలేదు. ఏ విధమైన ఉపయోగం చేయలేదు. ఈ ప్రభుత్వం ఏమి చేస్తే వారికి మంచి జరుగుతుంది, మేలు జరుగుతుంది అని వారి అనుభవాలు చెబితే తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దళితుల గురించి ఆలోచించలేదు వారు. కాంగ్రెస్ పార్టీ ఉంటే దళిత వర్గాలకు, పేద ప్రజలకు ధైర్యం. యు.పి.ఏ ప్రభుత్వంలో, రాష్ట్రంలో ఉన్నటువంటి కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో దళితులకు అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాబట్టి మంచి సూచనలు చేయమని వారిని కోరుతున్నాను. అర్థ సత్యాలు చెప్పవద్దని వారికి చెబుతున్నాను.

(స్పీకర్ పోడియం వద్దనున్న శ్రీ టి.వి. రామారావు, శ్రీమతి టి. వనిత, శ్రీ యం. లింగారెడ్డి, శ్రీ టి. ప్రభాకర రావు, శ్రీ డి. నరేంద్రకుమార్ తమ తమ స్థానాలకు వెళ్లిపోయారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మాణిక్య వరప్రసాదరావు గారు లేచి మాట్లాడారు. చరిత్రలో మొట్టమొదటి సారిగా, ఎస్.సిలు నాలుగు వందల రూపాయలు పెట్టి ఇళ్లు కట్టుకుంటుంటే ఇది మంచిది కాదని, పర్మినెంట్ ఇళ్లు కావాలని వారికి శాశ్వత గృహాలను కట్టించింది తెలుగుదేశం పార్టీ.

మ.1.40

అదే కాదు, ఆరోజు మా నాయకుడు ఎన్టీఆర్ గారు, మేమందరం ఆలోచించి ప్రభుత్వం పేదలకోసం నిర్మించే ఇళ్లు అన్నింటిలో 50శాతం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ పెట్టి తూచ తప్పకుండా రిజర్వేషన్స్ పాటించిన ఘనత తెలుగుదేశం పార్టీది. శాచ్యురేషన్ పాయింట్ పెట్టి మీ ఇష్ట ప్రకారం ఒక్క ఇల్లు కూడా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించకుండా చేసిన మీకు మీ పార్టీకి పేదల గురించి మాట్లాడే అర్హత లేదు. ఇళ్లు కట్టారా, చెప్పండి. కావాలని దొంగ బిల్లులు వేసి, నిధులన్నీ తినివేసి ఎస్సీ, ఎస్టీలకు ఇళ్లు లేకుండా చేసి మరలా మాట్లాడుతున్నారు. ఇదెక్కడి న్యాయం? నేను ఛాలెంజ్ చేస్తున్నాను. 2004 నుంచి మీరు కట్టిన ఇళ్లు అన్నీ కూడా బోగస్, దొంగ బిల్లులు వేసుకొన్నారు, ఆ లెక్కలు కూడా పెడతాను. గవర్నర్ గారిచేత తప్పులు చెప్పించారు. గతంలో ఎస్సీలకు 14 శాతం రిజర్వేషన్లు ఉంటే దానిని 16 శాతానికి పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఎస్టీలకు 4 శాతం ఉంటే దానిని 6 శాతానికి పెంచింది

తెలుగుదేశం పార్టీ. ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్‌లు పెట్టింది తెలుగుదేశం పార్టీ. ఏమి చేశారయ్యా మీరు? ఒకటి చెప్పు. మేమేదో మనోభావాలు ప్రకారం పని చేశామని కావాలని చెప్పుకోవడానికి పనికి వస్తారు తప్ప ఎప్పుడూ కూడా పేదల పక్షాన ఈ కాంగ్రెస్ పార్టీ లేదు. మీరు అందుకు పరిమితమయ్యారు తప్ప ఇంకొకటి కాదు. నేను మేము చేసినవి వంద చెబుతాము, మీరు ఏమి చేశారో చెప్పండి.

మీరు ఐటీడీఏలను నిర్వీర్యం చేశారు. గిరిజనులకు కాఫీ ప్లాంటేషన్ పెట్టి ఐటీడీఏలను పటిష్టం చేసి వెలుగు ప్రాజెక్ట్ తీసుకొచ్చి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలని మేం అపుడు పనిచేస్తే మీరు అధికారంలోకి వచ్చిన తరవాత వెలుగు ప్రాజెక్టును కూడా తీసివేశారు. ఐకెపి ఉద్యోగులు ప్రస్తుతం రోడ్ల మీదకు వచ్చారు. డ్వాక్రా సంఘాలకు మీరు చేసింది ఏమీ లేదు. వారికి ఏమి చేశారో చెప్పండి. డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసింది తెలుగుదేశం పార్టీ. డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇచ్చింది, మహిళలకు వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ.

(అంతరాయం)

మొట్టమొదటిసారిగా మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు పెట్టింది తెలుగుదేశం పార్టీ. ఉద్యోగాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పెట్టింది తెలుగుదేశం పార్టీ. మహిళల్లో మేం సామాజిక చైతన్యం తీసుకొచ్చాం. మహిళలలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చాం. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి రావాలని మహిళలను ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ తప్ప మీరు కాదు. ఆ విషయాలను మీరు గుర్తు పెట్టుకోవాలి. 1996లో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ పెట్టాలని చాలా స్పష్టంగా మేం డిమాండ్ చేశాం. ఏఐసిసి అధ్యక్షురాలిగా మహిళ ఉండి కూడా మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్స్ కల్పించేందుకు పార్లమెంట్‌లో ఎందుకు బిల్లు పెట్టలేకపోయారో సమాధానం చెప్పాలి. మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేయండని, వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్లు పెట్టండి, మేం సహకరిస్తామని మేం చెప్పాం, అందుకోసం పోరాడతామని కూడా చెప్పాం . అందుకని......

(అధికార పక్ష సభ్యులు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

మీరు ఇలా చేస్తే నేను ప్రొటెస్ట్ చేసి వెళతాను. అది కరెక్ట్ కాదు.

MR.DEPUTY SPEAKER: Carry on.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంటర్వీన్ కావడానికి అయినా ఒక హద్దు ఉంటుంది. హద్దు దాటడం కరెక్ట్ కాదు. వారు చెప్పేటప్పుడు అన్నీ చెప్పుకోమనండి. మేం ఏమి చేశామో చెప్పమనండి. మీరు మహిళలను మైక్రోఫైనాన్స్ సంస్థలకు అప్పుచెప్పి వారిని అప్పులపాలు చేశారు ఇపుడేమో పావలా వడ్డీ అంటున్నారు. పావలా వడ్డీ కాస్తా ఒకటిన్నర రూపాయి వడ్డీ అయింది. ఓట్ల కోసం మీరు మాట్లాడుతున్నారు. ఒక్క గ్యాస్ కనెక్షన్ ఇవ్వలేదు. మహిళలందరూ అప్పుల పాలయ్యారు. డ్వాక్రా సంఘాలు నిర్వీర్యమయ్యాయి. ముఖ్యమంత్రి గారి మీటింగ్‌లకు మాత్రం ఎవరూ రారు కాబట్టి మా ఆడపడుచులను తీసుకొచ్చి మీరు మీటింగ్ పెట్టుకుంటున్నారు. ఇదెక్కడి న్యాయం?

(అంతరాయం)

అందుకని నేను చాలా స్పష్టంగా చెబుతాను. మహిళలకు మీరు ఏమీ చేయలేదు. మీరు ఏమీ చేసే పరిస్థితుల్లో లేరు. మహిళలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ, భవిష్యత్తులో కూడా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పైకి తీసుకురాబోయేది కూడా తెలుగుదేశం పార్టీ తప్ప కాంగ్రెస్ పార్టీ కాదని చెబుతున్నాను. పావలా వడ్డీ అన్నారు. అసలు ఎందుకు ఇవ్వలేదు? ఇపుడేమో ఉచిత వడ్డీ అంటున్నారు. రుణ మాఫీ అంటున్నారు. అవన్నీ కుడా మీరు వర్తింపజేసే పరిస్థితుల్లో లేదు. బడ్జెట్‌లో ఏమాత్రం నిధులు కేటాయించకుండా మాయ మాటలు చెబుతున్నారు.

యువత గురించి ముఖ్యమంత్రి గారు ఎక్కడా మాట్లాడలేదు. గత తొమ్మిది సంవత్సరాల అంకెలు చూస్తే,.... వాటిలో 8 సంవత్సరాల ఫిగర్స్ మీరు ఇచ్చినవే.

(అంతరాయం)

భారతదేశ సంపద యువత. భారతదేశంలో 65 శాతం యువత ఉన్నారు.

(అంతరాయం)

అంతరాయాలు కల్పిస్తే పరిమితి లేకుండా మాట్లాడతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మహిళల గురించి మీకు చాలా గౌరవముంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, వీలైనంతవరకు క్లుప్తంగా మాట్లాడతాను కాబట్టి సహకరించాలి. డిస్ట్రబ్ చేయడం కరెక్ట్ కాదు. భారతదేశం యొక్క సంపద యువత. అమెరికాలో, యూరప్‌లో, చైనాలో, జపాన్ సహా ఇతర ఏ దేశంలోనూ లేని యువత భారతదేశంలో ఉంది. మేం అధికారంలో ఉండగా ఐటి రంగాన్ని ప్రోత్సహించాలని ఒక నిర్ణయం తీసుకొన్నాం. దానివలన ఈ రోజు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా తెలుగువారు ఆ దేశంలో ఉన్నారంటే, ప్రపంచంలోని నలుమూలలకు వెళ్లారంటే అది తెలుగుదేశం పార్టీ చూపించిన చొరవ. అందుకు నేను గర్వపడుతున్నాను. ఈరోజు యువతను మనమందరం గుర్తించాలి. 34 సంవత్సరాల లోపు వయసున్న యువత మన భారతదేశంలో 65 శాతం ఉన్నారు. 25 సంవత్సరాల లోపు వయసున్నవారు 50 శాతం ఉన్నారు. అయితే అలాంటి యువతను సక్రమమైన మార్గంలో నడిపించవలసిన అవసరముంది. వారిని ప్రోత్సహించవలసిన అవసరముంది. అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల ముఖ్యమంత్రిగారు రెండు, మూడు విషయాలు చెప్పారు. ఉద్యోగ జాతర అని గవర్నర్ ప్రసంగంలో కూడా చెప్పారు. కానీ మీరు చేసిన జాతర ఏమీ లేదు. 2003 మార్చిలో 14,75,454 మంది ప్రభుత్వోద్యోగులు ఉంటే ప్రస్తుతం 12,77,377కు తగ్గిపోయింది. ఆ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారు తప్ప మీరేదో జాతర పెట్టి చేస్తున్నది ఏమీ లేదు. అందుకు మీరు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. 8 సంవత్సరాలు మేం మిమ్మల్ని మోసం చేశాం, ఇపుడే మాకు గుర్తు వచ్చింది, మరలా ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఓడిపోతామని ఇపుడైనా ఉద్యోగాలు ఇస్తామని మీరు చెప్పాలి. మీరు ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఆ రోజు 14,75,454 ప్రభుత్వోద్యోగులు ఉంటే ప్రస్తుతం 12,77,377కు పడిపోయిందంటే అప్పటి నుంచి మీరు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయలేదు. ఉద్యోగాల గురించి మీరు మాట్లాడడం ఏమిటి?

ప్రైవేట్ ఉద్యోగాల గురించి కూడా చెబుతున్నారు. రాజీవ్ యువకిరణాలు ఏమిటి? రాజీవ్ యువకిరణాలు మీటింగ్ జిల్లాలో పెట్టాం. వారొకటే అడిగారు. యువతరంగాలు పెడితే వారు మూడు నెలలు శిక్షణ ఇచ్చి వారిని మద్రాసు నగరానికి కూలి పనికి తీసుకెళ్లారు. పది, పదిహేను వేల రూపాయలు ఒక్కొక్కరికి శిక్షణ కోసం వెచ్చించి వారిని మద్రాసు నగరానికి కూలిపనికి తీసుకెళతారా! ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పించినా సరిపోతుంది కానీ అది కూడా కల్పించకుండా తమిళనాడు రాష్ట్రానికి కూలి పనికి పంపించారు.

మ.1.50

ప్రైవేట్ సెక్టార్‌లో మీరు ఇచ్చిన ఉద్యోగాలు మీ లెక్కల ప్రకారం 7,82,457 అది మీరిచ్చిందే. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. రెండు సంవత్సరాల్లో 15 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటున్నారు. ఎట్లా ఇస్తారు? నాకు కూడా అదెలా సాధ్యం అనిపించింది. అదేదో 'నాక్' అని కొత్త పదం విన్నాను. కానీ నేను పెట్టిన

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్‌ని 'నాక్' అంటున్నారు. అంటే నేను మరిచి పోయాననుకున్నారు. నాకేదో 'నాక్' ఉంది, నాకు తెలివి ఎక్కువ ఉంది, నేనోదో ఉద్యోగాలిస్తాను అంటే నేను కూడా నమ్మాను. నాకు ఆశ్చర్యమేసింది. మా నర్సింహులు గారన్నారు, మీరేమీ మాట్లాడవద్దు, ముఖ్యమంత్రి గారి దగ్గర మంత్రదండం ఏదో ఉంది, 15 లక్షల ఉద్యోగాలిస్తారని అంటే మనం మోసపోతున్నాం, అవన్నీ సాధ్యం కాదని అంటే తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన నాకు అనుమానం వచ్చింది. ప్రైవేట్ సెక్టార్లలో మనం ఉద్యోగాలివ్వం. అది ఫండమెంటల్ రైట్. ముఖ్యమంత్రి గారు గుర్తు పెట్టుకోవాలి. కె.సి.రెడ్డి గారిని అధ్యక్షుడిగా పెట్టారు. ఆయన విద్యా శాఖలో కూడా పనిచేసినట్లున్నారు. మొత్తం జిల్లాలో ఉండే ట్రైనీలకిచ్చే డబ్బులన్నీ, PMRY కిచ్చే ఆ డబ్బులన్నీ తీసుకు వచ్చారు, DRDA డబ్బులన్నీ ఇక్కడకు తీసుకు వచ్చారు. సెంట్రలైజ్ చేశారు.

అధ్యక్షా, ఇక్కడ ఒక్కటే కామన్ సెన్స్ పాయింటు. మీరు ఒక ఇండస్ట్రీ పెడతారు. ప్రభుత్వం ఎవర్నన్నా పంపిస్తే మీరు తీసుకుంటారా? ఇది కామన్‌సెన్స్ పాయింటు. ఆ మాత్రం ఆలోచించకుండా మంగలి షాపుకు, బట్టల షాపుకి, కిళ్లీ షాపులకి, హోటళ్లకి వెళ్లి ఎక్కడెక్కడ ఉద్యోగాలిస్తున్నారో లెక్కలు చెప్పమని అడిగి లెక్కలు చెప్పే పరిస్థితికి వచ్చారు. మీరు ఉద్యోగాలిచ్చారని గొప్పలు చెప్పుకుంటున్నారు. దానికంటే ముందు నేనొక విషయం చెబుతాను. ఈరోజు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ పెట్టి అక్కడ అన్నీ స్కిల్స్‌కి కార్పెంటర్ గానీ, మేసన్ గానీ, ప్లంబర్ గానీ అందరికీ ట్రైనింగ్ ఇచ్చి స్కిల్స్ అప్‌గ్రేడ్ చేయాలనే ఉద్దేశంతో అలాంటి సిమిలర్ స్కూళ్లన్నీ ప్రపంచంలో ఎక్కడున్నాయో నెట్‌వర్క్ చేసి టెక్నాలజీస్ అన్ని ఇంటిగ్రేట్ చేసి స్కిల్స్ అన్ని ప్రమోట్ చేసాం. ఆరోజు మా ఉద్దేశం ఒక్కటే. కన్‌స్ట్రక్షన్స్‌లో మనం ముందున్నాం కాబట్టి ఈ కన్‌స్ట్రక్షన్స్‌ని అడ్వాంటేజీగా తీసుకుని స్కిల్డ్ లేబర్‌ని కూడా ప్రమోట్ చేస్తే బ్రహ్మాండంగా ఎక్కడకు పోయినా ఉద్యోగాలొస్తాయని మనం వెళ్లాం. అందుకనే ప్రక్కనే ఎగ్జిబిషన్ సెంటర్ పెట్టాం. అదే ఎగ్జిబిషన్ సెంటర్‌లో మీరు ఈరోజు పెళ్లిళ్లు చేస్తున్నారు. హైటెక్ కన్వెన్షన్ సెంటర్, హైటెక్ సిటీ వాటిల్లో మీరు పెళ్లిళ్లు చేసే పరిస్థితికి వచ్చారు. ఆరోజు రెగ్యులర్‌గా కన్వెన్షన్ జరగాలనే ఉద్దేశంతో అక్కడ పెట్టాం. జైరాం రమేష్ గారు ఒక లెటరు రాశారు. ఇండియాలో ఎక్కడా ఇలాంటి ఫెసిలిటీ లేదు, 173 దేశాలవారు వచ్చి హైదరాబాద్‌లో మంచి ఫెసిలిటీ ఉంది కాబట్టి ఇక్కడ కన్వెన్షన్ పెడతామన్నారు. అది కూడా తెలుగుదేశం పార్టీ పెట్టింది.

ఈరోజు కామన్ వెల్త్ గేమ్స్‌ను చూస్తే మొత్తం అవినీతే. అదే నేషనల్ గేమ్స్‌ను హైదరాబాద్‌లో భారతదేశంలోనే ఒక గొప్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేసిన ఘనత తెలుగు దేశం పార్టీది. కామన్‌వెల్త్ గేమ్స్ కంటే ముందు ఆఫ్రో ఏషియన్ గేమ్స్ వచ్చాయి, వరల్డ్ మిలిటరీ గేమ్స్ వచ్చాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ కూడా గేమ్స్ ఆడుకునే పని లేకుండా చాలా దారుణంగా వీళ్ల కన్వెన్షన్ అక్కడ పెట్టుకునే పరిస్థితికి వచ్చారు. రెండవ విషయం ఈరోజు అన్నీ స్టేడియంలలో బార్లు పెట్టే పరిస్థితికి

వచ్చారు. పెళ్లిళ్లు పెట్టి బార్లు పెట్టే పరిస్థితికి వచ్చారు. ఉద్యోగాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే నాటికి 1990 సంవత్సరం నాటికి 17,30,652 అయితే 2004 కి 20,11,645 కి ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో పెంచాం. అంటే మూడు లక్షల ఉద్యోగాలను మేము పెంచాం. మీరు వచ్చిన తరువాత 2003 లో 21,00,789 నుంచి 20,59,828 కి మీరిచ్చిన లెక్కల ప్రకారం తగ్గిపోయింది తప్ప మీరు సాధించింది ఏమీ లేదు. ఉండే ఉద్యోగాలను కూడా ఊడగొట్టారు. అదీ మీ ఘనత. ఎనిమిది సంవత్సరాల్లో మీ పరిపాలన చూస్తే ఈ రాష్ట్రంలో యువతకు ఒక శాపంగా మారింది. ఈ ముఖ్యమంత్రి గారు చెప్పిన దాంట్లో వాస్తవం లేదని ప్రధాన మంత్రి గారికి కూడా అనుమానం వచ్చింది. ఆయన కూడా ఎగ్గొట్టారు. వాళ్ల మంత్రులకు కూడా అనుమానం వచ్చింది. కడకు వాళ్ల ఎంఎల్ఏలకు కూడా అనుమానం వచ్చింది. డిసెంబరుకే లక్ష మందికి ఉద్యోగాలిస్తామన్నారు. ఆ లక్ష మంది పేర్లు చెప్పండి. ఏ హోటల్లో ఇచ్చారో, ఏ బట్టల షాపులో ఇచ్చారో, ఎక్కడ కూలీ పని చేయిస్తున్నారో ఆ పేర్లు చెప్పండి. వాస్తవాలు బయటకు వస్తాయి. అవగాహన లేకుండా చేయడమనేది చాలా దారుణం.

ఈరోజు అందరూ రోడ్డున ఉన్నారు. ఒక ప్రక్కన మీరు ఉద్యోగాల కోసం జాతర చేస్తున్నారు. మేము తొమ్మిది సంవత్సరాల్లో డిఎస్సీ నిర్వహించాం. ఒక్క పైసా కూడా అవినీతి జరగకుండా డిఎస్సీ కండక్ట్ చేసాం. ఇప్పుడు 'టెట్' ఎగ్జామ్ పెడుతున్నారు. వాళ్లు బి.ఇడి. పాస్ అయ్యారు, బి.ఏ. పాస్ అయ్యారు. మళ్లీ మీరు టెట్ ఎగ్జామ్ పెడుతున్నారు.

శ్రీ కె.పార్థసారథి (మాధ్యమిక విద్యాశాఖా మంత్రి) (మైకు లేకుండా) ః మీరు డిఎస్సీ ద్వారా ఎంత మందికి ఉద్యోగాలిచ్చారు?

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మేము 1,68,000 ఉద్యోగాలిచ్చాం. అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. 9 సంవత్సరాల్లో 1,68,000 ఉద్యోగాలిచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీది. వీళ్లు ఇప్పుడు టెట్ ఎగ్జామ్ పెడుతున్నారు. ఆ టెట్ ఎందుకని నేను అడుగుతున్నాను. వాళ్లు బి.ఇడి. చదువుకుని వచ్చారు కాబట్టి ఆ క్వాలిఫికేషన్ మీద ఎగ్జామ్ పెట్టండి. అంతే గానీ మళ్లీ కొత్త పరీక్షలు పెట్టి వాళ్లను బాధ పెట్టడం కరెక్ట్ కాదు. బి.ఇడి. చదువుకుంటే ఎస్జీటీ పోస్టు కూడా ఇచ్చే పరిస్థితిలో లేరు. ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. క్వాలిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలివ్వాలి తప్ప ఇష్టానుసారం చేయడం కరెక్ట్ కాదు. డిగ్రీ కాలేజీల్లో జూనియర్ లెక్చరర్లు, పది వేల రూపాయలకో, పన్నెండు వేల రూపాయలకో పార్ట్ టైముగా కాంట్రాక్ట్‌లో పని చేస్తున్నారు. వాళ్లను పర్మినెంట్ చేయమనండి. అట్లా కాకుండా కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి 'స్లెట్' అనే మరొక ఎగ్జామ్ పెడుతున్నారు. 12 సంవత్సరాల తరువాత ఇప్పుడు వాళ్లకు చెప్పకుండా మరలా పరీక్షలు పెట్టే పరిస్థితికి వచ్చారు.

ఐకెపి ఉద్యోగులు రోడ్డు మీదున్నారు. జూనియర్ డాక్టర్లు రోడ్డు మీదున్నారు. ఈరోజు మొత్తం రాష్ట్రంలో ఎక్కడ చూసినా చాలా బాధలతో యువత రోడ్డెక్కారు. వాళ్లను రోడ్డెక్కించిన ఘనత కూడా మీదే. అలాంటి యువతను ఆదుకోవడానికి కన్‌స్ట్రక్టివ్‌గా ఒక ప్రోగ్రామ్ పెట్టండి. ఆరోజు మేము CMEY పెట్టాం. మా సొంత పేరు పెట్టుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు రాజీవ్ యువ కిరణాలని పేరు పెట్టారు. ఆ పేరు వల్ల ఏమీ ఉపయోగం లేదు. CMEY అని పేరు పెడితే మీరు పేర్లెన్నో మార్చారు. ఒక్కరికి కూడా 8, 9 ఏళ్ల నుంచి ఉద్యోగాలివ్వ లేదు. మీ లెక్కల్లో చూస్తేనే అర్థమవతుంది. యువతకు క్షమాపణ చెప్పండి. చేసే కార్యక్రమం ఒక పద్ధతి ప్రకారం చేయండి. యువత మిమ్మల్ని అప్రిషియేట్ చేస్తారు. ఖాళీలను భర్తీ చేయండి. ట్రాన్స్‌పరెంట్‌గా చేయండి. నిన్న శ్రీకాకుళం జిల్లాలో వీఆర్ఓ పరీక్ష సెంటర్‌ని ఒక మంత్రి గారి కొడుక్కి రిసెప్షన్ పెట్టుకోవడానికి ఆ సెంటర్‌ను మార్చేసారు. మార్చిన సెంటర్ దగ్గరకి వెళ్లాలంటే 170 కిలోమీటర్లు వెళ్లాలి. 170 కిలో మీటర్లు ట్రైన్‌లో వెళ్లాలని ఒకాయన తన కూతుర్ని స్కూటర్‌లో ఎక్కించుకుని వెళితే ట్రైన్ వెళ్లిపోతే అక్కడ నుంచి రోడ్డు మీద బయలు దేరాడు. He met with an accident. ఆయన చనిపోయారు. కూతురికి కాళ్లు విరిగిపోయి హాస్పిటల్లో ఉంది. ఏమిటి అధ్యక్షా ఇది? ఇది అధికార దుర్వినియోగం కాదా? ఇలాంటి వ్యక్తులు అధికారంలో ఉండటానికి అర్హత ఉందా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మీకు అధికారం ఉందని మీరు మీ కుమారుడి రిసెప్షన్ విలాస వంతంగా చేసుకోవాలని మీ ఇష్ట ప్రకారం మీరు చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకునే పరిస్థితికి వచ్చారు. నేను పేరు చెప్పలేదు. పేరు చెప్పాలంటే చాలా చెప్పాలి కాబట్టి నేను మళ్లీ మాట్లాడతాను. చాలా ఉన్నాయి. ఒకవేళ మంత్రి గారే చెబితే ఆయన్ని గురించి అన్నీ చెబుతాను. దానికి సమాధానం చెప్పమనండి. I am very clear.

మ.2.00

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి) ః అధ్యక్షా.. చంద్రబాబు నాయుడు గారు.. ఒక విషయాన్ని నిజంగా జరిగితే ఎత్తి చూపడంలో తప్పు లేదు. అధికార దుర్వినియోగం జరిగితే ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా వారు తప్పనిసరిగా స్పందించాలి. కానీ, ఇలాంటి విషయాలు మాట్లాడేటప్పుడు... కొంతమంది, వీధినపోయే వాళ్లు విషయాలు తెలియకుండా మాట్లాడతారు. కనీసం నేననుకున్నాను. ఈ సభలో చూస్తున్నాను. ఆయనేం మాట్లాడుతున్నారు, ఎందుకు మాట్లాడుతున్నారు, విషయం తెలుసుకుని వుంటాడనుకున్నాను. ఇప్పుడు ఆయన ఉద్దేశించి అన్నది నా కొడుకు రిసెప్షన్ గురించి. ఆయన చెప్పిందేమిటి? ఒక పరీక్షా కేంద్రాన్ని మార్చారని చెప్పారు. కానీ మీరు విషయం తెలుసుకోలేదు. నా కొడుకు వివాహం నవంబర్‌లో ఫిక్స్ అయితే, నవంబర్‌లోనే ఆ గ్రౌండ్‌ని మా అబ్బాయి రిసెప్షన్‌కి ఫిబ్రవరి 19 వ తేదీకి కావాలని ఒక దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. వినండి.. దయచేసి వినండి. ఆ విధంగా దరఖాస్తు పెడితే అది కన్సర్న్‌డ్ ప్రిన్సిపల్, కమీషనర్‌కు పంపించారు. కమీషనర్

గారు పర్మిషనిస్తే యూజర్ చార్జెస్ కట్టాము. ఎందుకంటే నేను సర్వసాధారణంగా ఫ్రంట్‌లైన్ క్రిటిసైజ్ చేసే వ్యక్తిని. ఎప్పుడూ లా అబైడింగ్‌గా వుంటాను తప్ప ఎటువంటి దానికి స్కోప్ ఇవ్వను. కావాలంటే మీరు వెరిఫై చేసుకోండి. కమీషనర్ గారు పర్మిషనిచ్చిన తరువాత యూజర్ చార్జెస్ కట్టి మేము రిసెప్షన్ జరుపుకున్నాం.

అయితే విఆర్ఓ ఎగ్జామినేషన్ 19న ఫిక్స్ చేశారు. అది జనవరి ఎండింగ్‌లో ఎప్పుడో ఫిక్స్ చేసారు. ఎగ్జామ్ సెంటర్ క్యాన్సిల్ చేసారని అంటున్నారు. అసలు సెంటర్‌నే నోటిఫై చేయకుండా క్యాన్సిలేషన్ ఎక్కడయ్యింది మీరు చూసుకోండి. ఆ సెంటర్‌ని ఎగ్జామినేషన్ సెంటర్‌గా నోటిఫై చేశారా? కనీసం మెయిన్ అపోజిషన్ లీడర్‌గా మాట్లాడేటప్పుడైనా బాధ్యతాయుతంగా వుండాలి. ఎవరో నారాయణ లాంటి వారు పత్రికల్లో కవరేజ్‌కి కక్కుర్తిపడి ఒక ఐటెం కావాలని మాట్లాడే వాళ్లు మాట్లాడొచ్చు. కనీసం మీరు మాట్లాడొచ్చా. తరువాత ఎగ్జామినేషన్స్‌ను ఒక యూనివర్సిటీ కండక్ట్ చేసింది. రెవిన్యూ డిపార్టుమెంటు రిక్రూట్‌మెంట్‌ను పారదర్శకంగా చేయాలని ఒక యూనివర్సిటీకి అప్పజెప్పి, వారందరికీ సెంటర్స్ ఎలాట్ చేస్తారు. ఎగ్జామినేషన్స్‌కి అటెండ్ అవుతున్న నిరుద్యోగులైన పిల్లలకు ఏ ప్రాతిపదికన సెంటర్స్ కేటాయించారండీ? జంబ్లింగ్ పద్ధతిలో వేశారు. ప్రతి జిల్లాలో.. అంటే ఇక్కడే హైదరాబాదులో వుండే వ్యక్తికి కూడా ఘట్‌కేసర్ దగ్గరో, తాండూరు దగ్గరో ఎక్కడో వేశారు. అలాగే ఆ ప్రాంతంలో వుండే విద్యార్థులకు కూడా ఒకరికి ఇచ్ఛాపురంలో పడింది, ఇచ్ఛాపురం విద్యార్థికి రణస్థలంలో పడింది. యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. యాక్సిడెంట్లు జరిగితే, యాక్సిడెంట్‌కూ, నాకూ ఏమిటి సంబంధం? కానీ నేనంటాను ఆ కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోవడం విచారకరం. ప్రతి రోజూ ఆంధ్రప్రదేశ్ రోడ్ల మీద యాక్సిడెంట్ల ద్వారా చనిపోతున్న వారి సంఖ్య సరాసరిన గతేడాది 38 వుంది. పెరిగినటువంటి వాహనాల సంఖ్యవల్ల ఈ సంవత్సరం అదింకా పెరిగి వుంటుంది. అది నాకు ఆపాదించి నన్ను చెడ్డవాడిగా చూపాలన్న ప్రయత్నం చాలా స్వల్పమైంది. ఇలాంటి దానితో వ్యక్తులను మీరు డీమోరలైజ్ చేయడమనేది కరెక్టు కాదు. ఇలాంటి పదవులను ఎంచుకోవద్దని కోరుతున్నాను.

ఇదే కాదు, చాలా విషయాల్లో మిమ్మల్ని చూస్తున్నాను. పేపర్లో ఒక వార్త వ్రాయిస్తారు. మీకు అనుకూలమైన ఒక గెజిట్ వుంది. అందులో ఆ వార్త వ్రాయిస్తారు, ఆ వార్త గురించి చెబుతారు. చెప్పేటప్పుడు కొద్దిగా ఎంక్వైరీ చేయించాలి. ఇవన్నీ రికార్డెడ్ ఎవిడెన్స్ కదా? కమీషనరు ఇచ్చినటువంటి పర్మిషన్. ఇది ఇచ్చింది ఎప్పుడు? నవంబర్‌లో తీసుకున్నటువంటి పర్మిషన్ ఇది. ఎగ్జామినేషన్ ఎప్పుడు జరిగింది? ఎగ్జామినేషన్ సెంటర్స్ ప్రకటించారా? ఎగ్జామినేషన్ సెంటర్ ప్రకటిస్తేనే కదా క్యాన్సిలేషన్‌కు సంబంధించిన విషయం వచ్చేది. దయచేసి నేనేమంటున్నానంటే ఈ సందర్భమే కాదు. ఎప్పుడైనా, కనీసం అపోజిషన్ లీడర్ మాట్లాడేటప్పుడైనా కొన్ని వాస్తవాలతో మాట్లాడుతుండాలి. వ్యక్తులను డ్యామేజ్ చేయడానికి ఇది పద్ధతి కాదు. అలాగైతే నేనింకా మాట్లాడగలను. నాతో ఇతర విషయాలు మాట్లాడండని

మీరంటున్నారు. కావాలంటే మీరు, మనందరం ఒక డయాస్ మీదకి వెళదాం పదండి. అన్నీ మాట్లాడదాం..

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

ఓఎస్.. అది కూడా చూద్దాం. ఏసీబీనే కాదు. నాకంటే షాపులు పాడిన మీ ఎర్రంనాయుడి తమ్ముడిని అడగవయ్యా. మీ షాపులు పాడిన అప్పల సూర్యనారాయణ తమ్ముడిని అడగవయ్యా. నువ్వు కాదు మీ చంద్రబాబు నాయుడు గారిని రమ్మనవయ్యా. నాతోనా మాట్లాడేది. నువ్వు కాదు, మీరందరూ కలిసి శ్రీకాకుళం రండి. నాతోనా మీరు మాట్లాడేది. నేను ఓపెన్ డయాస్‌కు పిలుస్తున్నాను. ఇక్కడ కాదు. శ్రీకాకుళంలో పెడదాం రమ్మంటున్నాను.

(తెలుగుదేశం సభ్యులచే తిరిగి అంతరాయం)

రమ్మను.. రమ్మను.. ఇప్పుడు మాట్లాడినట్టే కనీసం ఎగ్జామినేషన్ సెంటర్ ప్రకటించారో, లేదోనని తెలుసుకునే అవకాశం మీకు లేదు. పేపర్ చూసి, కొంతకాలంగా మీ గెజిట్ చూసి మాట్లాడటం నేర్చుకున్నారు. అదే మీరిప్పుడు మాట్లాడుతున్నారు. మీరే కాంట్రడిక్టరీ మాటలు మాట్లాడుతున్నారు. ఇదే హౌస్‌లో మీరు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అనేక విషయాలు చెప్పారు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం అసాధ్యం, ఇకముందు అలా జరగదు, ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ ఎంకరేజ్ చేయాలని ఎన్నిసార్లు మీరు హితవు చెప్పారు. ఇప్పుడేమో యువ కిరణాల గురించి చాలా సంతోషంగా క్రిటిసైజ్ చేస్తున్నారు. ఏమిటీ కాంట్రడిక్షన్! ఇటువైపు కూర్చుంటే ఒక పద్ధతి, అటువైపు కూర్చుంటే మరొక పద్ధతి. ఇది కరెక్టు కాదండీ. ఎప్పుడైనా ఒక పార్టీకి ఒక స్టాండ్ వుండాలి. ఇవాళ ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయకపోతే  ఈ దేశంలో వుండే యువతకి మార్గం లేదు. ఎప్పుడైనా స్కిల్ డెవలప్‌మెంట్ అనేది ఒక మార్గం. ఈ రాష్ట్రంలో అవసరమైన బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు గాని, ఇతర పారిశ్రామికవేత్తలకు గాని కావాల్సినటువంటి ఎంప్లాయ్‌మెంట్ పొటెన్షియాలిటీ వున్నటువంటి ఇండస్ట్రీస్‌కు అన్నింటికీ అవసరమైన వ్యక్తులలో స్కిల్ డెవలప్ చేసి వారికి అందించడం స్ట్రాటజీ. దాన్ని మీరు హేళన చేస్తున్నారు. హేళన చేసినంత మాత్రాన ఈ రాష్ట్రంలో వున్న యువకులు మీ మాటల వెనకున్న రాజకీయ దురుద్దేశాలు వారికి అర్థం కావని మేము అనుకోవడం లేదు. డెఫినెట్‌గా అర్థమౌతాయి.

ఈ రాష్ట్రంలో వున్న యువకులు చాలా సంతోషంగా వున్నారు. ఒక ఎఫర్ట్ చేస్తోందీ ప్రభుత్వం. ఇంతవరకు లేనటువంటి ఎఫర్ట్ లక్షలాది మందికి ఎంప్లాయ్‌మెంట్ కల్పించాలన్న లక్ష్యం మీద యువకులు చాలా సంతోషంగా వున్నారు. దాన్ని మీరు నీరు గార్చి చాలా చులకనగా మాట్లాడుతున్నారు. ఇది కరెక్టు

కాదని మనవి చేస్తున్నాను. మీరు ముఖ్యమంత్రిగా వుంటే ఇలా మాట్లాడతారు. ఇటువైపు కూర్చుంటే అది క్రిటిసైజ్ చేస్తారు. ఈ ద్వంద్వ వైఖరి అందరికీ అర్థమౌతుంది. దయచేసి ఇప్పటికైనా మీరు తెలుసుకోవాలని కోరుతున్నాను. కాబట్టి కాలేజీకి పర్మిషన్ ఇచ్చిందా, లేదా? ఎగ్జామినేషన్ సెంటరుగా ప్రకటించి క్యాన్సిల్ చేశారా, లేదా? జంబ్లింగ్ పద్ధతిలో పరీక్ష వ్రాసే విద్యార్థులకు సెంటర్లు వేస్తారా, లేదా అన్న విషయాలను తెలుసుకుని మాట్లాడమని మనవి చేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా వుండి ఇవన్నీ నాకు ఆపాదించినందుకు మీరు నాకు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను, తప్పని మనవి చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా.. ఒక గంట గట్టిగా మాట్లాడినంత మాత్రాన తప్పును ఒప్పుగా మార్చలేరు. రాష్ట్ర ప్రజానీకానికి అర్థం కావాలి. అది ఒక పబ్లిక్ ప్లేస్. ఒక పెద్ద కాలేజీ సెంటర్. శ్రీకాకుళంలో సెంటర్‌లో వుంది. మామూలుగా ఎప్పుడు ఇలాంటి పరీక్షలు పెట్టినా అక్కడే పెడతారు. ఈ రోజు ఈ మంత్రి గారు కొడుకు రిసెప్షన్ కోసం ముందు బుక్ చేసుకున్నాడా, లేక తరువాత కావాలని మంత్రి హోదాతో రికార్డు ట్యాంపర్ చేశాడా అన్నది వేరే. నేను అడుగుతున్నాను. It is not a Kalyana Mandapam. ఇది పబ్లిక్ ప్లేస్. ఈయన కావాలంటే రిసెప్షన్ ఆయనింట్లో పెట్టుకోవచ్చు, కళ్యాణ మండపంలో పెట్టుకోవచ్చు. ఒకసారి రాష్ట్రం మొత్తం నోటిఫికేషన్ వచ్చిన తరువాత ఒకవేళ అవసరమైతే పబ్లిక్ ఇంట్రస్ట్ కోసం పర్సనల్ ఇంట్రస్ట్ ఈ మంత్రి గారు ఎందుకు వదులుకోలేదు? ఈయన ప్రజాప్రతినిధా? Straight question. దాన్ని సమర్థించుకోవడంలో ఏ మాత్రమైనా న్యాయముందా అని మిమ్మల్ని అడుగుతున్నాను. Speaker Garu... I am not yielding. ఆయన విషయాలు చాలా వున్నాయి. ఇదే సెషన్‌లో ఆయన విషయాలు కూడా తీసుకొస్తాం. అప్పుడు చర్చించుకుందాం. ఎవరు నీతిమంతులో, ఎవరు అధికార దుర్వినియోగం చేశారో నేను ఎస్టాబ్లిష్ చేస్తాను అప్పుడు మాట్లాడుకుందాం. ఎవరు తప్పుడు పనులు చేస్తున్నారో అప్పుడు డిస్కస్ చేద్దాం. నోరుందని మాట్లాడితే కరెక్టు కాదు. ఏదైనాసరే ఒక పద్దతి వుండాలి, బాధ్యత వుండాలి. బాధ్యత లేకుండా ప్రవర్తించడం కరెక్టు కాదు. Don't give అధ్యక్షా....

(ఈ సందర్భంలో తెలుగుదేశంరియు భవనాల శాఖామాత్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు తిరిగి తమ స్థానం వద్ద నిలబడి తనకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని గౌరవ ఉప సభాపతి గారిని కోరుతుండగా, లీడర్ ఆఫ్ ది హౌస్ శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడేందుకు తమ స్థానం వద్ద నిలబడ్డారు)

MR.DEPUTY SPEAKER: He is concluding.. Leader of the House.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డిః ఒక్క నిమిషం. I am just trying to put some light....

(ఈ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు కొందరు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

మ.2.10

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డిః అధ్యక్షా, మన సహచర సభ్యుని గృహంలో ఒక వివాహం జరిగితే, దాన్ని కూడా కాంట్రవర్శి చేసి మాట్లాడటం చాలా శోచనీయం. నీచం.. నీచమైన పని. మనందరం కూడా ఎక్కడైనా కామన్ ప్లేస్ ఉంటే.. వారికి చెల్లించాల్సిన ఫీజును చెలానా రూపంలో చెల్లించి, అది నిజాం కాలేజీలోనో లేకపోతే మరో చోటో, గ్రామాల్లోనైతే పాఠశాలల్లో కామన్‌గా ఉండే స్థలాన్ని వివాహల సందర్భంలో ఉపయోగించుకుంటారు. శ్రీకాకుళం జిల్లాలో 99 సెంటర్లు ఉన్నాయి. ఈ కాలేజీని ...

(అంతరాయం)

ఒకరి ఇంట్లో జరిగిన పెళ్లిని కూడా కాంట్రవర్శి చేసే నీచమైన పనిని చేయొద్దని నేను కోరుతున్నాను. మనమందరం కూడా కొలిగ్స్‌గా ఉన్నాము. ఇంగ్లీషు ఛానల్ వారికి తెలియక వాళ్లు చేసి ఉండొచ్చు. కానీ ఇక్కడ తెలిసి కూడా.. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే 99 సెంటర్లు ఉన్నాయి. అసలు ఈ సెంటన్‌ని వారు ఎగ్జామినేషన్ కోసం ప్రపోజ్ చేయలేదు. Please don't make controversy out of nothing. వారి కుటుంబంలో శుభకార్యం జరిగినప్పుడు, ఇటువంటి కాంట్రవర్శి చేయడం చాలా శోచనీయం. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ముఖ్యమంత్రి గారు మంత్రి గారి ఇంట్లో పెళ్లి కోసం చాలా బాధ పడ్డారు, సంతోషం. నేను కూడా శుభకార్యం గనుక అభినందిస్తున్నాను. నేను కూడా ఆ నూతన దంపతుల్ని అభినందిస్తున్నాను. కంగ్రాట్యులేషన్స్. ఒకరి పెళ్లి ఇంకొకరి చావుకి కారణం కాకూడదు. అది ముఖ్యం అధ్యక్ష. కనీసం ముఖ్యమంత్రి గారు ఒక్క మాట మాట్లాడలేదు. ఒక ఆయన ప్రమాదంలో చనిపోయాడు. చనిపోయిన తర్వాత ఆయన బిడ్డ దిక్కులేని బిడ్డ అయ్యింది. ఆ అమ్మాయికి కాళ్లు విరిగాయి. ఆసుపత్రిలో ఉంది. ప్రజాప్రయోజనాలు ముఖ్యమా? వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమా? అని అడిగాను. ముఖ్యమంత్రి లేక మంత్రే ముందుకొచ్చి, కాదు ఇక్కడ ఎగ్జామ్స్ వచ్చాయి గనుక మా మ్యారేజ్ రిసెప్షన్ ప్రక్కన ఎక్కడో పెట్టుకుంటాను, మీరు ఇక్కడ పెట్టుకోండని చెప్పాల్సిన బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి, అందులో స్థానిక ఎమ్మెల్యే, ఈ మాదిరిగా చేయడం శోచనీయం. ఆ విషయం ప్రజలు నిర్ణయిస్తారు. మీరేదో ఖండిస్తే అయిపోదు. నేను ఇంకా

తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు. చనిపోయిన వ్యక్తి పట్ల కనికరం లేకుండా ప్రవర్తించారు. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నా, గర్హిస్తున్న.

(అంతరాయం)

I am not yielding. రిప్లై చెప్పుకోండి, అప్పుడు అన్నీ చెప్పండి. అదేమాదిరిగా, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. వీళ్ల కారణంగా.. ఒక మంత్రి ఇంట్లో రిసెప్షన్ కారణంగా చనిపోయిన వ్యక్తికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆ అమ్మాయికి ఉద్యోగం ఇవ్వాలని, ముఖ్యమంత్రి గారిని డిమాండు చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః చంద్రబాబు నాయుడు గారూ.. మంత్రి గారి నుండి సమాధానాన్ని కోరుతున్నారా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః ఇప్పుడు కాదు చివరిలో చెప్పుకోమనండి. చెప్పారు, ఒకసారి ఈల్డ్ అయ్యాం. మరోసారి ఈల్డ్ కాము. ఆయన పర్శనల్‌గా చెప్పారు, నేను చెప్పాను. I am not yielding.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు అడిగారు కదా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః నేను అడగలేదు. నేను ప్రజలకు చెప్పాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు అడిగారు కదా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః నేను అడగలేదండి, నేను చెప్పడమేమిటీ? నేను అడగలేదు. మీ డ్యూటీ మీరు చేయండి అధ్యక్ష చాలు. నేను అడగలేదు. I am not yielding. నేను ప్రజలకు వదిలిపెట్టాను.

(అంతరాయం)

ఈ రోజు ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి వచ్చింది. పౌష్టికాహార లోపంతో బాధపడే అయిదేళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లల సంఖ్య దేశం మొత్తంలో 42 శాతముంటే మన రాష్ట్రంలో 45.6 శాతం ఉండే పరిస్థితి వచ్చింది. అదేమాదిరిగా రాష్ట్రంలో పుట్టిన ఆరు రోజుల లోపలే చనిపోతున్న పురిటి శిశువుల శాతం ప్రతి వెయ్యి మందికి 47.3 శాతంగా ఉంది. మరో ప్రక్క మూడేళ్ల లోపల వయస్సు

ఉన్న చిన్నారులు 79 శాతం రక్త హీనతతో బాధ పడుతున్నారు. కేరళలో ప్రసూతి మరణాల సంఖ్య 10.8 శాతం ఉంటే మన రాష్ట్రంలో 22 శాతం ఉంది.

రెండవది, రూపాయికి కిలో బియ్యం పథకం క్రింద ముఖ్యమంత్రి గారు బియ్యానికి ఎంత ఖర్చు పెడుతున్నారో, పబ్లిసిటీకి అంత ఖర్చు పెడుతున్నారు. ఎక్కడ చూసినా హోర్డింగులు పెట్టుకొని పెద్ద యెత్తున ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. నేను అడుగుతున్నాను.. నిత్యావసర వస్తువుల ధరల సంగతేమిటి? నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామన్నారు తగ్గించలేకపోయారని ఈ రోజు ప్రతి ఒక్క ఆడపడుచు అడుగుతోంది. ధరలు మూడు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. పేద కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇచ్చే షుగర్ కోటా తగ్గించారు. కిరసనాయులు కోటా తగ్గించారు. గ్యాసు ఇవ్వడం లేదు. గ్యాస్ ధరలు ఇంతకు ముందే పెంచారు, రేపో ఎల్లుండో మరలా పెంచబోతున్నారు. ఇవన్నీ కూడా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. పేద వాళ్లకు అనేక ఇబ్బందుల్ని కలిగిస్తున్నారు. వారికి నెలకు షుగర్, అర్థ కేజీ ఇస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సమయం బాగా మించిపోతుంది. Please conclude.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇంటరప్షన్స్ ఆ విధంగా ఉన్నాయి అధ్యక్షా . వాళ్లు ఇంటరప్షన్ చేయకపోతే వీలైనంత తొందరలో పూర్తి చేస్తాను.

ఈ రోజు నిత్యావసర వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెరగడం, రైతు బజార్లు నిర్వీర్యమైపోవడం, పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇంకో ప్రక్క ఎడ్యుకేషన్ గురించి చూస్తే, మీరిచ్చిన ఫిగర్సే ఇవి. కానీ మీరు సక్సెస్‌ఫుల్‌గా మీ బడ్జెట్లో కూడా, బడ్జెట్ మీద గ్రాంట్లు ఇచ్చిన దాంట్లో కనీసం 1991 ఫిగర్ కూడా చెప్పలేదు. 1981లో 30 శాతం లిటరసీ ఉంటే, 1991లో 44 శాతం ఉంది. అదే 2001కి 60 శాతానికి పెరిగింది. 2011కి కేవలం 67 శాతం మాత్రమే పెరిగింది. అంటే 7 శాతం మాత్రమే మీరు పెంచగలిగారు. లిటరసీ, అది కూడా తెలుగుదేశం పార్టీ హయాంలో 2001-04 మధ్యలో జరిగింది తప్ప, విద్యా వ్యవస్థ మొత్తం నిర్వీర్యమయ్యే పరిస్థితి వచ్చింది.

ఇంకో ప్రక్కన ఫీజు రియంబర్స్‌మెంటు కొరకు, రూ.3,500 కోట్లు కావాల్సి ఉంటే, రూ.2,745 కోట్లు మాత్రమే కేటాయించారు. పాత బకాయిలు రూ.2,600 కోట్లు ఉన్నాయి. మిగిలేది రూ.145 కోట్లు. 27.78 లక్షల మంది విద్యార్థులకు ఏ విధంగా మీరు సరిపెడతారు? ఫీజు రియంబర్స్‌మెంటుకు రూ.3,500 కోట్లు కావాలంటే రూ.145 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటే, మిగిలిన వారికి ఏ విధంగా స్కాలర్‌షిప్పులు ఇస్తారో, ఫీజు రియంబర్స్‌మెంటు చేస్తారో మీరు చెప్పాల్సిన అవసరం ఉంది.

మరో ప్రక్కన చూస్తే, తొమ్మిది సంవత్సరాలపాటు మీరు ఉద్యోగాలను ఇవ్వలేదు. ఈ రోజు నోటిఫికేషన్ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 44 ఏళ్లు ఉంటే, దానిని 39 ఏళ్లకు తగ్గించి, ఇప్పుడు రెండేళ్లు పెంచారు. ఒసీలకు 39 సంవత్సరాలంటే దానిని 34 సంవత్సరాలుగా మార్చి మరలా రెండేళ్లు పెంచారు. నేను అడుగుతున్నాను. పాత పద్ధతిని మీరెందుకు తీసేయాలి? వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా పోవడానికి కారణం మీరు కాదా? ఎందుకు వారికి ఉద్యోగాలను ఇవ్వలేకపోయారు? ఆ వయస్సులో ఉండే పిల్లలు ఉద్యోగాలు రాక జీవితాంతం బాధపడే పరిస్థితి వస్తుంది. ఆ పాత విధానాన్నే కంటిన్యూ చేయండి, ఇది కరక్ట్ కాదని చెప్పి, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎవరైతే చదువుకోవాలనుకొంటున్నారో ఆ విద్యార్థులకు మీరు ఫీజు రియంబర్స్‌మెంటు ఇవ్వాలి. దానికి తగిన నిధులు కేటాయించాలి. రూ.3,500 కోట్లు అవసరమవుతాయి. ఆ నిధులను కేటాయించాల్సిందిగా కూడా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. ఇంకో ప్రక్కన, ఆరోగ్య శ్రీ. మేము దానికి సహకరిస్తున్నాము. ఆరోగ్య శ్రీని పెట్టండి. అదేమాదిరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఆరోగ్య శ్రీని పెట్టండి. ఆ రోజు అన్ని అసుపత్రుల్లో తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేశాం.

మ.2.20

తెలుగు దేశం పార్టీ హయంలో అన్ని ఆస్పత్రులలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేసింది. మీరు వాటిని నిర్వీర్యం చేశారు. ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మీరు ఉపయోగించండి. ప్రైవేట్ ఆసుపత్రులపైన మీకు చాలా ప్రేమ ఉన్నది, మంచిదే. కానీ ప్రైవేటు ఆసుపత్రులతో సమానంగా ప్రభుత్వ ఆస్పత్రులను కూడా కనికరించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

డెంగీ వ్యాధి వస్తున్నది. ఇది చాలా ప్రమాదమైనది. దీనిని పట్టించుకునే నాథుడే లేడు. డెంగీ వ్యాధి వస్తే కనీసం రెండు, మూడు లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం చేసే పనుల వల్ల చాలా ఇబ్బందులొచ్చాయనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హౌసింగ్ విషయంలో లెక్కలు రోజురోజుకు మారిపోతున్నాయి. 2011 సంవత్సరం గవర్నర్ గారి ప్రసంగంలో 33.67లక్షల ఇండ్లు కట్టామన్నారు. 2012సంవత్సరం గవర్నర్ గారి ప్రసంగంలో 57

లక్షల ఇండ్లు కట్టామన్నారు. మీరు వెబ్‌సైట్‌లో పెట్టిన పేర్ల ప్రకారం సర్వే చూస్తే 37.44 లక్షలు ఉన్నాయి. అసలు ఏది కరెక్ట్. సమగ్ర సర్వే ప్రకారం 12.88 లక్షల ఇండ్లు బోగస్‌వి అన్నారు. దానిపైన 2.76 లక్షల ఇండ్లకి రికవరీ మొదలు పెడతామన్నారు. మొత్తం రూ.260 కోట్లు ప్రభుత్వానికి రావాలన్నారు కానీ వసూలు చేసింది మాత్రం కేవలం 4కోట్ల రూపాయలు. దీనికి సంబంధించి మీరు ఏ విధంగా సమాధానం చెబుతారు? దీనికి సంబంధించి కృష్ణా జిల్లాలో ఒక మంత్రి ఒక ఆర్డర్ ఇస్తారు. ఇంతకు ముందు ఈ హౌస్‌లో హౌసింగ్‌కు సంబంధించి అనుసరించిన ప్రాక్టీస్ ఏమిటంటే యాభై శాతం ఇండ్లు అపోజిషన్ ఎమ్మెల్యేలకిచ్చి, మిగిలిన యాభై శాతం ఇండ్లను ప్లానింగ్ బోర్డుకు ఇచ్చేవాళ్లం. ఈ రోజు ఆ యాభై శాతం కూడా తీసేసి వంద శాతం ఇండ్లను మీరే ఇచ్చుకునే పరిస్థితికొచ్చారు. ఇదెక్కడి ప్రజాస్వామ్యమండీ? నాకు అర్థం కావడం లేదు. కృష్ణా జిల్లా మంత్రి అయితే సాక్షాత్తూ ఒక ఇ -మెయిల్ పంపించారు. వాళ్ల ఎమ్మెల్యేలుంటే మాత్రం వారికే ఇస్తారట. ఒకవేళ వాళ్ల ఎమ్మెల్యేలు లేకపోతే ఓడిపోయిన వారికి ఇస్తారట. ఓడిపోయిన వారు కూడా లేకపోతే వారికి నచ్చిన జడ్‌పిటిసిలకో, ఎం.పి.టి.సిలకో చివరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకో ఇస్తారట. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా. మీకు కావాలంటే ఇ- మెయిల్ కాపీని ఇస్తాం.

(మంత్రి శ్రీ కె. పార్థ సారథి గారి నుంచి అంతరాయం)

(కొందరు టి.డి.పి కి చెందిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి '' మంత్రి డౌన్ డౌన్'' అనే నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీ లీడర్ మాట్లాడుతున్నారు. వారు మాట్లాడటం మీకు ఇష్టం లేదా చెప్పండి. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మంత్రిగారూ మీరు మాట్లాడండి.

శ్రీ కె. పార్థ సారథిః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ నేను ఇ -మెయిల్ పంపించానని చెప్పారు. నేను ఎక్కడా ఇ-మెయిల్ పంపించలేదు. అది గనుక ప్రూవ్ చేస్తే వారు చెప్పిన దానిని టేకప్ చేయండి. రచ్చబండలో ఏవైతే ఇండ్లు ఇచ్చామో అవి వారి నియోజక వర్గాలకు వెళ్లి వారికే ఇస్తున్నాము. రచ్చబండలో ఎవరైతే ఇళ్ల కోసం అప్లై చేస్తారో వారికే ఇస్తున్నాం తప్ప ఇతరులకు ఇవ్వడం లేదు. నేను ఇ-మెయిల్ ఇచ్చినట్లుగా ప్రూవ్ చెయ్యలేకపోతే వారు ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. నేను గనుక ఇ-మెయిల్ ఇచ్చినట్లుగా ప్రూవ్ చేస్తే దేనికైనా నేను సిద్ధంగా ఉన్నాను. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం కాగితాలు తీసుకొచ్చి పూర్తిగా అసత్యాలు మాట్లాడటం చాలా తప్పు. రచ్చబండలో ఇళ్ల కోసం అప్లై చేసిన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇస్తాం..................

(టి.డి.పి కి చెందిన సభ్యులు పోడియం దగ్గరే నిలబడి '' మంత్రి డౌన్ డౌన్'' అనే నినాదాలు చేయసాగారు)

( శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పోడియం దగ్గర నిలబడి మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారు మాట్లాడకుండా మీరు ఇక్కడికొచ్చి గొడవ చేస్తున్నారు. మీరు దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారూ మీరు ఒక పేపర్ ఇచ్చారు, దానికి వారు సమాధానం చెబుతారు. మీ దగ్గర ఉండే సమాచారమే చంద్రబాబు నాయుడు గారు చెబుతారని నేను భావిస్తున్నాను. వారు మీకంటే బాగా చెప్పగలరు గనుక మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారు చెప్పలేరని మీకేమైనా అపనమ్మకమా? వారు మంత్రి గారి మీద అలిగేషన్ చేశారు గనుక మంత్రిగారు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉన్నది. అట్లాగే వారు చెప్పిన తర్వాత చంద్రబాబునాయుడు గారు చెప్పగలరని నేను అనుకుంటున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (మైకు లేకుండా)ః అధ్యక్షా, మంత్రిగారు మేమిచ్చిన పేపర్ గురించి ఛాలెంజ్ చేస్తున్నారు. దీని గురించి మాకు మాట్లాడే అవకాశం ఇస్తారా లేదా అనేది చెప్పండి.

(టి.డి.పి కి చెందిన సభ్యులు పోడియం దగ్గరే నిలబడి మంత్రి డౌన్ డౌన్ అనే నినాదాలు చేయసాగారు)

మ. 2.30

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వశ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎ.రేవంత్ రెడ్డి, ఎ.ప్రవీణ్ కుమార్ రెడ్డి, పయ్యావుల కేశవ్, చిన్నం రామకోటయ్య, యం. లింగారెడ్డి, పల్లె రఘునాథరెడ్డి, అబ్దుల్ ఘని, బి.కె.పార్థసారధి తదితరులు గౌరవ ఉపసభాపతి పోడియం వద్దకు వెళ్లి, ''సభలో సభ్యుల హక్కులను కాపాడా''లంటూ, నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కల్గించసాగారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు ఆ విషయంపై చెప్పగలరనే నేను అనుకుంటున్నాను. చంద్రబాబు నాయుడు గారు చెప్పలేరని మీకేమైనా అపనమ్మకం ఉందా? చంద్రబాబు నాయుడు గారు చెప్పగలరు. వారు మాట్లాడుతున్నారు. చెప్పనీయండి. వారి అలిగేషన్స్ మంత్రి గారి మీద చెప్పారు కాబట్టి, మంత్రి గారు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. అట్లాగే వారు చెప్పిన తరువాత చంద్రబాబు నాయుడు గారు కూడా చెప్పగలరనే నేను అనుకుంటున్నాను.

(అంతరాయం)

Please resume your seats. ఆ విషయం చంద్రబాబు నాయుడు గారు చెప్పగలరండి? దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీరు చెప్పే కాగితం గురించి చంద్రబాబు నాయుడు గారు చెప్పగలరనే నేను అనుకుంటున్నాను. వారికి ఇవ్వండి కేశవ్ గారు, ఆ విషయం వారు చెబుతారు. దయచేసి కూర్చోండి.

(ఒక నిమిషం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని తెలుగుదేశం సభ్యులు, శ్రీ పయ్యావుల కేశవ్ తన స్థానంలో నిల్చొని మైక్ లేకుండా కోరారు).

(అంతరాయం)

గౌరవ శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేటప్పుడు సహకరించాల్సినటువంటి బాధ్యత కూడా గౌరవ సభ్యుల పైన ఉంది. Please sit down. Please take your seats.

(అంతరాయం)

Please take your seats. Already we have across the time. కేశవ్ గారు మాట్లాడండి.

శ్రీ పయ్యావుల కేశవ్: స్పీకర్ సార్, ఒక నిమిషం సభలో మాట్లాడేందుకు మైక్ కావాలంటే, ఇంత యుద్ధం చేయాలా సార్. ప్రభుత్వం వైపు నుంచి నలుగురు మంత్రులు మరియు నలుగురు విప్‌లు మాట్లాడుతారు. మా ఆవేదన సభలో వినిపించడానికి ఇంత ఆటంకం కల్గిస్తే ఎట్లా సార్? మీరు కూడా మా రెస్క్యూకు రాకపోతే ఎట్లా సార్? వాళ్లేమో తొడలు కొట్టి సవాళ్లు చేస్తారు. బయట ప్రజానీకం ఏమనుకుంటుంది సార్? వాళ్లు చెప్పేదే నిజమని అనుకోరా, సార్. మీరు మా రెస్క్యూకు రావాలి సార్.

సార్, మంత్రి గారు మాట్లాడుతూ, "నేను అట్లాంటి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిఉంటే", అని సవాళ్లు విసిరారు. నా దగ్గర ఒక డాక్యుమెంట్ ఉంది. దాన్ని చదివి వినిపిస్తాను. "A.P.State Housing Corporation Limited, Krishna District Racha Banda Houses sanctioned under G.O. No........ Instructions for the selection of beneficiaries from online line Racha

Banda category I & II list by Sri K. Parthasarathi, Hon'ble Minister for Secondary Education". దీంట్లో క్రింద ఇస్తూ, ఒక్కో నియోజకవర్గంలో ఎవరితో ప్రతిపాదనలు తీసుకోవాలో........

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు అంతరాయం)

ఒక నిమిషం, చెప్పేది వినకుంటే ఎట్లా? వినండి, వింటే అర్థమౌతుంది. Sir, you should have the patience. You have the mike at your disposal.

Sir, proposals to be obtained from..... అని చెబుతూ, జాబితా ఇచ్చారు. ఏ నియోజకవర్గంలో ఎవరనేటటువంటిది. అందులో ఉన్నవి మీకు ఒకటి, రెండు ఉదాహరణలు చెబుతాను. ఏమిటంటే, అవనిగడ్డ నియోజకవర్గానికి సంబంధించి శ్రీ మండలి బుద్ధప్రసాద్, ఎక్స్ ఎమ్మెల్యే దగ్గర నుంచి తీసుకోమని చెప్పారు. అదే విధంగా కైకలూరు నుంచి శ్రీ కె. రాజాబాబు, కమ్మిలి విఠల్‌రావు, అంకినీడు అంకప్ప, ఎక్స్ జెడ్.పి.టి.సి. బోరా చెలమయ్య, వీరు ముగ్గురు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన సాధారణ మండల నాయకులు. ఎన్నికల్లో ఓడిపోయినటువంటి పరిస్థితి ఉంది. మళ్లీ వీళ్లు మిస్సవుతారని, వాళ్ల సెల్ ఫోన్ నెంబర్లతో సహా ఆదేశాలు.

రెండవదేమిటంటే, శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు, మండబోయిన వెంకటేశ్వరరావు ఎవరెవరితో సేకరించాలని ఆదేశాలిస్తూ, మంత్రి గారు ఇక్కడ ఒక సవాలు విసురుతారు. అంటే పరిపాలన మీద మాకు అవగాహన లేనట్టు. నా ఈ.మెయిళ్ల నుంచి పోతే నా సంతకంతో పోతుందని చెబుతున్నారు. ఏ జి.వో. మీదైనా ఈ మంత్రులు సంతకం చేస్తారా, సార్? వీళ్ల కార్యదర్శులు సంతకాలు పెడతారు. వీళ్ల ఆదేశాల మేరకు, ఈ ప్రభుత్వం చేయకపోతే, ఆ ప్రిన్సిపల్ సెక్రటరీని ఈ నిమిషంలో సస్పెండ్ చేయండి. ఇట్లాంటి తప్పుడు ఆదేశాలిస్తే, అప్పుడు మీ చిత్తశుద్ధిని నమ్ముతాం గానీ, ఇట్లైతే ఎట్లా సార్. మీరు తప్పుడు పనులు చేయిస్తే, ఇవాళ జైళ్లకు అధికారులు పోతున్నారు. డి.ఎమ్., డి.ఈ.లకు ఇవాళ రాష్ట్రంలో హౌసింగ్ బోర్డ్‌లో పాస్ వర్డ్, మెయిల్ ఐ.డి. ఉంది. అది తప్పు అయితే ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఆ ప్రిన్సిపల్ సెక్రటరీ గారిని, హౌసింగ్ యం.డి.ని సస్పెండ్ చేయమనండి. ఇచ్చిన జి.వో.ను రద్దు చేయమని చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: పార్థసారధి గారు మీరు మాట్లాడండి.

శ్రీ కె. పార్థసారధి: అధ్యక్షా, మిత్రులు కేశవ్ గారు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే సమస్యే లేదు సార్. గౌరవ ప్రతిపక్ష నాయకులు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ

ఏమన్నారంటే, కృష్ణా జిల్లా మంత్రి ఈ.మెయిల్ పంపించారని అన్నారు. నేను కాదనలేదు సార్. నాకు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారంటే గౌరవం ఉంది. కానీ, ప్రతిపక్ష నాయకుడు గారు మాట్లాడేటప్పుడు కరెక్టుగా మాట్లాడాలి. ఏమన్నారంటే, కృష్ణా జిల్లా మంత్రి గారు ఈ.మెయిల్ పంపించారని అన్నారు. నేను ఈ.మెయిల్ పంపించలేదు. నేను సంతకం పెట్టినటువంటి లెటర్ ఏదీ ఇవ్వలేదు. కానీ, ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రెండు వేల ఇండ్లు ఇచ్చింది. తప్పకుండా మీ పార్టీ వాళ్లు మీ పార్టీ వాళ్లకు చెప్పుకుంటారు. మా పార్టీ వాళ్లకు మేము చెప్పుకుంటాం సార్. ఇది మా పార్టీ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇది. కాంగ్రెస్ నాయకులకు ఇవ్వమని చెప్పాం. మేము మాత్రం మా పాలసీ ప్రకారం రచ్చబండ కార్యక్రమంలో నమోదై ఆన్‌లైన్‌లో ఉన్న పేర్లకు ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పాం. మేము గనుక ఆన్‌లైన్‌లో లేని పేర్లకు ఇండ్లను మంజూరు చేయమని చెప్పివుంటే, ఆ విషయాన్ని ప్రస్తావించండి. మీరు చెప్పినట్టుగా ఆన్‌లైన్‌లో లేని పేర్లను రద్దు చేస్తాం.

సార్, చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. వారు అధికారంలో ఉన్నప్పుడు, వారి ఎమ్మెల్యేలు, వారి నాయకులు చెప్పినట్టుగా వారు చేయలేదా, సార్? ముఖ్యమంత్రిగా వారు పనిచేశారు కదా! వారినే చెప్పమనండి సార్.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వ శ్రీ పయ్యావుల కేశవ్, ఎ.రేవంత్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ లచే సభకు అంతరాయం)

యస్. మేము అదే ఇస్తాం. నన్ను మా నాయకులు అడిగారు. మా నాయకులు చెప్పినట్టు ఇండ్లు మంజూరు చేయమని నేను అధికారులను అడిగాను. రిక్వెస్ట్ చేస్తాం. గౌరవ ప్రతిపక్ష నాయకుడు, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, కృష్ణా జిల్లా మంత్రి ఈ.మెయిల్ పంపించాడు అని అన్నారు. కానీ, అది తప్పు. నేను ఈ.మెయిల్ పంపించలేదు. తప్పకుండా, మా పార్టీ నాయకులు చెప్పినట్టుగా ఇండ్లు మంజూరు చేయమని అధికారులకు చెబుతాను నేను. ప్రజాప్రతినిధులు ఎవరు వచ్చి అడిగినా నేను అదే చెబుతాను. మీరు వచ్చి అడిగినా నేను అదే చెబుతాను. కృష్ణా జిల్లా మంత్రిగా ఎవరు వచ్చి అడిగినా కూడా చేయాల్సిన బాధ్యత నాపైన ఉంది. మీరు వచ్చి అడిగితే నేను ఇస్తాను. చంద్రబాబు నాయుడు గారు సభను అట్లా తప్పుద్రోవ పట్టించడం, వారి స్థాయికి తగదు సార్. నేను ఈ.మెయిల్ పంపించలేదు. వారు ఏ పేర్లు అయితే చదివారో, వాటిని నేను రెకమెండ్ చేశాను. నేను రెకమెండ్ చేస్తాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వ శ్రీ పయ్యావుల కేశవ్, ఎ.రేవంత్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ లచే తిరిగి సభకు అంతరాయం)

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వ శ్రీ పయ్యావుల కేశవ్ నుండి తీవ్ర అభ్యంతరం)

చేసుకోవయ్యా, ఏమైనా చేసుకో.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: పార్థసారధి గారు దయచేసి కూర్చొండి.

(అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారు, మీరు మాట్లాడండి.

మ.2.40

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు )

(సభ్యులు శ్రీ పి. కేశవ్ నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు : మంత్రిగారు చాలా ** • మాట్లాడారు. ఈ సభలో ఒక మంత్రి బాధ్యతా రహితంగా మాట్లాడడం చూసాను. , రాజ్యాంగంపైన ప్రమాణం చేసి వచ్చి రాగద్వేషాలకు అతీతంగా పనులు చేస్తాను, నా ఇష్ట ప్రకారంగా నా కార్యకర్తలు చెప్పినట్లు చేస్తానన్న మంత్రి ఒక్క నిమిషం కాదు ఒక సెకండ్ అయినా మంత్రిగా ఉండడం భావ్యం కాదు. ఇది అధికార దుర్వినియోగం. అధికారులు కూడా మంత్రుల మాటలు వినే పరిస్థితిలో లేరు. మంత్రుల మాటలు విని కొంత మంది జైలుకి వెళ్లారు. మంత్రులు రక్షించబడ్డారు. అధికార యంత్రాంగానికి అప్పీల్ చేస్తున్నాను. ఇక నుండి వ్రాతపూర్వకంగా ఆర్డర్ తీసుకోండని వారికి తమ ద్వారా చెబుతున్నాను. రేపు ఏ మంత్రి అయినా తప్పు చేస్తే వారే జైళ్లకి వెళతారు. ఎంత ధైర్యం ఉంటే, ఆ మంత్రిగారు నేను చెప్పాను, చేయిస్తున్నానని అంటారు? అందులో అవకతవకలు ఉంటే వారు తప్పకుండా చెంచల్‌గూడ జైలులో శాశ్వతంగా ఉంటారు. వారిని జాగ్రత్తగా ఉండమని చెబుతున్నాను. ఇది వారి జాగీరు కాదు. ప్రజలు కట్టే టాక్స్. ప్రజలు కట్టే పన్నులకు జవాబుదారీతనంగా ఉండాలితప్ప మరొకటి కాదు. వారి సొంత డబ్బులు , ఆస్థులు ఉంటే వారి ఇష్ట ప్రకారంగా దానం చేసుకోమనండి. ప్రభుత్వ ధనానికి వీరొక ట్రస్ట్‌గా వ్యవహరించాలి తప్ప వేరే విధంగా కాదు. వారిని జాగ్రత్తగా ఉండమనండి. వారి ఇష్ట ప్రకారంగా చేయకుండా ఈ ప్రభుత్వం ఒక ట్రస్టీగా , జవాబుదారీతంగా పని చేయాలి. అప్పుడే బాగుంటుంది. జాగ్రత్తగా ఉండమనండి. వారు హుందాగా ముందుకు వచ్చి నేను సరి చేసుకుంటానని చెబుతారని అనుకుంటే, అలా

• Expunged as ordered by the Chair

చెప్పలేదు. ఇది నా ప్రభుత్వం, అంటే కాదు. ప్రభుత్వం అంటే వారి జాగీరని అనుకుంటున్నారేమో? అదే విధంగా అక్కడ ఒక మంత్రి మాట్లాడితే, ఆ మంత్రి ఇప్పుడు తీహార్ జైలులో ఉన్నారు. ఇక్కడ మాట్లాడిన వారు జైలులో ఉన్నారు.

వీరి పరిస్థితి కూడా ఈ విధంగా ఉంటే జైలుకి వెళతారు తప్ప వదిలిపెట్టే పరిస్థితి లేదు. అది వారు గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వంలో ఉన్న ప్రతి వ్యక్తి పబ్లిక్ సర్వెంట్. ప్రజలకు సేవ చేసే వారు తప్ప పెత్తందారీతనంతో ఉండడం కాదు. పేదవారికి అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వాలి తప్ప ప్రభుత్వ ధనాన్ని ఖర్చు పెట్టి ప్రభుత్వ ధనంతో ఇళ్లు కట్టి దానధర్మం చేయడానికి ఏ మంత్రి లేరు. ఆయనకు ఆ పరిస్థితి ఉంటే కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయిన ఎంఎల్ఏలను తీసుకొని వచ్చి శాసనసభలో వారి ప్రక్కన కూర్చోపెట్టుకోమనండి. అప్పుడైనా వారికి**• వస్తుందేమో? ఏమనుకుంటున్నారు వారు? సభలో ఏమి జరుగుతోంది, ఏమవుతోంది, ** ఒకసారి ముఖ్యమంత్రి మాట్లాడి మా తమ్ముడు నా నియోజకవర్గంలో పెత్తనం చేస్తారని అంటారు. ఆయన కార్యకర్తలు అక్కడ పెత్తనం చేస్తారట. ఎంఎల్ఏ ఏమి చేయాలి? ఇక్కడకి ఎందుకు వచ్చామని గుర్తు పెట్టుకోవాలి. మంత్రిగారు జవాబుదారీ తనంగా ఉండాలి. ఇష్టం వచ్చినట్లు ఇవ్వడానికి వీలు లేదు. మంత్రిగారు జెన్యూన్‌గా ఉండి ఇళ్లు చూసి మంజూరు చేస్తే ఒప్పుకుంటాము. ఇష్టం వచ్చినట్లు ఎవరికంటే వారికి ఇస్తామంటే ఆటలు సాగవు. వారి గుండెలలో నిద్ర పోతాము. వదిలే సమస్య లేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ కె. పార్థసారధి : అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. నేను అనర్హులకు ఇళ్లు ఇవ్వమని, ఉత్తర్వును ఇచ్చి, రూల్స్ వాయిలేట్ చేసి ఉంటే, జైలుకి వెళతాను తప్ప కోర్ట్ నుండి స్టే మాత్రం తెచ్చుకోను. ప్రభుత్వ పాలసీ ఏమిటంటే, నియోజక వర్గంలో 2,000 ఇళ్లు ఇవ్వమన్నారు. నన్ను అడిగిన వారిలో తెలుగు దేశం ఎంఎల్ఏలు చాలా మంది ఉన్నారు. వారందరికి ఫోన్ చేసి చెప్పాను. నియోజక వర్గానికి 2,000 ఇళ్లు ఇవ్వాలి. మా పాలసీ ప్రకారంగా రచ్చబండ కార్యక్రమంలో అప్లై చేసినట్లయితే, ఆన్‌లైన్‌లో వారికే అప్లికేషన్స్ ఇవ్వమన్నారు. మా జిల్లాలో ఆన్‌లైన్‌లో ఉన్న పేర్లకే ఇచ్చాను. రచ్చబండలో అప్లై చేయని వారికి ఇచ్చానని అంటే నేను దేనికైనా సిద్ధమే. జైలుకి వెళ్లడానికి సిద్ధం. నేను కోర్ట్‌కి వెళ్లి స్టే తెచ్చుకోను.

( ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ''మంత్రి గారు అబద్ధాలు చెబుతున్నారని'' మాట్లాడసాగారు )

---

• Expunged as ordered by the Chair

బ్లాక్‌మెయిల్ నేను చేయలేదు. వీరు కావాలనే అంటున్నారు. రచ్చబండలో ఆన్‌లైన్‌లోని పేర్లకు ఇచ్చాను. లేదని అంటే, నేను దేనికైనా సిద్ధమే. నా ఆదేశాల మేరకు ఏమయినా అనర్హులకు ఇళ్లు ఇచ్చి ఉంటే చెప్పమనండి, నేను దేనికైనా సిద్ధమే.

( అంతరాయం )

పచ్చ చొక్కా వారు ఏమి చేశారో, రాష్ట్ర ప్రజలందరికి తెలుసు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః కృష్ణా జిల్లాకు సంబంధించిన ఇళ్ల నిర్మాణంలో మంత్రిగారు ఇన్‌వాల్వ్ అయ్యారు, ఈ-మెయిల్ ఇచ్చారని ఆరోపణలు లేవనెత్తారు. అందుకు మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం క్యాటగారికల్‌గా కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చింది. అర్హులైన వారికి ఇచ్చే కార్యక్రమం ఉంది మంత్రిగారు క్లారిఫై చేశారు. ఎవరు రచ్చబండ కార్యక్రమంలో అప్లై చేశారో వారికి ఎలిజిబిలిటిని బట్టి శాంక్షన్ చేశారు. ఎంఎల్‌ఏలు చెప్పింది చేయడానికి వీలు లేదు. అందుకుగాను ఇక్కడ ఆజిటేషన్ చేయవలసిన అవసరం ఏమిటి? మంచి పథకాలకు నాంది పలికింది మనమే. దీనిని ఎందుకు డిస్‌ప్యూట్ చేస్తున్నారు? మంత్రిగారు క్లారిఫై చేశారు. క్యాటగారికల్‌గా ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఎవరు అర్హులో వారికి ఇస్తున్నామని చెప్పారు. ఎందుకంత కోపము? మాట ఇచ్చిన ప్రకారంగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

( పోడియం వద్ద ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు )

మ.2.50

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కేశవ్ గారు మీ నాయకుడు చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతున్నారు. మీ నాయకుడిపై నమ్మకం ఉంచండి. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, అడ్మినిస్ట్రేషన్‌లో జవాబుదారి తనం ఉండాలి. ఆ జవాబుదారీ తనం మిస్ అయ్యే పరిస్థితి వస్తోంది. పరిపాలన గాడి తప్పుతోంది. ఎందుకంటే ఒక నియోజకవర్గంలో మండలానికి ఒకర్నో, ఇద్దర్నో మామూలు కార్యకర్తలను పెట్టారు.

(అంతరాయం)

ఎన్ని ఇళ్లు ఉన్నాయో అంత మందికి ఇళ్లు ఇస్తే అది వేరే విషయం. ఇళ్లకు డిమాండ్ ఉంది. అప్లికేషన్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. కానీ, తక్కువగా ఇస్తున్నాం. మీ కార్యకర్తలను సెలక్ట్

చేయమన్నారు. వారు డబ్బు తీసుకొని ఇళ్లు ఇస్తారు. వారు ఆ డబ్బులను తీసుకొంటే మీకు చెడ్డపేరు రాదా? ఒకవేళ వాటా వస్తే, మీకు ఇచ్చాం అని అనరా? ఆ పేరు మీరెందుకు తెచ్చుకొంటారు? ఇది మంచి పద్ధతి కాదని మేం చెప్పాం. ఈ విధంగా కార్యకర్తలకు చేసే పనులను తగ్గించండి.

(అంతరాయం)

ఈ రోజు దేశంలో, రాష్ట్రంలో జరిగే విషయాలు మీరు అర్థం చేసుకోండి. హైదరాబాద్, దేశ స్థాయిలోనే కాదు. గ్రామ స్థాయిలో కూడా అన్ని పనుల్లో పనులు చేయకుండానే బిల్లులు వేసుకొనే పరిస్థితికి వచ్చేశారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. అందుకే నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. విచ్చలవిడితనం వద్దు. జవాబుదారి తనంగా ఉండండి. బాధ్యత తీసుకోండి. ఇళ్లు ఇస్తే సరిగా కట్టారో లేదో చూడండి. లేకపోతే మాత్రం మేము రికమండ్ చేస్తే మీరు ట్రబుల్లో ఉంటారు. ఎవరు తప్పు చేసినా వారు ట్రబుల్లో ఉంటారు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాల్సిందిగా మరోసారి మంత్రిని కూడా హెచ్చరిస్తున్నాను. మీ ఇష్ట ప్రకారంగా ఇవ్వవద్దని ముఖ్యమంత్రి గార్ని కూడా కోరుతున్నాను. 50 శాతం ఎమ్.ఎల్.ఏ.ల కోటా తీసేశారు. అది కూడా మంచిది కాదు. 50 శాతం ఎమ్.ఎల్.ఏ.లకు ఇవ్వాల్సిన బాధ్యత ఏదైతే ఉందో, అది నిన్న ఉంది, గత 20 సంవత్సరాలుగా ఉంది. కానీ, ఈ ముఖ్యమంత్రి గారు వచ్చిన వెంటనే దాన్ని మార్చడమేంటి? కనీసం ఆ మాత్రం ప్రజాప్రతినిధులంటే గౌరవమే లేదా? ఈ విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలి. దీన్ని కూడా ఒక పద్ధతి ప్రకారం చేయాల్సిన అవసరం ఉంది.

హౌసింగ్ విషయాని వస్తే, 'రాజీవ్ గృహకల్ప' అని పది వేల రూపాయల చొప్పున పెద్ద ఎత్తున వసూలు చేశారు. ఈ రోజు వారికి ఇళ్లు ఇచ్చే పరిస్థితిలో లేదు. చాలా దారుణంగా వుంది. వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు, ఇళ్లు ఇవ్వడం లేదు. చాలా పెద్దఎత్తున అవినీతి జరిగింది. ఒక్క ప్రాజెక్టులో దాదాపు రూ.60 కోట్ల అక్రమాలు జరిగాయి. పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయి. దీని విషయంలో కూడా యాక్షన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్లు కట్టిస్తామని, వారి దగ్గర డబ్బు తీసుకొని వారిని దగాచేసే పరిస్థితికి వచ్చారు. ఇదిమంచిది కాదు. వెంటనే యాక్షన్‌తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి ముగించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మరో అరగంట సమయం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీకు ఇచ్చిన సమయం కంటే పది నిమిషాలు ఎక్కువగా మాట్లాడారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌ని నిర్వీర్యం చేశారు. చాలా దారుణంగా తయారైంది. అదనంగా కరెంట్ ఉత్పత్తి చేసే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదు. ఈ ఏడు సంవత్సరాల్లో 5311 మెగావాట్ల విద్యుత్‌ని అదనంగా ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఇది అంకెల గారడి. కేంద్ర ప్రాజెక్టు నుండి 3042 మెగావాట్లు వచ్చింది. ప్రైవేటు సెక్టార్ నుండి కొనుగోలు చేసింది 3233 మెగావాట్లే తప్ప వాస్తవంగా 2004 నుండి వెయ్యి మెగావాట్లు కూడా వీరు ఉత్పత్తి చేయలేకపోయారు. వీరు నేడు గొప్పలు చెప్పుకొంటున్నారు. అది కరెక్ట్ కాదు. బడ్జెటులో సొమ్ము కేటాయిస్తూనే, వాటిని ఖర్చు చేయలేని పరిస్థితికి వచ్చారు. 2009-10 సంవత్సరంలో రూ. 6184 కోట్లు పెట్టి రూ.3222 కోట్లు ఖర్చు చేశారు. 2010-11లో రూ. 5000 కోట్లు కేటాయించి రూ. 4500 కోట్లు ఖర్చు చేశారు. 2011-12లో రూ. 4980 కోట్లు కేటాయించి రూ.4400 కోట్లు ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఉచిత విద్యుత్‌కి రూ.5600 కోట్లు కావాల్సి వస్తే, వీరు రూ.5900 కోట్లు కేటాయించారు. ఇంక ట్రాన్స్‌ఫారమ్స్ ఏమి ఇస్తారు. మా తెలుగుదేశం పార్టీ హయాంలో 3% ట్రాన్స్‌ఫారమ్స్ రోలింగ్ స్టాక్‌లో పెట్టి 24 గంటల్లో ఎక్కడ ట్రాన్స్‌ఫారమ్స్ కాలిపోయినా అక్కడ రీప్లేస్ చేసిన ఘనత మా ప్రభుత్వానిది. ఆ విధంగా ముందుకు పోయాం. కరవులో కూడా తొమ్మిది గంటల పాటు కరెంట్ ఇచ్చిన ఘనత మా తెలుగుదేశం ప్రభుత్వానిది. గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటల పాటు కరెంట్ ఇవ్వాలని, వ్యవసాయానికి, ఇళ్లకు కరెంట్‌ని సపరేట్ చేశాం. ఆ విధంగా ముందుకు వెళ్లాం. 2003-04వ సంవత్సరంలో సర్‌ప్లస్ డబ్బులతో బడ్జెట్ ఇచ్చాం. సర్‌ప్లస్ పవర్ ఇచ్చాం. నిన్ననే వీరు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి రెగ్యులేటరీ కమీషన్ దగ్గర రూ.4900 కోట్ల రూపాయలకు పెట్టారు. మొన్ననే రూ.4,000 కోట్లు సర్‌ఛార్జీ విధిస్తే కోర్టు తిప్పి కొట్టింది. డిస్కామ్స్‌కి ప్రభుత్వం పవర్ కొనుగోలు చేస్తే, రూ.10,000 కోట్లు బకాయిలు ఉంది. అన్ని డిస్కామ్స్ లోటు చూస్తే రూ.12500 కోట్లు ఉంది. డిస్కామ్స్‌కి మీరు ఇవ్వాల్సిన అప్పు రూ.10,000 కోట్లు ఉంది. ట్యారిఫ్ పెంపు రూ.5,000 కోట్లు పెట్టారు. రూ.3,000 కోట్లు సర్‌ఛార్జీ రివర్స్ చేశారు. ఇంకో రూ.4,000 కోట్లు అదనంగా ఇచ్చే పరిస్థితికి వచ్చారు. దాదాపు 25వేల నుండి 30వేల కోట్ల రూపాయలు ఈ రోజు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో డ్యూస్ కానీ, మీరివ్వాల్సింది కానీ, లోటు కానీ, సర్ ఛార్జీ కాకుండా ఇప్పుడు వేస్తామంటున్నవి కానీ, ఇవన్నీ చూస్తుంటే వ్యవస్థని కుప్ప కూల్చే పరిస్థితికి వచ్చారు. ఇప్పటికైనా వాస్తవాలు చెప్పండి. ఏ పరిస్థితుల్లో సంస్థ ఉంది. లోటు ఏ విధంగా పూడుస్తారు. భవిష్యత్తులో ఇదే విధంగా ఉంటే ఆ సంస్థను తాకట్టు పెట్టినా, రివైవ్ చేసే పరిస్థితి ఉండదు. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నాను. ఏ విధంగా రివైవ్ చేయబోతున్నారో, ఏమి చేయబోతున్నారో ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా పవర్ అనేది చాలా ముఖ్యం. అందుకనే తొమ్మిది సంవత్సరాలు మేం అధికారాన్ని కూడా లెక్కపెట్టుకోకుండా, ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడ్డానికి ప్రయత్నించి ఆ రోజు మేము ముందుకు పోయాం. ఎవరూ ధైర్యం చేయలేని పరిస్థితిలో పవర్ సెక్టర్‌లో రిఫామ్స్‌ని తీసుకువచ్చాం. నేను కూడా మీ మాదిరిగా ఆనాడు తొమ్మిది గంటల పాటు కరెంట్ ఇచ్చి, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసి ఉంటే, ఈ రోజు ఈ రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చేది

కాదు. శాశ్వతంగా తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉండేది. ప్రజలు మీ గొప్పతనాన్ని చూసి ఓట్లు వేయలేదు. మీరీవిధంగా చేస్తారని వారు ఊహించుకోలేదు. మీరు కుక్కలు చింపిన విస్తరి చేస్తారని, భ్రష్టు పట్టిస్తారని, వ్యవస్థను సర్వనాశనం చేస్తారని ఎప్పుడూ ప్రజలు ఆలోచించలేదు. అందుకనే ఓట్లు వేసే పరిస్థితికి వచ్చారు. ఈ రోజు ఆ పరిస్థితే మీరు తీసుకువచ్చారు.

'న్యానో' టెక్నాలజీ పరిశ్రమను తీసుకువెళ్లి గుజరాత్‌లో పెట్టారు. ఆటోమొబైల్ పరిశ్రమలు గుజరాత్ రాష్ట్ర మంతా వచ్చే పరిస్థితికి నేడు ఆ రాష్ట్రం వచ్చింది. మన రాష్ట్రానికి వోక్స్‌వ్యాగన్ కంపెనీ వస్తే, మీ అవినీతికి ఆ కంపెనీ బలైపోయి 'పూనా'కి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. మీరు పాలించిన ఎనిమిది సంవత్సరాల్లో ఒక్క పరిశ్రమ కూడా మన రాష్ట్రానికి రాలేదు. ఒక్క ఆటోమొబైల్ పరిశ్రమ వచ్చే పరిస్థితి లేదు. వచ్చిన ఇండస్ట్రీని కూడా పోగొట్టారు. ఇక్కడ ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాలంటే భయపడుతున్నారు. కరెంటు లేదు. చిన్నతరహా పరిశ్రమలన్నీ మూసేసే పరిస్థితికి వచ్చాయి. మిగిలిన పరిశ్రమలు కాంపిటీషన్‌లో దెబ్బతినే పరిస్థితికి వచ్చారు. అన్ని విధాలా నష్టం వచ్చే పరిస్థితి వచ్చింది. వీటన్నిటికీ కారణం ఈ ప్రభుత్వ విధానాలే అని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్నటువంటి మానవ వనరులు ఏ రాష్ట్రంలోనూ లేవు. మన రాష్ట్రంలోఉండే క్లైమేట్ ఏరాష్ట్రంలోనూ లేదు. కానీ, మీ అసమర్ధత వల్ల, మీ అవినీతి వల్ల, మీరు చేసిన పనుల వల్ల, మీరు రూల్స్ ప్రకారం పనిచేయకపోవడం వల్ల మొత్తం పరిశ్రమలన్నీ పోయాయి.

టూరిజం విషయానికి వస్తే, నిన్న టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన ఒక ఆర్టికల్‌ని చూస్తే చాలా బాధ వేసింది. బిగ్ 'బి' గా పిలవబడే అమితాబచ్చన్ గుజరాత్ రాష్ట్ర మంతా టూరిజం నిమిత్తం క్యాంపెయిన్ చేస్తుంటే అక్కడకి వచ్చే టూరిస్టులను అటెండ్ చేయడానికి ప్రభుత్వం వల్ల వీలు కాదని, కాలేకపోతోందని గుజరాత్‌లో చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇక్కడ టూరిజంలో పెద్ద ఎత్తున ఉపాధి వస్తుందని తెలిసి కూడా మీరు ప్రాధాన్యత ఇవ్వలేకపోయారు. దాని వల్ల చాలా ఇబ్బంది జరిగింది. ఆ విధంగా మొత్తం ఎంప్లాయిమెంట్ దెబ్బతినే పరిస్థితి వచ్చింది.

మ.3.00.

ఇంకొక పక్క ఈ రోజు చూస్తే, లా అండ్ ఆర్డర్ చాలా భయంకరమైన పరిస్థితిలో వుంది. పరిటాల రవిని చంపిన వారు ఎలిమినేట్ అయిపోతున్నారు. ఇంకొకపక్క భానుకిరణ్ ఎక్కడున్నాడో తెలియదు. మొన్న ఒకాయన చనిపోతే ఆయనే భాను కిరణ్ అని టీవీల్లో వేసుకునే పరిస్థితికి వచ్చారు. మీరు పట్టుకోలేకపోతున్నారు. నిందితులను పట్టుకోండి. జైళ్లు కూడా ఫైవ్ స్టార్ హోటల్స్‌లాగా తయారైపోయాయి. పనిష్‌మెంట్ కోసం జైళ్లలో పెడతారే తప్ప, ఈ జైళ్లలో అన్ని ఫెసిలిటీస్ కల్పించే

పరిస్థితి వచ్చింది. లా అండ్ ఆర్డర్ దెబ్బతినే పరిస్థితి వచ్చింది. దాని గురించి  గవర్నర్ గారి ప్రసంగంలో మాట్లాడే పరిస్థితి  లేకుండా పోయింది.

కేంద్రం విషయం చూస్తే ఆంధ్ర ప్రదేశ్ అంటే సీత కన్ను. మన ప్రభుత్వం చూస్తే వీళ్లకు ఏమి చేయాలో, ఎప్పుడు చేయాలో తెలియని పరిస్థితి.  నిన్న మీరు చూస్తే ఏడు సంవత్సరాలు  రైల్వే బడ్జెట్‌లో మనకు అన్యాయం జరిగింది.  మనకు ఏ మాత్రం నిధులు రాలేదు. బడ్జెట్ రేపో ఎల్లుండో పెడుతుంటే నిన్న మొక్కుబడిగా మేము కూడా డబ్బులు ఇస్తామని, ఏదో ఒకటి చెప్పమని   అడుక్కునే పరిస్థితిని వచ్చాము. అంటే  ఇది మీ బలహీనత కాకపోతే ఏమిటని అడుగుతున్నాను.  ఎందుకు అన్యాయం జరిగిందని అడుగుతున్నాను.  కేంద్రం ఎందుకు వివక్షత చూపిస్తుందని చెప్పవలసిన అవసరం ఉంది.  ఇంకో పక్క రోడ్లు అవన్నీ తమిళనాడుకు వెళ్లిపోయాయి.  అప్పుడు మీరు ఏం చేయలేకపోయారు.

సెంట్రల్ ప్రాజెక్ట్సు చూస్తే ఉత్తర ప్రదేశ్‌కు రెండు ప్రాజెక్ట్సు ఇస్తారు. నార్త్ ఈస్ట్రన్ స్టేట్స్‌కు ఇస్తారు. ప్రాణహిత, చేవెళ్లను, పోలవరం ప్రాజెక్టులకు నేషనల్ ప్రాజెక్టులుగా డిక్లేర్ చేయమని డిమాండ్ చేశాము. ఇవ్వరు.  అది మీ చేతకానితనం కాకపోతే ఏమిటని అడుగుతున్నాను.  అందుకని మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.  మేము మీకు అండగా ఉంటాము.  మీకు చేతనైతే పోరాడండి. లేదా మేము పోరాడుతాము, మీరు ఫాలో అవ్వండి.  ఈ రెండూ చేయకపోతే రాష్ట్రం ఇబ్బంది పాలవుతుంది. ఆ విధంగా మీరు గుర్తు పెట్టుకోవాలి.

అధ్యక్షా ఎక్సైజ్ విషయానికి వస్తే గవర్నమెంట్‌కు ఎక్సైజ్ ఆదాయం రు.18,000 కోట్లు.  మొత్తం వసూలు చేసింది రు.70,000 కోట్లు.  పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగ మీరు త్రాగే పరిస్థితికి వచ్చారు. చాలా అన్యాయం జరుగుతుంది.  పేదవాడి ఆరోగ్యం పోయింది.  వారు ఆర్థికంగా చితికి పోయారు.  మీకు ఏమీ పట్టదు. మొత్తం  వాళ్లతో త్రాగించే పరిస్థితికి వచ్చారు.  బెల్టు షాపులు మూయమని అన్నాము. మూసే పరిస్థితిలో లేరు.  ఎమ్ఆర్‌పికి అమ్మమని అంటున్నాము.   కోర్టులు చెప్పినా మీరు వినరు. సిండికేట్సు ఏర్పాటు చేసుకున్నారు.  ఆ సిండికేట్సులో 140 మంది శాసనసభ్యులు, 20 మంది మంత్రులు, ఎమ్‌పిలు ఉండే పరిస్థితి వచ్చింది.  మీ మీద ఆరోపణలు వచ్చాయి.  మంత్రికి డబ్బులు ఇచ్చామని నిన్న కూడా చెప్పారు.  మంత్రి గారు రాజీనామా చేయరు.  మొత్తం రిపోర్టు వచ్చింది.  రు.10,000 కోట్లు విలువ గల పేదవాడి రక్తాన్ని మీరు త్రాగే పరిస్థితికి వచ్చారు.  ఇది న్యాయమా?  ప్రజాస్వామ్యంలో మనం చేయవలసిన పని ఇదేనా?  మంత్రుల పేర్లు వచ్చాయి.  ఎవరైతే పేద ప్రజల యొక్క ప్రయోజనాలు పరిరక్షించాలో అలాంటి మంత్రులు  బరితెగించి సిండికేట్సు మధ్య తగాదాలుంటే వాళ్లే కాంప్రమైజ్ చేసి వాళ్లు డబ్బు తీసుకునే పరిస్థితి వస్తే ఇంకెవరికి చెప్పుకోవాలి అధ్యక్షా?  ఇది లూటింగ్ కాదా?  ఎసిబి రైడ్స్ చేసిన తరువాత మీరేమి సమాధానం చెబుతారని అడుగుతున్నాను.

మైలవరంలో 19 మంది చనిపోయారు. ఒరిస్సాలో కొంతమంది కల్తీ సారా త్రాగి చనిపోతే ఆ మంత్రి రాజీనామా చేస్తారు. కర్నాటక అసెంబ్లీలో బ్లూఫిల్మ్ చూశారంటే వారిని డిస్మిస్ చేశారు. కాశ్మీరులో ఒక మంత్రి కూతురుకు సహాయం చేశాడని అంటే అతనిని డిస్మిస్ చేశారు. ఏమిటిది అధ్యక్షా? అధికారం ఉందని ఈ విధంగా బరితెగించి ప్రవర్తిస్తారా? ఎందుకు రాజీనామా చేయకూడదు? ముఖ్యమంత్రి వారిని ఎందుకు డిస్మిస్ చేయకూడదని అడుగుతున్నాను. ఆరోపణలు వచ్చినప్పుడు మేము వెంటనే యాక్షన్ తీసుకున్నాము. ఆరోపణలు వచ్చినా యాక్షన్ తీసుకోని పరిస్థితికి వస్తే ఈ రాష్ట్రం ఏ దిశగా పోతుంది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కంక్లూడ్ చేయండి.

(ఈ దశలో శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడేందుకు ప్రయత్నించసాగారు)

నేను కంక్లూడ్ చేస్తున్నాను. మీరు మళ్లీ మాట్లాడుకోండి. అధ్యక్షా, రాష్ట్రంలో ఏం జరిగింది? ఎనిమిది సంవత్సరాలుగా ఇష్టారాజ్యంగా ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారైతే మళ్లీ మళ్లీ చెప్పాలి గాబట్టి చెబుతున్నాను. జలయజ్ఞం ధనయజ్ఞం చేశారు. భూగర్భ గని సంపద మొత్తం దోచుకున్నారు. అధ్యక్షా, ఎంత దారుణమంటే నేను స్వయంగా ఇదే హౌస్‌లో జనార్ధన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గెలాక్సీ గ్రానైట్ రాయిని తెచ్చుకోవాలంటే పోరాడి దాన్ని క్యాన్సిల్ చేయించాము. ఆ రోజుల్లోనే రూ.3,600 కోట్లు విలువ చేసే గ్రానైట్‌ని మేము ఎస్టాబ్లిష్ చేశాం. కోర్టుకు కూడా పోయాం. భయపడి ఆ రోజు ఆయన దాన్ని వదిలిపెట్టి ప్రొహిబిటరీ బుక్కులో పెట్టి నేను ముఖ్యమంత్రి అయిన తరువాత గ్లోబల్ టెండర్లు పిలిచి క్యూబిక్ మీటర్‌కు రూ.44,400 రూపాయలకిస్తే, ఆనాటి ముఖ్యమంత్రి దాన్ని క్యాన్సిల్ చేసి రూ.4,400 రూపాయలకు అంటే 10 పర్సంట్‌కిస్తే, ఎవడబ్బ సొమ్ము సార్ అవన్నీ. ఎవడి డబ్బులు సార్ అవన్నీ. మేము అడిగితే అడిగామంటారు. ఈ ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. ఏం చేశారు మీరు? ఎందుకు అది క్యాన్సిల్ చేయలేదు. ఇక్కడి మంత్రి ఎవరు? ఎందుకు చేయడు సార్? ఈ రోజు సీబీఐ ఎంక్వైరీ చేస్తోంది. అన్ని విషయాలు ఎంక్వైరీ చేస్తున్నారు. మీ ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఎందుకు చేయరు? ఎందుకు అవినీతి వల్ల జరిగిందనుకున్నాక అవి క్యాన్సిల్ చేసి దానిపైన చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. బాక్సైట్‌లో జరిగింది. గెలాక్సీ గ్రానైట్‌లో జరిగింది. ఓబుళాపురంలో క్యాప్టివ్ మైనింగ్‌లో జరిగింది. మళ్లా బెరైటీస్‌లో జరిగింది. బయ్యారంలో జరిగింది. ఈ దోపిడీ ఏమిటి అధ్యక్షా? ఇంత జరిగితే ఎవరికీ పట్టదా? ప్రైవేటు ఆస్తులు కొట్టేశారు. ఎస్ఇజడ్‌లు పెట్టారు. ప్రభుత్వ ఆస్థులు పెట్టారు. అవన్నీ రికార్డుల్లో ఉన్నాయి.. ఎందుకు మీరు యాక్షన్ తీసుకోలేకపోతున్నారని అడుగుతున్నాను. మీకు, సీబీఐకి బాధ్యత వుంది. సీబీఐ ఎంక్వైరీ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కళ్లు మూసుకుని ఎందుకున్నారని అడుగుతున్నాను. అంటే మీరు యాక్షన్ తీసుకోరా? అవినీతి జరిగిన

తరువాత ఆ అవినీతి పైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన వుంది. అందుకనే అధ్యక్షా.. రికవరీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజు మీరు చూశారు. 2 జి స్పెక్ట్రంలో సుప్రీంకోర్టు ఒక్కటే చెప్పింది. సుప్రీంకోర్టు చెప్పిన తరువాత మొత్తం 122 లైసెన్సులు క్యాన్సిల్ చేశారు. మళ్లీ టెండర్లు వేయమన్నారు. ఆదర్శ్ సొసైటీ విషయంలో మహారాష్ట్రలో ఇదే విధంగా జరిగితే అది క్యాన్సిల్ చేయడమే కాకుండా క్యాన్సిల్ చేసిన దానికి కూడా ఏ ముఖ్యమంత్రైతే అప్పుడున్నాడో, ఆయనపైన స్ట్రిక్చర్స్ పాస్ చేసి, మళ్లీ ఎవరికైతే ఇచ్చారో వాళ్ల నుండి పెనాల్టీ క్రింద డబ్బులు వసూలు చేశారు. అందుకనే నేను అడుగుతున్నాను అధ్యక్షా. ఈరోజు రాష్ట్రంలో అస్సలు ప్రభుత్వమే లేదు. ప్రభుత్వం వున్నా పనికిమాలిన ప్రభుత్వమే తప్ప. ఎక్కడా ఏ పని చేసే పరిస్థితిలో లేరు. ధైర్యం లేని ప్రభుత్వం. ప్రజల ప్రయోజనాలను కాపాడలేకపోతున్నారు. అవినీతిని కంట్రోల్ చేయలేకపోతున్నారు. అధ్యక్షా, ఎప్పుడైనా ఒక్క విషయం గుర్తుపెట్టుకోండి. ఐఏఎస్ ఆఫీసర్లు అసోసియేషన్ పెట్టుకుని మీటింగ్‌లో ఒక మాట చెప్పారు. వాళ్లు చెప్పింది.. ఆ రోజున్న పరిస్థితుల్లో మేము మాట్లాడే పరిస్థితుల్లో మేమున్నామా? ఎదురు తిరిగే పరిస్థితుల్లో మేమున్నామా? మేము చిన్న చేపలం. పెద్ద చేపలను పట్టుకోండి. మమ్మల్ని నిందించొద్దని చెప్పే పరిస్థితుల్లోకి వచ్చారు. ఆ రోజు మంత్రులకు బాధ్యత లేదా? ఆ రోజు మీరు మంత్రులు కాదా? ఆ రోజు మీరు తప్పులు చేయలేదా? మీరు చెబితే ఆర్డర్స్ ఇచ్చిన అధికారులు జైల్లో వుంటారు. ఆ రోజు లక్ష కోట్లు దోచుకున్న వ్యక్తులు ఈనాడు ఆనందంగా తిరుగుతారు. ఏమిటిది అధ్యక్షా? ఇప్పటికైనా మీలో మార్పు వచ్చిందా అంటే మీలో మార్పు రాలేదు. ఆనాటి ముఖ్యమంత్రి నీతి నియమాలు ఉల్లంఘించి బిజెపి మంత్రితో సంబంధాలు పెట్టుకుని ఓబుళాపురం ఇస్తారు. మంత్రులు అందుకు సహకరిస్తారు. ఈనాటి ముఖ్యమంత్రి.. పోలవరం అధ్యక్షా.. రూ. 4700 కోట్ల రూపాయల టెండర్లని అర్హత లేని షూ కంపెనీకిచ్చి, నమస్తే తెలంగాణాలో ఎవరైతే పార్టనర్ వున్నాడో ఆయనకి అప్పజెప్పాడంటే ఎక్కడికి పోతోంది ఈ రాష్ట్రం? రాజకీయాలకు విలువలు లేవా అని అడుగుతున్నాను. ఫైల్స్ మీ ముందు పెట్టమన్నాం, మేం ఎస్టాబ్లిష్ చేస్తామని చెప్పాం. ఫైల్స్ మీ ముందు పెట్టకుండా టెండర్స్ క్యాన్సిల్ చేశారు. దొంగలు పట్టుబడి దొంగసొత్తు పట్టుబడినంత మాత్రాన కేసు మాఫీ కాదు. అందుకనే నేను డిమాండ్ చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్ట్ డీటెయిల్స్ అన్నీ స్పీకర్ సమక్షంలో పెట్టాలి. ఏం జరిగిందో వాస్తవాలు ప్రజానీకానికి తెలియాలి. ఆ రోజు ముఖ్యమంత్రి ఒక మాట చెప్పాడు. రూ. 600 కోట్లు ఆదాయమన్నారు. ఒక్క రూపాయికే కిలో బియ్యమిస్తామన్నాడు. ఈ రోజు నేను అడుగుతున్నాను. ఏమయ్యింది ఆ మాట? ఆ రోజు మీకు ఫైలు వచ్చిందా లేదా? వస్తే మీరు ఎందుకు సంతకం పెట్టారు? మరి ఈ రోజు ఎందుకు టెండర్లు క్యాన్సిల్ చేశారో ముఖ్యమంత్రి చెప్పాల్సిన అవసరమున్నది. ఆ రాజంను తీసుకునిపోయి గులాంనబీ ఆజాద్‌తో మాట్లాడించి రాయబారాలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. అందుకునే అడుగుతున్నాను. ఈ రోజు రాష్ట్ర ప్రతిష్ట పోయింది. అసలు ప్రభుత్వం లేని పరిస్థితికి వచ్చింది.

మ. 3.10

ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన అవసరం బాధ్యత మనందరి పైన ఉంది. మీరు, మేము ముఖ్యం కాదు, భావి తరాలు ముఖ్యమని గుర్తు పెట్టుకోవాలి. అందుకని ఈ రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితి , అస్థిరత్వం ఏర్పడింది. దానికి కారణం కూడా మీరే.

తెలంగాణా విషయంలో మేము అనేక సార్లు చెప్పాము. మేము చాలా స్పష్టత ఇచ్చాము. అధికారం మీ చేతులలో ఉంది. రాష్ట్రంలో, కేంద్రంలో మీరు అధికారంలో ఉన్నారు. ఆ బాధ్యత మీది. అనేక విషయాలలో మేము చెప్పినా మీరు వినకుండా మీరు మీ ఇష్టం వచ్చిన ప్రకారం చేసే పరిస్థితికి వచ్చారు. మేము కౌన్సిల్ వద్దని చెప్పాము. మీరు కౌన్సిల్ పెట్టారు. ఉస్మానియా యూనివర్సిటీ విధ్యార్థులపై పెట్టిన కేసులు తీసి వేయమని చెప్పాము. ఇంతవరకు మీరు తీసి వేయలేదు. పిల్లల జీవితాలతో ఆడుకోవద్దు. ఉద్యమాలలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఉద్యోగస్తులకు హామీలు ఇచ్చారు. ఆ హామీలన్నీ నెరవేర్చండి. తెలంగాణా విషయంలో మేము చెప్పవలసింది ఎప్పుడో చెప్పాము. నిర్ణయం చేయవలసింది కేంద్రం . కేంద్రం నిర్ణయం చేసి సత్వరమే ఈ రాష్ట్రంలో ఉన్న అనిశ్చిత పరిస్థితిని తొలగించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత ఉంది. ఆ విషయంలో కేంద్రం ముందుకు రావాలని కోరుతున్నాము. పదే పదే రాజకీయ ఎజెండా పెట్టుకొని మా మీద తప్పు చూపించాలని చూస్తున్నారు. ఎన్నోసార్లు మీ పార్టీ ప్రయత్నం చేసింది. తెలుగు దేశం పార్టీని ఎవరూ దెబ్బతీయలేరు. ఎవరైనా దెబ్బ తీయాలంటే వాళ్లే దెబ్బ తింటారు తప్ప ఇంకొకటి కాదు.

ఈ గవర్నర్స్ అడ్రస్‌ను ఎందుకు ఆమోదించలేక పోతున్నామంటే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నడి వీధులలో తాకట్టు పెట్టారు. నేను ముగించే ముందు మీకు, స్పీకర్‌గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు జరుగుతున్నాయి. కొన్ని రూమర్సు కూడా ఉన్నాయి. వాటి గురించి నాకు తెలియదు. దానికి సంబంధించి ప్రభుత్వం యాక్షన్ తీసుకోవాలి. మనం ఆ మహానుబావుడి రుణం తీర్చుకోవాలి. ఆయనకు గౌరవం ఇవ్వాలి. అందుకే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం పెట్టవలసిన అవసరం ఉంది. ఆయన స్ఫూర్తి గురించి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. దానికి మీనమేషాలు లెక్క పెట్టవద్దు. మీరు, స్పీకర్‌గారు అనుకొని మాట్లాడుకొని, అన్ని పార్టీల వారితో మాట్లాడి వీలైనంత త్వరలో అంబేద్కర్ విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

'తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం ఈ రాష్ట్రాన్ని కాపాడు కుందాం అని' మేము ఒక స్లోగన్ ఇచ్చాము. ఎక్కడికి వెళ్లినా ప్రజలు నిరాశ నిస్పృహలతో ఉన్నారు.

('అనిశ్చిత పరిస్థితుల నుండి రాష్ట్రాన్ని – కాపాడుకుందాం, కాపాడుకుందాం '

'అసమర్థ పాలన నుండి రాష్ట్రాన్ని – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'పేదరికం కోరల నుండి దళితులను, బలహీన వర్గాలను – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'నిరుద్యోగ రక్కసి నుండి యువతరాన్ని – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'కష్టాల కడలి నుండి కర్షకులను – కాపాడుకుందాం, కాపాడుకుందాం '

'ప్రభుత్వ నిర్లక్ష్యం నుండి చేతి వృత్తులను, వెనుకబడిన వర్గాలను – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'దోపిడీ నుండి గిరిజనులను – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'వివక్షత నుండి మహిళలను – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'గజదొంగల నుండి గనులను కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'మద్యం మాఫియా నుండి రాష్ట్రాన్ని – కాపాడుకుందాం, కాపాడుకుందాం'

'భావితరాల భవిష్యత్‌ను – కాపాడుకుందాం, కాపాడుకుందాం' అని తెలుగు దేశం సభ్యులు నినాదాలు చేశారు.)

అందుకని అధ్యక్షా, ఆ కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోలేదు కాబట్టి గవర్నర్‌గారి అడ్రస్‌ను మేము సమర్థించ లేకపోతున్నాము.

(టిడిపి సభ్యులు బల్లలు చరిచి, చప్పట్లు కొట్టారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మద్దతు తెలిపే బదులు ప్రధాన ప్రతిపక్షం కొన్ని అంశాలను ప్రస్తావించారు. సాంప్రదాయం ప్రకారం సభా నాయకులు ముఖ్యమంత్రిగారు దానికి సమాధానం చెబుతారు. ప్రతిపక్షం వారు కొన్ని ఊహించుకొని చెబుతున్నటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించి చెప్పడం సరైంది కాదు. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు. దానికి సంబంధించి నేను జోక్యం చేసుకోను. ఈ సందర్భంగా చంద్రబాబుగారు నా గురించి ఒక విషయం ప్రస్తావన చేశారు. అది నా పర్సనల్ విషయం . చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకులుగా మాట్లాడినప్పుడు కొన్ని వివరాలను తెప్పించుకొని మాట్లాడుతారు. కొంతమంది విషయాలు తెలుసుకోకుండా లేకిగా మాట్లాడరనే భావనతో నేను ఉన్నాను. అయినా ఆయన మాట్లాడారు. అయినా తప్పు పట్టను. వెనుక ఉన్న వాళ్లు ప్రోత్సహించవచ్చు. జిల్లాలో ప్రధానంగా రాజకీయ శత్రువులు ఉంటారు కాబట్టి ప్రచారం వస్తుందని చెప్పమని అంటే చెప్పి ఉండవచ్చు. వారు వినవచ్చు, వినకపోవచ్చు. నాకు సంబంధం లేదు. వారు వినకపోయినా నాకు బాధ లేదు. ప్రజలకు సంబంధించి నేను తప్పు చేశానని అన్నారు. అది తప్పని, ఫ్యాక్ట్స్ చెప్ప వలసిన అవసరం ఉంది. ఇతర విషయాల జోలికి పోను. నా కుమారుడి వివాహం ఫిబ్రవరి

11వ తేదిన జరిగింది. దానికి సంబంధించిన రిసెప్షన్ 19వ తేదిన ఏర్పాటు చేసుకున్నాము. సహజంగా జిల్లాలో ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం ఉన్న వ్యక్తిని కాబట్టి భారీయెత్తున జరుగుతుంది కాబట్టి ఆ స్థలం ఎంపిక చేయడం కోసం నా సహచరులతో, బంధువులతో చర్చించి డిగ్రీ కాలేజి స్థలాన్ని గుర్తించడం జరిగింది. డిగ్రీ కాలేజిని ఈ పర్పస్‌కు ఇవ్వమని తే.24.9.11న దరఖాస్తు ఇవ్వడం జరిగింది. తే.26.9.11న వారు మాకు పర్మిషన్ ఇచ్చారు. మేము అప్లికేషన్ ఇచ్చిన రోజునే ప్రిన్సిపల్‌గారు కమీషనర్‌కి పంపించి అక్కడి నుండి ఫ్యాక్స్ మెసేజ్ వస్తే మాకు పర్మిషన్ ఇచ్చారు. దానికి సంబంధించి యూజర్స్ ఛార్జెస్‌ను ఆ రోజే మేము చెల్లించడం జరిగింది. రిమెయినింగ్ ఏమైనా ఉన్నా, డ్యామేజెస్ ఉన్నా మరల చెల్లిస్తామని చెప్పడం జరిగింది. మున్సిపల్ నీరు వాడాము. కాబట్టి యూజర్ ఛార్జెస్ ప్రకారం మేము డబ్బు చెల్లించాము. ఫైర్ సర్వీసెస్ వాడాము. దానికి సంబంధించి కలెక్టర్ వద్ద పర్మిషన్ తీసుకొని డబ్బు కట్టాము. నేను రాజకీయాలలో ఉన్న వాడిని. అనేక విషయాల గురించి ప్రస్తావన చేసి ఇతరులను నిలదీసే అవకాశం ఉన్న వాడిని. నేను తప్పు చేయడానికి అవకాశం లేదు. సహజంగా దానికి కట్టుబడి ఉండాలనే మనస్తత్వం కలవాడిని.

మీరు చెప్పిన పరీక్ష నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు? జనవరి 7వ తేదిన విఆర్ఓ పరీక్ష ఫిబ్రవరి 19వ తేదిన జరపాలని నిర్ణయం తీసుకున్నారు. 7వ తేదిన పరీక్ష గురించి అనౌన్స్ చేశారు. సభ్యులు కొన్ని విషయాలను తెలుసుకోవాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో 99 సెంటర్సును గుర్తించారు.

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

వారు మాట్లాడితే విన్నాము కదా. గాబరా దేనికి? ఒక్క జిల్లాలో 23,616 మంది విఆర్ఓ అభ్యర్థులు పరీక్షకు కూర్చున్నారు. ఈ పద్ధతిన ఒక సబ్ కమిటీ క్రింద రెవిన్యూ మంత్రిగారి అధ్యక్షతన కూర్చుని చేశాము. పరీక్షలు పారదర్శకతతో ఉండాలని ఒక విశ్వ విద్యాలయానికి పేపర్ సెట్ చేసే కార్యక్రమం, ఇంకొక విశ్వ విద్యాలయానికి పరీక్ష కండక్ట్ చేసే అవకాశం కల్పించి, చాలా పకడ్బందీగా, ఎక్కడా లోపాలు లేకుండా చేయడం జరిగింది. జెఎన్‌టియు వారు ఎగ్జామినేషన్ కండక్ట్ చేశారు. అప్లికేషన్సు తీసుకోవడం, డౌన్ లోడ్ చేయడం ప్రతి సెంటర్‌కు ఏ విద్యార్థి ఎక్కడ ఎగ్జామ్ వ్రాయాలనే డెసెషన్ జెఎన్‌టియు చేస్తుంది. రెవిన్యూ అధికారులు చేసే కార్యక్రమం కాదు. ఈ 90 సెంటర్లలో 22 సెంటర్లు శ్రీకాకుళం ఊర్లో పెట్టారు. 6692 మంది అప్లికెంట్సు శ్రీకాకుళం టౌన్‌లో ఎగ్జామ్ వ్రాశారు. ఈ విషయం మీకు తెలియదు. ఎవరో ఒక పేపర్ వారు వ్రాస్తే సహజంగా దానిని కొంతమంది నమ్ముతారు. కొన్ని సందర్భాలలో నేను ఫ్యాక్ట్స్ మాట్లాడుతాను. దానికి మీకు బాధ కలుగవచ్చు. దానికి ఏదైనా మాట్లాడవచ్చని తయారై పోతే మీరు దొరికి పోతారు. అది గౌరవంగా ఉండదు. ఈనాడు, సాక్షి పేపర్‌లలో కూడా వ్రాశారు. నేను దానిని

ఖండించలేదు. అనేక ఛానల్సు వారు ప్రకటించారు. మీరు అది నిజమని నమ్మి దొరికిపోయారు. అందువల్ల తప్పు చేశారు. ఏమీ తెలుసుకోకుండా మాట్లాడారు. అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. ఇంకో వ్యక్తి ఇక్కడ సెంటర్ ఉందని అంటారు. 6692 మంది విద్యార్థులు శ్రీకాకుళంలో పరీక్ష వ్రాశారు. విశ్వ విద్యాలయం వారు జంబ్లింగ్ విధానంలో ఏ విద్యార్థి ఎక్కడ వ్రాయాలో నిర్ణయించారు. యాక్సిడెంట్ జరిగి చనిపోయిన వ్యక్తి మా జిల్లా వాడు. మాజిల్లా వ్యక్తి ఎవరైనా చనిపోతే మాకు సానుభూతి ఉంటుంది. సాయం చేయాలని ఉంటే సాయం చేయవచ్చు, చేస్తాము కాని ఆ విధంగా ఆపాదించడం సరి కాదు.

మ.3.20

ఏదైనా సాయం చేస్తాం కూడా. అది నువ్వు ఆపాదించి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం కరెక్ట్ కాదు. ఆ అభ్యర్థికి జంబ్లింగ్‌లో ఇచ్చాపురంలో సెంటర్ పడింది. అతను ఇచ్చాపురం వెళ్లాలి. ఇచ్చాపురం అభ్యర్థి రణస్థలంలో పరీక్ష రాస్తాడు, రణస్థలం అభ్యర్థి పాలకొండలో పరీక్ష రాస్తాడు. పరీక్షలు పారదర్శకంగా జరగడానికి, లోపాలు లేకుండా జరగడానికి ప్రభుత్వం ఎంపిక చేసుకున్న ఒక పద్ధతి ఇది. మెరిట్ ఉన్న అభ్యర్థులు ఎంపిక కావడానికి ఒక పద్ధతి ప్రకారం ఇది జరిగింది. దీని గురించి బయట కొంత మంది మాట్లాడారు. మల్లేష్ గారూ క్షమించండి. నాకు కమ్యూనిస్ట్ నాయకులంటే కొంత అభిమానం, ప్రేమ ఉండేది. దేశభక్తి కలిగిన వారని, సందర్భం వచ్చినప్పుడు నిజాయితీగా మాట్లాడతారని అనుకునేవాడిని. మీ నారాయణ గారి మాటలు ఏమిటి? ప్రధాన మంత్రి గారిని ఉరితీస్తానంటారా? ఎవరిని పడితే వాళ్లను ఉరితీసేస్తారా? మీ సమావేశాలలో ఇలాంటి విషయాలు మాట్లాడతారా? మీరు ఏదైనా స్టడీ చేశారా? రాఘవులు గారు మాట్లాడితే కొంత వాస్తవం ఉంటుంది. లేకిగా మీ నారాయణ గారు మాట్లాడారు. ఒక సీనియర్ లీడర్‌ని, లా అబైడింగ్ పీపుల్‌ని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ధర్మం కాదని మనవి చేస్తున్నాను. నేనూ ఆయన లాగ మాట్లాడగలను కాని ఆయన లాగ దిగజారిపోవడానికి నేను సిద్ధపడను. ఆయన లాగ విమర్శించగలను. ఏమిటండి? నాకు ఎలా ఆపాదిస్తారు? అలాంటి సమావేశాలలో లేని విషయాలు మాట్లాడతారు. రమ్మనండి మీ పార్టీ వారిని, శ్రీకాకుళంలో డయాస్ పెట్టి మాట్లాడదాము. ఈ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదని మనవిచేస్తున్నాను. మన విలువలు, మనం మాట్లాడిన మాటలు మీదే ఆధారపడి ఉంటుంది. ఏమిటి ఆ ఆరోపణలు? అంత లేకి వాళ్లము కాదని మనవిచేస్తున్నాను. చట్టాలకి, నియమనిబంధనలకి కట్టుబడి ప్రజాజీవితంలో ఉండాలనుకునేవాళ్లము మేము. నారాయణ గారి లాగ దిగజారిపోవాలనుకోవడం లేదు. ఇష్టానుసారం అతను మాట్లాడితే ఎలా? కాంగ్రెస్ పార్టీ అంత తక్కువ కాదని మనవిచేస్తున్నాను. కొంతమందే కార్యకర్తలు కలిగిన మీరే అట్లావుంటే , కోట్ల మంది కార్యకర్తలు కలిగిన మేము ఏమైపోవాలి? ఇది కరెక్ట్ కాదు. కమ్యూనిస్ట్ పార్టీల గౌరవాన్ని పెంచేటట్లు నారాయణ గారి ప్రవర్తన ఉండాలి తప్ప దిగజారిపోయి

లేకిగా మాట్లాడకూడదని మనవి చేస్తున్నాను. అతనే కాదు, ఎవరైనా ప్రత్యక్షంగా వ్యక్తుల మీద ఆరోపణలు చేస్తున్నప్పుడు సరైన సమాచారంతో ఉండాలి, తగిన సమాచారంతో మాట్లాడాలి. అనవసరంగా బురదజల్లి వెళ్లిపోతే ఎవరూ ఊరుకోరు. నాకు నోరు ఉంది, మేము మాట్లాడగలము. గంటల తరబడి మాట్లాడగలము. చంద్రబాబు గారికి, వారి పార్టీ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే, ఇప్పటికైనా వాస్తవం తెలుసుకోమనండి. వారికి జిల్లాల నుండి తప్పుడు ఫీడ్‌బ్యాక్ ఇచ్చిన వారిని ఊరికే ఉండమనండి. ఊరికే అనవసరంగా కాగితాలు పట్టుకొని గవర్నర్ గారి దగ్గరకు పారిపోవడం ఏమిటి? ఇది కరెక్ట్ కాదు. రైట్ టు ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ కింద సమాచారాన్ని తెప్పించుకొని వాస్తవాలను చూడవచ్చని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ-గ్రామీణ): అధ్యక్షా, గవర్నర్ ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏ ప్రభుత్వానికైనా విజయాలు, వైఫల్యాలు ఉంటాయి. ముందుగా నేను అధికార పార్టీకి సంబంధించిన ఒక వైఫల్యం గురించి చెబుతున్నాను. చేసింది చెప్పుకోలేకపోవడం అనేది ఈ ప్రభుత్వ వైఫల్యం. ఎంతో చేసి, కొంత కూడా చెప్పుకోలేని వైఫల్యాన్ని ఇవ్వాళ ఇక్కడ చూసాము. ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా కనికట్టు లాగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం అనేది చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎంతో బాగా, ఎంతో బ్రహ్మాండంగా చెప్పిన విషయాలవి. బల్ల గుద్ది అబద్ధాలను నిజాలు అన్నట్లుగా నిరూపించడం కోసం మాట్లాడారు. ఎన్నో విషయాలు చారిత్రాత్మకంగా ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పడానికి చాలా ఉదాహరణలున్నాయి. నేను సంస్కరణ వాదిని, ఈ రాష్ట్రంలో సంస్కరణలు తీసుకురావాలి, ఈ రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలు మూసి వెయ్యాలి, వీఆర్ఎస్ పెట్టి ప్రభుత్వ ఉద్యోగులను కుదించాలి, గోల్డెన్ షేక్ హ్యాండ్‌ని ఇచ్చి ఉద్యోగులను తగ్గించాలని ఈ విధంగా చేసిన ప్రభుత్వాలను చూసాము. అది జరిగిన తరువాత అంటే దాదాపు ఏడెనిమిది సంవత్సరాల తరువాత, ఒక రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి లక్షా పదహారు వేల ఉద్యోగాలను భర్తీ చేస్తుందంటే హిస్టరీ అధ్యక్షా. దానిని కూడా సక్రమంగా చెప్పుకోలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందని నేను విమర్శిస్తున్నాను. లక్షా పదహారు వేల ఉద్యోగాలంటే, ten percent of the total strength. రాష్ట్రంలో ఉన్న పది లక్షల ఉద్యోగాలలో పది శాతం ఉద్యోగాలను మళ్లీ నింపడం కోసం నోటిఫికేషన్స్ ఇచ్చింది. ప్రధాన ప్రతిపక్షం వారు అధికారంలో ఉన్నప్పుడు అంటే తొమ్మిదేళ్ల పాటూ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలను నింపింది, ఎన్ని సార్లు నోటిఫికేషన్ ఇచ్చింది? ఒక నోటిఫికేషన్‌కి నిరుద్యోగులు ఏళ్ల తరబడి చకోర పక్షుల్లాగ ఎదురుచూసిన రాష్ట్రం అధ్యక్షా. అలాంటి రాష్ట్రంలో లక్షా పదహారు వేల ప్రభుత్వ ఉద్యోగాలు, అందులో పన్నెండు వేల గెజిటెడ్ ఉద్యోగాలున్నాయి. ఇన్ని ఉద్యోగాలను ఒకేసారి నింపాలనే ప్రయత్నం చేయడం అనేది ప్రభుత్వ వైఫల్యంగా భావిస్తున్నాను. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా ప్రతిపక్ష పార్టీలు బ్రహ్మాండంగా చెప్పుకుంటున్నాయి. చేసింది చెప్పుకోలేని అసమర్థత చాలా దారుణంగా కనిపిస్తోంది. అసలు ఏ శాఖలకు సంబంధించి, ఏ ఉద్యోగాలు

నింపుతున్నారని చూస్తే - హోమ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 20,122, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 27,300, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 8,340, ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 12,844, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 10,306, ఏ.పి.ఎస్.ఆర్.టిసికి సంబంధించి 6509, పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 3100, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 3000, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి 2000, మిగిలిన డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి పదకొండు వేల ఉద్యోగాలు అంటే మొత్తం 1.16 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌ను ఈ ప్రభుత్వం విడుదల చేసింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు)

అధ్యక్షా, ఇది గొప్ప విజయం యువత కోసం, రాష్ట్ర నిరుద్యోగుల కోసం ప్రభుత్వ ఉద్యోగాల్ని భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఖజానా మీద భారం పడుతుందని తెలిసినప్పటికీ భారీగా ఖాళీలను భర్తీ చేయడం కోసం కార్యక్రమాలను టేకప్ చేస్తే కూడా హర్షించలేని పరిస్థితులలో కొన్ని వర్గాలుండం బాధాకరం. ఎందుకంటే, ఒక మంచి కార్యక్రమం జరిగితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. దాని వల్ల మాకు ఇబ్బంది కలుగుతుందనే బాధ వారికి ఉండొచ్చు. మంచిని మంచిగా, చెడుని చెడుగా చెప్పుకోవాలి కాబట్టి ఈ రోజు ఈ లక్షా పదహారు వేల ప్రభుత్వ ఉద్యోగాలను నింపడం కోసం ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని నేను అభినందిస్తున్నాను. ఇంత మంచి కార్యక్రమం చేసినందుకు మీ అందరి తరపున ముఖ్యమంత్రి గారిని, ఈ ప్రభుత్వాన్ని మరొకసారి అభినందిస్తున్నాను. పాత ప్రోగ్రామ్స్ కంటిన్యూ అవుతుంటాయి. చాలా గొప్ప ప్రోగ్రామ్స్ వస్తాయి. రైతులకు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కౌలు రైతులను గుర్తించి వారికి "సాగు రైతు రక్షణ హస్తం" పేరుతో ఒక పథకం, ఇలా ఈ విధంగా ఉన్నాయి. ఎన్ని పథకాలంటే, బహుశ: వాళ్లు స్టడీ చేయలేనట్లుంది. లేకపోతే విమర్శించే అవకాశం దీంట్లో ఉండకపోవచ్చు. ఇందిర జల ప్రభ కార్యక్రమం ద్వారా ఆరు లక్షల ఎస్.సి, ఎస్.టి కుటుంబాలకు మేలు చేసే కార్యక్రమం, రూపాయికి కిలో బియ్యం పథకం ఉన్నాయి. ముప్పై అయిదు లక్షల మందికి రచ్చబండ కార్యక్రమం ద్వారా రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇవ్వడం ముఖ్యమైనది. ఈ రేషన్ కార్డులు, పెన్షన్స్ అన్నప్పుడల్లా నాకు ఒక విషయం గుర్తు వస్తుంది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇవ్వడం అనేది ప్రభుత్వం ప్రజలకిచ్చే వరాలుగా భావించి, కోటి వరాలు అని ఒక కార్యక్రమం గురించి పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇచ్చారు. పేదలకు రేషన్ ఇవ్వడాన్ని కూడా ఒక వరంగా భావించిన ప్రభుత్వం నడిచింది కాబట్టే, దాదాపు ఎనిమిదేళ్ల నుండి మళ్లీ మేము అధికారంలోకి వస్తామని, ప్రభుత్వం మీద ఆక్రోశంతో ఒక నిందాపూరితమైన ప్రసంగాన్ని చాలా సేపు చూసాము. నిర్మాణాత్మకమైన ప్రసంగానికి ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది.

మ.3.30

పూర్తిగా నిందాపూర్వకంగా, తప్పుపట్టే విధంగా తప్ప నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తారనుకుంటే చేయలేదు. లోపాలు ఎక్కడైనా ఉంటాయి. ఒక మంత్రి కుమారుడి వివాహ రిసెప్షన్ గురించి తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడడం ఏమీ బాగా లేదు. కొన్ని కోట్లు వెచ్చించి నిర్మించిన హైటెక్స్‌లో పెళ్లిళ్లు జరగడంలేదా? నేను కూడా కొన్ని పెళ్లిళ్లకు హాజరయ్యాను. హైటెక్స్ దేనికోసం కట్టారు? హైటెక్స్‌ను ఎమ్మార్ సంస్థ నిర్మించింది. ఇపుడు చిన్న చిన్న విషయాలలోకి వెళ్లి పెద్దరికం తగ్గించుకోకూడదు. ప్రభుత్వం నిర్మాణాత్మకంగా చేయకుండా ఉంటే లేదా ఎక్కడైనా లోపాలు ఉంటే అవి చెప్పాలి తప్ప ప్రతి దానినీ విమర్శించకూడదు. రచ్చబండ కార్యక్రమంలో 24 వేల రేషన్ కార్డులు ఇచ్చారు. 5 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చారు. 6 లక్షలు హౌసింగ్‌లో ఇచ్చారు. ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, వారు అధికారంలో ఉండగా ఈ కార్యక్రమాల గురించి ఇన్‌ఛార్జి మంత్రి దగ్గర కొన్ని పెట్టాం, శాసనసభ్యులకు కొన్ని పెట్టామన్నారు. దానిని ఏమంటారు? మీరు కొంచెం కొంచెం చేశారు, తరవాత వచ్చినవారు ఎక్కువ చేస్తున్నారు. ఇన్‌ఛార్జి మంత్రి దగ్గర కొంచెం కొంచెం పెట్టారట, శాసనసభ్యులకు కొద్దిగా ఇచ్చారట. ఎందుకు ఇవ్వాలి అలా? మొత్తం ఇన్‌ఛార్జి మంత్రి దగ్గర ఎందుకు పెట్టకూడదు? ప్రజలనుంచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారికి ఎందుకు ఇవ్వాలి? మీరు దారులు చూపించారు. ఏ దారుల్లో రాజకీయాలు చేయాలో చూపించారు. ఆ రాజకీయాన్ని మిగతావారు ఎక్కువ చేసి చూపించవచ్చు. ఇవాళ గృహనిర్మాణ విషయానికొస్తే ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ఒక్కో నియోజకవర్గానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కోటాగా 500 ఇళ్లు ఇచ్చారు. ఆ 500 ఇళ్ల కోసం ఎవరు ఎక్కడ పైరవీ చేసేవారో, ఎవరెవరిని కలిసి ఇళ్లు కేటాయింపచేసుకున్నారో ఆ రోజు క్షేత్ర స్థాయిలో అందరికీ తెలుసు. ఆ తరవాత శాచ్యురేషన్ విధానాన్ని తీసుకొన్ని అందరికీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఒక్కో నియోజకవర్గానికి 2000 ఇళ్లు ఇచ్చారు. నా నియోజకవర్గంలో 4000 ఇళ్లకు డిమాండ్ ఉంటే ముఖ్యమంత్రి గారిని అభ్యర్థించాను. మా నియోజకవర్గంలో మంజూరైన 2000 ఇళ్లను రాజకీయాలకు అనుగుణంగా కార్యకర్తలకు ఎక్కడా ఇవ్వలేదు. కావాలంటే వెళ్లి ఎక్కడైనా పరిశీలించండి. ముందుగా ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చాం, తరవాత బీసీలకు ఇచ్చాం, ఇంకా మిగిలిపోయి ఉంటే అపుడు ఇతరులకు ఇవ్వమని చెప్పాం.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ టి.వి.రామారావుచే అంతరాయం)

రామారావు గారూ, రండి చూద్దాం. ఎస్సీ, ఎస్టీలకు మొత్తానికి శాచ్యురేషన్ కింద ఇచ్చాం. ఆ తరవాత బీసీలకు ఇచ్చాం. మిగిలి ఉంటే నిర్మాణంలో ఉండి బిల్లులు ఆగిపోయిన వాటికి ముందు ఇచ్చి మిగిలిన వాటికి తర్వాత పరిశీలిద్దామని నిర్ణయం తీసుకొన్నాం. హౌసింగ్ యూనిట్ కాస్ట్ పెంచింది ఎవరు? 1995-2004 మధ్య యూనిట్ కాస్ట్ కేవలం రూ.1700 ఉంది. 1995-2004 మధ్య ఎన్ని ఇళ్లు ఇచ్చారు?

2004-2011 మధ్య ఎన్ని ఇళ్లు ఇచ్చారు? 1995-2004 మధ్య యూనిట్ కాస్ట్ రూ.22,500 ఉంటే 2004-2011 మధ్య దానిని రూ.45,000లకు పెంచాం. అదే కాకుండా ఎస్సీ, ఎస్టీలకు అడిషనల్‌గా రూరల్‌లో రూ.25,000, అర్బన్‌లో రూ.45,000 ప్రభుత్వం పెంచింది.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

మీరు వినండి, మీకు తెలియదని చెబుతున్నాను. తెలిసి అడిగినా కూడా ఏమి చెబుతాం? మేం అబద్ధాలు చెప్పడంలేదు. ఉన్న విషయాలే చెబుతున్నాను. గృహనిర్మాణ పథకం చాలా బ్రహ్మాండంగా అమలవుతోంది. గృహ నిర్మాణ పథకం కింద మాకు 2000 ఇళ్లు కావాలని అడగండి, దానిలో లోపాలేమైనా ఉంటే, ఎంపిక ప్రక్రియలో ఏమైనా సమస్యలంటే అవి చెప్పాలి తప్ప ఏదో ఒక కాగితం తీసుకొచ్చి ఆ కాగితం ఎవరిచ్చారో, దానిమీద ఎవరు సంతకం చేశారో, ఏమి జరిగిందో తెలియదు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

దానిని తీసుకొచ్చి దానిమీద సభలో ఇంత సేపు చర్చ పెట్టడం ఏ మాత్రం భావ్యం కాదు. కచ్చితంగా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందాలి. ముఖ్యమంత్రి గారిని మేం కొంత మంది శాసనసభ్యులం కలిసి అడిగాం. మీరు నియోజకవర్గానికి 2000 ఇళ్లు ఇచ్చారు, ఎక్కడైనా ప్రయారిటీ ప్రకారం కొంత మందికి ఇవ్వాల్సి వస్తుందేమోనని కోరితే, ఆన్‌లైన్‌లో ఉన్న పేరు తప్ప ఇతరులకు ఎవరికీ కూడా ఇవ్వడానికి వీలు లేదని కచ్చితంగా చెప్పారు. అధికారంలో ఉంటే ఒక మాట, అధికారంలో లేకపోతే మరో మాట మాట్లాడగలిగిన నాయకులు ఈ రాష్ట్రంలో ప్రజలను భ్రమలలోకి తోయాలని అనుకుంటున్నారు.

టూరిజం విషయానికొస్తే, భవానీ ద్వీపం గురించి రోజూ మాట్లాడుతున్నారు. ఎవరెవరికో అంటగడుతున్నారు, చివరికి మా నాయకుడు చిరంజీవి గారికి కూడా అంటగట్టే ప్రయత్నం చేశారు. భవానీ ద్వీపం ప్రైవేట్‌పరం చేయాలని నోటిఫికేషన్ ఇచ్చిందెవరు? భవానీ ద్వీపం ప్రైవేట్‌పరం చేయడాన్ని మీరు వ్యతిరేకిస్తున్నారా, ప్రైవేటైజేషన్ ప్రొసీజర్‌ను వ్యతిరేకిస్తున్నారా? భవానీ ద్వీపం గురించి కొన్ని సంగతులు చెప్పాలి. హైయస్ట్ బిడ్డింగ్ వేసింది ప్రత్యూష ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ. దానిలో గంటా శ్రీనివాసరావు గారు ఉన్నారని వారిని విమర్శించడం కోసం, చిరంజీవి గారిని విమర్శించడం కోసం మాట్లాడుతున్నారు. దానిలో సెకండ్ హైయస్ట్ బిడ్డింగ్ వేసింది ఎవరు? లింగమనేని శ్రీనివాసరావు. ఆయన విజయవాడ పార్లమెంట్ సీట్ కోసం పోటీపడిన వ్యక్తి. ఆయన ఇంటిలోనే తెలుగుదేశం పార్టీ ఆఫీసు నడుస్తున్నది. ఆయనకు బిడ్డింగ్‌లో వచ్చి ఉంటే మీకు భవానీ ద్వీపం విషయం బాగా జరిగినట్లు, లేకపోతే ఇలా చేయడం ఎంతవరకు సమంజసం? ఎందుకీ ద్వంద్వ ప్రమాణాలు? భవానీ ద్వీపం

విషయంలో ఎన్విరాన్‌మెంటల్ ప్రాబ్లమ్ ఉంటే మీ నాయకులను ఎందుకు ప్రోత్సహించారు? వారిని బిడ్డింగ్‌లో పాల్గొనవద్దని, మానివేయమని చెప్పవచ్చు కదా! ప్రైవేటైజేషన్ చేసిందెవరు?

(తెలుగుదేశం సభ్యులు శ్రీ టి.వి.రామారావుచే అంతరాయం)

తెలిసి తెలియకుండా మాట్లాడడం కాదు. ప్రతి దానిని రాజకీయం చేయాలనే ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు అన్ని రంగాల గురించి అనర్గళంగా మాట్లాడుతూ చెప్పే ప్రయత్నం చేశారు. వ్యవసాయం మీద మాత్రం చెప్పలేకపోయారు. ఇపుడు కొత్తగా రైతు పోరుబాట పట్టి అధ్యయనం చేసే ప్రయత్నంలో ఉన్నారు కాబట్టి అంత అథెంటికేటెడ్‌గా మాట్లాడలేకపోయారు.

ఈ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇవ్వకపోవడం వల్ల నేను అధికారం కోల్పోయాను గానీ మీ ఘనత కాదని చంద్రబాబు నాయుడు గారు ఇంతకు ముందు మాట్లాడుతూ చెప్పారు. కానీ ఉచిత విద్యుత్ ఒక్కటే కాదు, అప్పటికి తొమ్మిది సంవత్సరాల పాటు ఎన్నో వింతలు, విశేషాలు, విడ్డూరాలు చూసిన ప్రజలు నిర్ణయం తీసుకొన్నారు. ఆ విషయం వేరు. ఉచిత విద్యుత్ ఇవ్వడానికి ముందు వరకు విద్యుత్ బకాయిలు రూ.1250 కోట్లు ఉంటే ఆ మొత్తాన్ని రద్దు చేశారు. రైతులకు సంబంధించిన విషయానికొస్తే 1995లో రైతులకు అందించే రుణాలపై వడ్డీ శాతం 14శాతం ఉంటే 2004లో 11శాతం ఉంటే 2011లో దానిని ప్రభుత్వం సున్నా శాతానికి తెచ్చింది. పంట రుణాల విషయానికొస్తే 1995లో 28లక్షల మంది రైతులకు రూ.144 కోట్లు రుణాలందిస్తే, 2011లో 98లక్షల మందికి రూ.31,000 కోట్లు రుణాలు ఈ ప్రభుత్వం ఇచ్చింది. ప్రభుత్వం వ్యవసాయదారుల రుణాలను దాదాపు రూ.11,543 కోట్లను రద్దు చేసింది. ఏదైనా విపత్తులు వచ్చినపుడు పంటలు నష్టపోతే హెక్టారుకు రూ.1500 నష్టపరిహారం అందిస్తే ముఖ్యమంత్రి గారు దానిని హెక్టారుకు రూ.6000 పెంచారు. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కింద దాదాపు రూ.750కోట్ల రైతులకు అందింది.

మ.3.40

ప్రభుత్వం ఎంతో చేసినా సరిగా చెప్పుకునే పరిస్థితి లేదు. అధ్యక్షా, 1994 – 2004 సంవత్సరాలకు మధ్య వ్యవసాయానికి సంబంధించి ఇన్సూరెన్సు క్రింద కేవలం రూ.916 కోట్లు ఈ రాష్ట్రంలో వచ్చింది. 2004 – 2009 సంవత్సరాలకు మధ్య రూ.3514 కోట్లు వచ్చింది. ప్రకృతి విపత్తులకు సంబంధించి 1995 – 2004 సంవత్సరాలకు మధ్య మొత్తం రూ.2691 కోట్లు నిధులు రిలీజ్ కాగా 2004-2011 మధ్య రూ.6527 కోట్లు రిలీజ్ అయ్యాయి. అంటే ఇవన్నీ స్టేటస్ చెబితేనే చంద్రబాబు నాయుడు గారికి అర్థమవుతుందని చెబుతున్నాను. ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన తరువాత నేను ఎందుకు మాట్లాడుతున్నానంటే ఉన్నది

లేనట్లు, లేనిది ఉన్నట్లుగా చేసే ప్రయత్నం చాలా పకడ్బందీగా తెలుగు దేశం పార్టీ చేసింది. ఆ విషయంలో సక్సెస్ కూడా అయ్యామని విజయ గర్వంతో బయటకు వెళ్లడం కూడా చూసాను. అధ్యక్షా, చిన్న చిన్న విషయాలు వదిలేసి ఈ రాష్ట్ర భవిష్యత్తు పైన, రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ఆకాంక్షలు తీర్చే విషయంలో ప్రతిపక్షాలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అట్లా లేని పక్షంలో ఈ రాష్ట్ర ఇమేజ్ ఇతర ప్రాంతాల్లో దెబ్బతినే అవకాశం ఉంటుంది.

అధ్యక్షా, గత సంవత్సరం నుంచి చూస్తే ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో ఉద్యమాలు జరిగాయి. అయినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ పట్ల ప్రజల్లో గానీ, బయట ప్రాంతాల్లో గానీ ఏ మాత్రం ప్రతిష్ట మసిబారలేదనడానికి మొన్న జరిగిన బిజినెస్ సమ్మిట్ ఒక ఉదాహరణ. ఇంకా లక్షల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం కోసం పారిశ్రామికవేత్తలు గానీ, పెట్టుబడిదార్లు గానీ ఈ రాష్ట్రం వైపు చూస్తున్నారంటే ప్రభుత్వం ఇచ్చిన భరోసా, ఈ రాష్ట్రంలో ఇచ్చిన వనరులు ఇవన్నీ ఒక కారణం. ఏదైనా సరే మనం ఒక వేలు చూపించినప్పుడు మూడు వేళ్లు మన వైపు చూపిస్తాయి. దయచేసి నేను ఒక్కటే కోరుతున్నాను. ఇంటర్నల్‌గా మీరు ఎన్నైనా మాట్లాడండి. ఈ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మాత్రం దయచేసి మనం మాట్లాడటానికి చొరవ చూపించ వద్దని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఏదైనా ఒక విపత్తు వచ్చినప్పుడు, ఒక నష్టం జరిగినప్పుడు దాన్నుంచి గుణపాఠం నేర్చుకోవాలి. మా తూర్పు గోదావరి జిల్లాలో గత సీజన్‌లో క్రాప్ హాలిడేను కొన్ని మండలాల్లో ప్రకటించినప్పుడు ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు, గేలి చేశారని ప్రతిపక్షాలు కామెంట్ చేసాయి. పట్టించుకోకపోవడం కాదండీ, వచ్చిన అవకాశాన్ని పూర్తిగా రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు ప్రయత్నం చేసాయి. ఈ విషయం అక్కడ అందరికీ తెలుసు. క్రాప్ హాలిడే అయిపోయింది. మళ్లీ రైతులు పంటలు వేసుకున్నారు. మీకేమన్నా కష్టముందా, మీ పరిస్థితి ఏమిటని ప్రతిపక్షాల నుంచి వాళ్లెవరన్నా రైతులను అడిగారా? ప్రభుత్వం  జరిగిన ఒక నష్టాన్ని పూరించడం కోసం రైతుకు ఇంకా బెనిఫిట్ చేయడం కోసం ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందని అడిగితే గోడౌన్లు లేవు, తద్వారా మార్కెటింగ్ వ్యవస్థ లేదు, తద్వారా రైతుకు రెమ్యునరేటివ్ ప్రైస్ రాలేదు కాబట్టి రైతులు agitation mode లోకి వెళుతున్నారని తెలిసి 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్ధ్యం కలిగిన గోడౌన్లను ఈ ఒక్క సంవత్సరంలోనే నిర్మించడం కొరకు ప్లాన్ చేశారు. ఒక దెబ్బ తగిలినప్పుడు దాన్నుంచి ఎలా స్వాంతన పొందాలి, తరువాత భవిష్యత్తులో కూడా తిరిగి అలాంటి ఇబ్బందులే రాకుండా ఎలా చూడాలనేది ముఖ్యం. తప్పులు చేయడం, పొరపాట్లు చేయడం సహజం. కానీ చేసిన తప్పు తిరిగి చేయకూడదు. మీరు (తెలుగు దేశం పార్టీ నుద్దేశించి) ఏమీ చేయకుండానే చేసామని చెప్పుకునే ప్రయత్నం చేయడం వలన ప్రజలు భ్రమల్లో ఉంటారని, మీరు అనుకోవడం వల్ల మీకు పెద్ద ప్రయోజనం సిద్ధించదని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నేత ఒక విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తారేమోనని అనుకున్నాను. రైతాంగం ఒత్తిడిలో ఉంది, వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగి పోయాయి. దీన్ని అధిగమించాలంటే మీ ద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతుకి కూలీ ఖర్చులు ఈ పథకం నుంచి ఇవ్వ గలిగితే కొంత బెనిఫిట్ అవుతుందనే ఉద్దేశంతో మేమున్నాం. దాన్ని ముఖ్యమంత్రి గారు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లే ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

(టిడిపి సభ్యులచే అంతరాయం)

కార్యకర్తలకి ఈ రాష్ట్రంలో ఇచ్చిన దాన్ని పనికి ఆహార పథకం అంటారు. ఆ పథకంలో బియ్యాన్ని చాలా బ్రహ్మాండంగా దుర్వినియోగం చేసారనేది నేషనల్ స్థాయిలో రిపోర్టులున్నాయి. కాబట్టి కార్యకర్తలకు ఎవరు మేలు చేసారు, కార్యకర్తలకు ఎవరు దోచి పెట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చిందనేది already recorded. పనికి ఆహార పథకంలో మీరు కార్యకర్తలకు మేలు చేయాలనే ప్రయత్నం వల్లనే మీరు(టిడిపి సభ్యుల నుద్దేశించి) ఈ ప్రక్కన కూర్చున్నారు. కాబట్టి కార్యకర్తల గురించి మీరు మాట్లాడవద్దు.

అధ్యక్షా, నేను ఒక సూచన చేస్తున్నాను. రైతాంగానికి సంబంధించి కౌలు రైతుల కోసం ఒక బ్రహ్మాండమైన పథకాన్ని మన ముఖ్యమంత్రి గారు తీసుకు వచ్చారు. కౌలు రైతులను మొట్ట మొదటి సారి గుర్తించిన రాష్ట్రం ఇది. అయితే బ్యాంకర్లు ఇంకా సహకరించడం లేదు, కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదనే ఆందోళన అందరిలో ఉంది. దయచేసి దీనిపైన దృష్టి సారించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. కౌలు రైతులకు సంబంధించినంత వరకూ ఇప్పటి వరకూ కొన్ని జిల్లాల్లో 10 శాతం కూడా రుణాలు అందలేదనేది రిపోర్ట్స్ చెబుతున్నాయి. 9 సంవత్సరాల పాటు రైతులు పంటలు బ్రహ్మాండంగా అమ్ముకున్నారని ఇందాక ప్రధాన ప్రతిపక్ష నాయకులు చెప్పారు. కానీ 9 సంవత్సరాల పాటు పంటలు పండితే గదా అమ్ముకోవడానికి. పంటలు పండక భూములు ఎండి పోయి రైతాంగం చాలా తీవ్రమైన సంక్షోభానికి గురై ఎక్కడ చూసినా కరవు తాండవించింది. ఇంక పంటలు ఎక్కడ పండాయి, ఎప్పుడు అమ్ముకున్నారు?

బీసీ, ఎస్సీ, ఎస్టీల గురించి వారు అనర్గళంగా మాట్లాడారు. బీసీల కొరకు ఆదరణ పథకం పెట్టి ఇస్త్రీ పెట్టెలు ఇవ్వడం కాదు చేయవలసింది. బీసీలకు ఇవాళ ఉద్యోగ, విద్యావకాశాల కొరకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం పెట్టి వందలాది కోట్ల రూపాయలు ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఇస్తున్నది. ఎస్సీ, ఎస్టీల కొరకు కూడా వేలాది కోట్ల రూపాయలు ఇస్తున్నది. ఎస్టీల గురించి వారు మాట్లాడుతున్నారు. మొట్ట మొదటి సారిగా ఎస్టీలను ఫోకస్ చేయడం కోసం శాసన సభలో ఉన్న సుమారు వంద మంది శాసన సభ్యులను అరకుకి తీసుకు వెళ్లి క్షేత్ర స్థాయి పరిశీలన చేయించి అక్కడ దాని పైన ఒక ఫోకస్ చేయించారు.

ఆరోజు ముఖ్యమంత్రి గారు ఆ సందర్భంగా చాలా నిధులను ఎనౌన్స్ చేసారు. దేనికైనా ఒక చిత్తశుద్ధి ఉండాలి. ఆరోజు శాసన సభ్యులు అక్కడకు వెళ్లిన తరువాత తమ నియోజక వర్గ నిధుల నుంచి ప్రతి ఒక్కరూ రెండు లక్షల రూపాయల చొప్పున సుమారు అయిదు కోట్ల రూపాయలు మా వంతుగా మేము కూడా ఖర్చు పెడతామని ముందుకు వచ్చాం. కానీ ఏమి జరిగింది. అరకుకి మీరు యాత్ర ఫిక్స్ చేసిన రోజునే ఇక్కడొక ఆత్మీయ యాత్ర జరిగింది. కొంత మంది శాసన సభ్యులు రాలేక పోయారు. ఏదైనా నిర్మాణాత్మకమైన విధానాల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా సహకరించి ఉంటే బాగుండేదని నేను భావిస్తున్నాను. ఇప్పటికైనా సరే....

(అంతరాయం)

బాక్సైట్ తవ్వకాల గురించి, చీమకుర్తి గ్రానైట్ గురించి మీ అందరి కంటే నాకే బాగా తెలుసు. నన్ను చెప్పమంటే చెబుతాను.

MR.SPEAKER: No cross talking please. కన్నబాబు గారూ మీరు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె.కన్నబాబుః అధ్యక్షా రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకున్న చాలా ఇనిషియేటివ్స్ ఈరోజు ప్రతిపక్షాలకు కంటగింపుగా ఉన్నాయి. సహజంగా వాటిని చూసినప్పుడు వాళ్లు బెంబేలెత్తి పోవడానికి ఆస్కారం ఉంది. ప్రధానంగా వ్యవసాయానికి సంబంధించి గానీ......

(అంతరాయం)

మంచిని మంచిగా చూడటానికి ఇబ్బంది ఏమీ లేదు. అందరూ మీలాగా మాట్లాడరు కదా (టిడిపి సభ్యులనుద్దేశించి). అధ్యక్షా, సుమారు రూ.6,000 కోట్లతో పాడి పరిశ్రమ అభివృద్ధికి మళ్లీ రాష్ట్రంలో పాడి పరిశ్రమ ప్రక్కదారి పట్టకుండా రైతాంగానికి ఉపయోగ పడే విధంగా చేయడానికి ప్రభుత్వం పెద్ద యెత్తున కృషి చేస్తున్నది. నేను ఇంతకు ముందే చెప్పాను, ప్రభుత్వ రంగ సంస్థల్ని మూసేసి, విఆర్ఎస్‌లు ఇచ్చి గోల్డెన్ హ్యాండ్‌ల షేక్ పేరిట చాలా మందిని సాగనంపిన అనుభవాలు చూసాం. డెయిరీలు కూడా అదే సమయంలో మూత పడ్డాయి. ఆ పరిస్థితి నుంచి మళ్లీ కొత్తగా మా గోదావరి జిల్లాలో గోదావరి డెయిరీని ప్రభుత్వం తెరిపించి చాలా బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చే విధంగా రైతాంగానికి మేలు జరిగే విధంగా నడిపిస్తున్నది. ఇలాంటి ఎన్నో ఇనిషియేటివ్స్ తీసుకుని ప్రభుత్వం అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రయత్నం చేస్తుంటే యువతను ప్రోత్సహించడం కోసం ప్రయత్నం చేస్తుంటే అది తట్టుకోలేని వారు రకరకాల విమర్శలు చేసారు.

గవర్నర్ గారు రాష్ట్ర ప్రభుత్వం తరపున చేసిన ప్రసంగంలో ఈ ప్రభుత్వం గురించి ఈ ప్రభుత్వ గొప్పదనం గురించి, ప్రభుత్వం పని తీరు గురించి చాలా విషయాలు చెప్పినప్పటికీ ఇంకా దీన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడుతున్నందుకు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు గానీ లేదా రాజీవ్ యువ కిరణాలు పేరిట యువతకు పెద్ద యెత్తున శిక్షణా కార్యక్రమాలనిచ్చి వాళ్లను మోటివేట్ చేసే కార్యక్రమం గానీ వీటన్నింటినీ ఇంకా పెద్ద యెత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్లవలసిన అవసరం ఉందని నేను భావిస్తూ ఆ దిశగా కూడా ఆలోచించాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వం తరపున మాట్లాడి ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ గారికి నేను ధన్యావాదాలు చెబుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.3.50

శ్రీ కె.సాంబశివ రావు (కొత్తగూడెం)ః అధ్యక్షా, ముందుగా నా సమయాన్ని నేను వినియోగించుకునే ముందు ఇంతకు ముందు రోడ్లు మరియు భవనాల శాఖా మాత్యులు గౌరవనీయులు ధర్మాన ప్రసాదరావు గారు, మాట్లాడుతూ సభలో లేని మా రాష్ట్ర పార్టీ కార్యదర్శి నారాయణ గారి పైన అనేక అనుచితమైన వ్యాఖ్యలు చేశారు. ఆ సందర్భంగా ఆయన బయట, మీరు సభలో(శ్రీ ధర్మాన ప్రసాదరావు నుద్దేశించి) కొద్దిగా నేర్చుకోండి. బయట మాట్లాడే అంశాలు వేరు. సభలో ఏమి మాట్లాడాలో నేర్చుకోండి. సభలో మాట్లాడటం రాని వారు సభలో ఉండటానికి మీకు అర్హత లేదు. సభలో ఏమి మాట్లాడాలో నేర్చుకోండి. సభా మర్యాదలు, ప్రజాస్వామ్య విలువలు, నీతులు తెలుసుకోండి. మిగతా విషయాలు తరువాత మాట్లాడదాం.

MR.SPEAKER: I don't think you need to go into the subject.

శ్రీ కె.సాంబశివ రావు ః అధ్యక్షా, ఛైర్‌లో కూర్చున్న డిప్యూటీ స్పీకర్ గారిని మేము అడిగాం. ఎందువల్లనంటే మా పార్టీని, మా పార్టీ కార్యదర్శి పేరును ఆయన ప్రస్తావన చేశారు కాబట్టి వారు సభలో లేరు కాబట్టి మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి అంటే వారు మీరు మాట్లాడేటప్పుడు దాన్ని ప్రస్తావన చేయండి అని చెప్పారు. అందువలన నాకు ఎలాట్ చేసిన సమయంలో ఈ అంశాన్ని చేర్చకండి.

MR.SPEAKER: It is not your prerogative.

శ్రీ కె.సాంబశివ రావు ః నారాయణ గారు కరీంనగర్‌లో.....

మిస్టర్ స్పీకర్ ః సాంబశివరావు గారూ ఒక్కసారి మీరు వినండి. If you like to go back to the same subject, I cannot allow you to speak. You should come back and speak on the Motion of Thanks to the Governor's Address and the time allotted to you is 20 minutes. అంతే గానీ మీకు ప్రత్యేకంగా సమయం కావాలి ముందు దాని గురించి మాట్లాడతాను, తరువాత దీని గురించి మాట్లాడతాను అంటే భావ్యం కాదు. Please speak on the Motion of Thanks to the Governor's Address.

శ్రీ కె.సాంబశివ రావు ః అధ్యక్షా, ఛైర్‌లో కూర్చున్న మీరు ఏది ఆదేశిస్తే అదే మాకు ఫైనల్. అదే సమయంలో మీకు ముందు ఛైర్‌లో కూర్చున్న వారే మమ్మల్ని మాట్లాడమన్నారు.

MR.SPEAKER: Leave it at that.

శ్రీ కె.సాంబశివ రావుః మీరు అక్కడ కూర్చుని మేము ఏది చెబితే ఆ డైరెక్షన్ మీరు వినాలని ఆ విధంగా డిక్టేట్ చేయడం న్యాయం కాదు. డిక్టేట్ చేయడం న్యాయం కాదు కాబట్టి దయచేసి మాకు అవకాశమివ్వండి. ఎందువల్లనంటే ఇవేళ మా సెంటిమెంట్స్‌ని అదే విధంగా......

MR.SPEAKER: I will not allow you to speak on that subject.

శ్రీ కె.సాంబశివ రావుః మాకున్నటు వంటి హక్కులను కాపాడే బాధ్యతల్లో గౌరవనీయులైన మంత్రి గారు అనేక సార్లు ప్రస్తావన చేశారు కాబట్టి ముందు ఆ అంశానికి సంబంధించి నేను మాట్లాడవలసిన బాధ్యత నా పైన ఉందని నేను మీకు మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: I am reminding you once again. The opportunity given to you is to participate in the Motion of Thanks to the Governor's Address. అంతే గానీ మీరు ఆ సబ్జెక్ట్ పైన వెళ్లి మాట్లాడితే మాత్రం I will not permit you to speak.

SRI K.SAMBASIVA RAO: I have every right to speak.

MR.SPEAKER: I will not allow you to speak on that subject.

SRI K.SAMBASIVA RAO: It is not correct on the part of anybody. I cannot question you. I respect you. But at the same time, whatever choice was given to me earlier by the Deputy Speaker, you please proceed as per that.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ముందు జరిగిన ప్రస్తావన మీద వారు మాట్లాడే ప్రయత్నం చేసినప్పుడు మీరు దానికి కాకుండా గవర్నర్స్ అడ్రస్ పైన ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన మాట్లాడండి అని తమరు అనుమతి ఇచ్చారు. ఆ సందర్భంలో వారు

" మీరు ఈ విధంగా**• చేయడం భావ్యం కాదు " అనే పదాలు వాడటం జరిగింది. ఇది మన సభా గౌరవానికి అలాగే సభాపతి యొక్క స్థానాన్ని గౌరవించే విధానానికి చాలా అప్రతిష్టగా ఉంటుంది. దయచేసి వారు విత్‌డ్రా చేసుకుంటే వారికి కూడా హుందాగా ఉంటుంది. కాబట్టి " **చేస్తున్నారు " అనే పదాన్ని దయచేసి ఉపసంహరించు కోవలసిందిగా సభ్యులను తమరి ద్వారా కోరుతున్నాను. ఒకవేళ వారు గాని విత్‌డ్రా చేసుకోవడానికి ముందుకు రానప్పుడు ఆ పదాల్ని రికార్డుల నుంచి తొలగించాలని తమర్ని కోరుతున్నాను.

శ్రీ కె.సాంబశివ రావు ః నేను మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ ఉందని నేను అనుకోవడం లేదు. I will leave it at that point and I will continue. కానీ ఆ విధంగా ప్రతి దాన్నీ భూతద్దంలో వేసి వెతికే సంస్కారం ఎలా వస్తుందో నాకు అర్థం కావడం లేదు. నేను గవర్నర్స్ అడ్రస్ మీద మాట్లాడుతూ ఈ అంశాన్ని కూడా ఉపయోగించుకుంటాను. I honour your instructions.

సార్ ఇంతకు ముందు గౌరవ మంత్రి గారు, ఆయన చాలా ఆవేశంతో యువకులకు వచ్చే విధంగా అంత కంటే ఆవేశంతో ఆయన మాట్లాడారు. మా విధానాలు వేరైనా ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడే పద్ధతిని నేను ఎప్పుడూ ఇష్ట పడతాను. వాస్తవం చెబుతున్నాను. ఆయన చేసిన కౌంటర్ ఆర్గ్యుమెంట్స్ గానీ లేకుంటే ప్రభుత్వ పక్షాన్ని కాపాడుకుంటూ మాట్లాడే విధానాన్ని గానీ నేను అంగీకరిస్తాను. అదే విధంగా ఆయనలో ఉన్న వాక్చాతుర్యాన్ని నేను ఎప్పుడూ అనేక మందితో మాట్లాడుతూ చాలా చక్కగా మాట్లాడతారని చెబుతాను. ఇవాళ ఎందుకు ఆయన సహనం కోల్పోయారో, ఎందుకు ఆయనకు అంతటి అసహనం వచ్చిందో నాకు తెలియదు. బహుశా నాకు తెలిసి తప్పు చేసిన వాళ్లే అటువంటి అసహనానికి గురవుతారని మనందరికీ తెలిసిందే. నేనైతే ఆ విధంగా భావిస్తున్నాను. తరువాత ఆయన సభలో లేనటువంటి ఒక వ్యక్తి పైన ఆయన పేరు పెట్టి మాట్లాడటానికి ఏ పార్లమెంటరీ సాంప్రదాయం అంగీకరించదు అనే విషయం తెలియనటువంటి సంస్కారం అని అనవచ్చో లేదో గానీ అటువంటి సంస్కారం తెలియనటువంటి వారవుతారని నేను ఎప్పుడూ ఊహించ లేదు. దానికి వారి తరఫున నేనే నా విచారాన్ని తెలియచేస్తున్నాను.

రెండవ అంశం నారాయణ గారు అనేక సందర్భాల్లో అనేక అంశాల మీద మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడిన అంశాల మీద మాట్లాడటానికి ఇది వేదిక కాదు.

మిస్టర్ స్పీకర్ ః సభలో లేని వ్యక్తి గురించి ప్రస్తావన చేసారని మీరే అంటున్నారు. మరి మీరు చేస్తున్నదేమిటి?

---

• Expunged as ordered by the Chair

శ్రీ కె.సాంబశివ రావు ః నారాయణ గారు మా పార్టీ సెక్రటరీ. మేము డిఫెండ్ చేసుకోవాలి కదా? మంత్రి గారు మా పార్టీని విమర్శించారు. మా సెక్రటరీ గారిని విమర్శించినప్పుడు ఆయన సభలో లేనప్పుడు దాన్ని డిఫెండ్ చేసుకోవలసిన బాధ్యత నా పైన ఉందా, లేదా? అందుకని I do not take much time. Let me clarify. Whatever remarks he has made, those remarks must be answered. I just take a few minutes on that.

MR.SPEAKER: I cannot allow you for clarification. I am very clear with you.

SRI K.SAMBASIVA RAO: That is also part of my address on the Motion of Thanks to the Governor's Address.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు "సభలో మాట్లాడే విధానం " , " మంత్రుల యొక్క సంస్కారం" చాలా పెద్ద పెద్ద పదాలు వాడుతున్నారు. నాకేమీ అభ్యంతరం లేదు. కానీ దయచేసి తమరి ద్వారా వారిని కోరేది ఈ సభను దేనితో పోల్చారు. అది మనకు గౌరవమా? అధ్యక్షా, ఈ సభలో మనందరం ఉన్నాం. మీ అధీనంలో నడుస్తున్నాం. ఆ విధమైన పదజాలం ఈ సభా గౌరవాన్ని పెంచుతుందా, సభా గౌరవాన్ని తగ్గిస్తుందా ఒక్కసారి గమనించాలని కోరుతున్నాను.

సా. 4.00

దేశ అత్యున్నతమైన పదవిలో ఉన్నటువంటి భారతదేశ ప్రధానిని గురించి ఏమన్నారు అధ్యక్షా? ఇదేనా శాసన సభ్యులుగా మనం మన సంస్కారాన్ని వెలిబుచ్చే విధానం? మనం రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో ఉన్న ఒక మహిళా ఉద్యోగిని గురించి మనం ఏమి మాట్లాడాం అధ్యక్షా? అదేనా మన సంస్కారం అధ్యక్షా? అదేనా రాజకీయ పార్టీలుగా మనం మాట్లాడే విధానం? ఎలా అధ్యక్షా ఇలా అయితే? పొరాపాట్లు జరుగుతున్నాయి కరెక్ట్ చేసుకోండని తమరు చెప్పినా.. మా లాంటి వాళ్లు తమ ద్వారా చెప్పినా, దానిని వినిపించుకోకుండా అదే విధానాన్ని కొనసాగిస్తూ ఉంటే, అదంతా రికార్డుల్లోకి వెళ్లుతుంటే, ప్రభుత్వ పక్షం నుంచి మేమేమి మాట్లాడ కూడదు. సంస్కారం గురించి మాకు నేర్పించే విధంగా మాట్లాడితే.. ఏది సంస్కారం అవుతుంది అధ్యక్షా? మేము సలహా చెప్పడం సంస్కారం తక్కువ. ఎలా అధ్యక్షా ఇలా అయితే? కనీసం తమరైనా ఈ రోజు మా రెస్క్యూకు రావాలి. ఏదైతే అత్యున్నతమైన స్థానంలో ఉన్న ఈ సభ గురించి, ఈ సభ గౌరవాన్ని కించపరిచే విధంగా, ప్రధానమంత్రి యొక్క స్థానాన్ని కించపరిచే విధంగా, ఒక మహిళా ఉన్నతాధికారిని అగౌరవ పరిచే విధంగా ఇవన్నీ .. సంస్కారమని అనిపించుకుంటాయనంటే ఇక ఆ భగవంతుడే మమ్మల్ని ఇటువంటి పదాల నుండి రక్షించాలి. దయచేసి తమరు మా రెస్క్యూకు రండని కోరుతున్నాను.

MR.SPEAKER: Very clear, we must all contribute towards improving the prestige of this House. ఫండమెంటల్‌గా మనందరం కూడా సభా గౌరవాన్ని, మర్యాదను పెంచడం కోసం ప్రయత్నం చేయాలి. పరస్పరం ఆరోపణలనేవి సహజంగా ఒక్కొక్కసారి డిబేట్‌లో జరుగుతుంటాయి. కానీ వ్యక్తిగతంగా మాత్రం ఎవరి పైన గానీ, సభ గౌరవం గురించి కానీ ప్రస్తావించాల్సిన అవసరం ఎవరికీ లేదు. Anything un-parliamentary will be definitely expunged without any doubt. The word you mentioned earlier is un-parliamentary. You please check the records. So please go into the subject. Let us close it at this end, and move on to the business of the House.

శ్రీ కె.సాంబశివరావు : థ్యాంక్యూ సార్. ఈ సభలో ఇంత వరకు నేనైతే నేనుగా మాట్లాడుతున్నాను కాబట్టి. నేను ఏ మంత్రి గారిని కించపరుస్తూ మాట్లాడలేదు. సభలో లేని వ్యక్తి ఎవరైనా మాట్లాడితే, మీకు ఏదైనా అబ్జెక్షనబుల్‌గా అనిపిస్తే, చట్ట ప్రకారం ఏమి చర్యలు తీసుకోవాలో ఆ ప్రకారం మీరు నోటీసులు జారీ చేయండి తప్పేమి లేదు. ఏ వేదిక పైన ఎలా ఫైట్ చేయాలో ఎలా మాట్లాడాలో దానిని బట్టి అక్కడ వాళ్లు తేల్చుకుంటారు. ఇక్కడ మా నాయకుడిగా, మా పార్టీగా ప్రస్తావన వచ్చింది కాబట్టి, నేను ఆ అవకాశం తీసుకున్నాను. ఈ పాటికి నేను మాట్లాడటం పూర్తయ్యేది. You are dragging the issue. Let me allow to continue my speech.

గవర్నర్ ఎడ్రస్‌కి సంబంధించిన అంశాల్లో, వారు నా ప్రభుత్వం.. నా ప్రభుత్వం అని అనేక పర్యాయాలు ప్రస్తావించారు. ఆ ప్రస్తావనలో భాగంగా పారదర్శకత్వం గురించి గవర్నర్ గారు చెప్పారు. ఇక్కడ నాకు అర్థంకాని అంశమేమంటే.. ఈ ప్రజాస్వామ్యాన్ని ఇదొక మాకరీగా తయారు చేస్తున్నారేమో అనే అనుమానం నాకు వస్తుంది. కారణం బయటి నుండి చూసే ప్రజలు ఇదంతా ఏదో ఒక సినిమా లాగా, ఒక డ్రామా లాగా భావిస్తున్నారు. అసలు గవర్నర్ గారూ.. అంటే మన సాంప్రదాయమై ఉండొచ్చు. ప్రభుత్వం ఏది రాసిస్తే అది చదువుతున్నారు. ప్రభుత్వం ఏది రాసిస్తే అది చదవడం, అందులో ఎన్ని అబద్ధాలు, ఎన్ని తప్పులు ఉన్నప్పటికీ దానిని చదవడం, అది ఈ సభకు ఈ రాష్ట్ర ప్రజలకు గౌరవాన్ని ఆపాదిస్తుందా? ఆయన నా ప్రభుత్వం పారదర్శకత్వంతో ముందుకు వెళుతుందన్నారు. ఈ ప్రభుత్వం పారదర్శకత్వంతో ముందుకు వెళుతుందా? లేదా? అనేది ఇంతకు ముందే మన మంత్రి పార్థసారథి గారు ఓపెన్‌గా కన్‌ఫ్రంటేషన్‌కి వచ్చారు. ఎస్.. ఇది మా ప్రభుత్వం.. మా ప్రభుత్వం మేము ఏమైనా చేస్తాం. మేము ఏమి చేసిన సరే.. మీ కాలంలో మీరు చేసారు కాబట్టి, మేము కూడా చేస్తాం. ఇది ప్రజాస్వామ్యంలో ఉండే పద్ధతా? అని నేను అడుగుతున్నాను.

గత ప్రభుత్వం ఏమి చేసిందనేది మాకు తెలియదు. అదే పద్ధతిలో, అదే తప్పులు మేము కూడా చేస్తామంటే.. నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కాస్త మీ మంత్రులకు మెట్యూరిటీ ఉండే విధంగా

క్లాస్ తీసుకోండి. ముఖ్యమంత్రి గారు కొన్ని కొన్ని మంచి పనులు చేస్తున్నట్లు కనబడుతున్నారు. అది వారికి నష్టం జరుగుతుందని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తారు? ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు కూడా ఎమ్మెల్యేలుగా గెలుస్తారు. ప్రతిపక్ష సభ్యులు ఎమ్మెల్యేలుగా గెలిచినప్పుడు. మీరు ప్రతిపక్షం నుండి గెలిచారు కాబట్టి, మీకు ఏ హక్కు లేదు. అక్కడ ఉన్న మా కార్యకర్తల ద్వారా పని చేయించుకుంటామంటే ఇక్కడ ఏ రాష్ట్రపతి పాలనో ఇంకొక పాలనో పెట్టండి. ఎన్నికలు ఎందుకు జరపాలి? ఎన్నికలు జరిపిన తర్వాత, ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేల భావాలను కూడా తీసుకోవాలి. పంచుకోవడానికి కాదు.. ఆ ఎమ్మెల్యే కోట.. ఈ మంత్రి కోట.. ముఖ్యమంత్రి గారి కోట.. ఇది ప్రజాస్వామ్యంలో సామాన్యులుగా ఉన్న ప్రజలను అవమానించే పద్ధతిగా నేను భావిస్తున్నాను. ముఖ్యమంత్రి గారిని కూడా నేను కోరుతున్నాను. ఇదెక్కడి న్యాయమండీ? పేదవాడికి సంబంధించి వాడికి సహాయం చేయడానికి ఏదైనా నిధిని పెడతారు. లేకపోతే రైతులు అనేక మంది అడుగుతున్నారు, ధరల స్థిరీకరణ నిధి క్రింద ఒక వెయ్యి కోట్లు పెట్టండి. వెయ్యి కోట్లు పెడితే, ఏదైనా ఇబ్బందొస్తే మమ్మల్ని కాపాడవచ్చని అడుగుతున్నారు. అది లేదు గానీ, ముఖ్యమంత్రి గారు మాత్రం రూ.600 కోట్లు వారికి కేటాయిస్తారు. అదే విధంగా ఎమ్మెల్యేకి నియోజకవర్గం నిధి క్రింద కోటి రూపాయలు ఇస్తారు. ఆ కోటి రూపాయల్లో రూ.50 లక్షలు మరలా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అంటున్నారు. ఇంకో రూ.50 లక్షలు కూడా ఎమ్మెల్యే ఏ ప్రతిపాదనలు ఇచ్చినా సరే, ఇప్పుడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారి సంతకం కావాలంటున్నారు. ఇది ప్రజాస్వామ్యమా అధ్యక్షా? ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉందని, అది ప్రభుత్వానికి గౌరవం తీసుకురాదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగంలో ట్రాన్స్‌ఫరెన్సీ లేనటువంటి ప్రసంగం అది. ఆ విధంగా ఒక పెద్ద మనిషి ద్వారా అన్ని అబద్ధాలు ఆడించడం, ఇది ప్రజాస్వామ్యంలో ఏ విధమైన నీతిని పలుకుతుందో నాకు తెలియడం లేదు. అటువంటి పద్ధతుల్ని మనం వ్యతిరేకించవలసిన అవసరం ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. తెలంగాణా అంశానికి సంబంధించి, ఈ రాష్ట్రంలో ఏమి జరగనట్లుగా వారి ప్రసంగం ఉంది. 700 మంది చనిపోయారు. కనీసం ఈ విధంగా తెలంగాణా అంశం ఈ రాష్ట్రంలో జరుగుతుందని ఒక ప్రస్తావన చేయడంలో ఔచిత్యం లేదా అని అడుగుతున్నాను. అదే విధంగా, ఈ రోజు అడ్మినిస్ట్రేషన్ ఉందో లేదో నాకు తెలియదు గానీ, మీరు ఈ రాష్ట్రంలో ఉన్న ఐఏఎస్ అధికారుల దగ్గరకు వెళ్లి, వారితో అంతర్గతంగా మాట్లాడండి. ఏ ఒక్క ఐఏఎస్ అధికారైనా సరే గుండె మీద చెయ్యేసుకొని నా విధిని నేను నిర్వర్తిస్తున్నానని చెప్పే ఒక్క ఐఏఎస్ అధికారిని మీరు కనుగొనలేరని తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. చరిత్రలో ఏ నాడైనా నలుగురు చీఫ్ సెక్రటరీలుగా పని చేసిన వారిని సీబీఐ విచారణకి పిలిచిన ఘటన ఈ ఆంధ్రరాష్ట్రంలో ఉంది తప్ప, మరెక్కడా లేదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఇద్దరు ఐఏఎస్‌లు ఈ రోజు జైల్లో ఉన్న చరిత్ర ఈ రాష్ట్రంలోనే ఉంది తప్ప, మరెక్కడా లేదని మనవి చేస్తున్నాను. ఇటువంటి చరిత్రను పెట్టుకొని ఇవేవి జరగనట్లుగా.. నా ప్రభుత్వం అంతా సజావుగా నడుస్తుంది. నా ప్రభుత్వమంతా పారదర్శకత్వంతో నడుస్తుంది. ఈ విధంగా గవర్నర్ గారితో వ్యాఖ్యానాలు చేయించడం, ఈ ప్రభుత్వానికి ఏమి ఔచిత్యమో ఆలోచన చేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, శాంతిభద్రతలు చాలా బాగున్నాయని చెప్పారు. ఇంత వరకు భాను అనే ఒక హంతకుడిని, ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి, పెద్ద ఫ్యాక్షన్ యుద్ధంలో అనేక మందిని చంపిన ఒక హంతకుడిని పట్టుకోలేని ఈ ప్రభుత్వం, ఇక్కడ మేము శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నామని చెప్పడానికి కొద్దిగా సిగ్గుపడితే బాగుంటుందనేది నా అభిప్రాయంగా నేను మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా, రైతాంగానికి సంబంధించి ఇంతకు ముందు మా మిత్రుడు కన్నబాబు గారు చాలా చెప్పారు.

సా.4.10

ప్రతిపక్షం, ప్రతిపక్షం అని ఆయన చాలా చాలా చెప్పారు. అసలు ఆయన ఏ పక్షమో నాకు తెలియదు. నిన్న మొన్నటి వరకు పి.ఆర్.పిని ఎందులోనూ కలపకుండా ఉండి పి.ఆర్.పి లీడర్‌ను మాట్లాడమంటే అన్ని ప్రభుత్వ పక్షాలను విమర్శిస్తూనే మాట్లాడేవాడు. ఏ పార్టీలోనూ కలవకుండా ఇంకొంత కాలం ఉంటే బాగుండేది. కొంచెం పాతబడిన తర్వాత అప్పుడు ఆయన ప్రభుత్వ పక్షాన తీసుకుని ప్రతిపక్షాలను విమర్శిస్తే బాగుండేది. ఆయన చాలా లెక్కలు చెబుతున్నారు.

MR.SPEAKER: Are you not wasting the time on un-necessary allegations?

శ్రీ కె.సాంబశివరావు :నేను సబ్జెక్ట్ రిలేటెడే మాట్లాడుతున్నాను. ఆయన చాలా లెక్కలు చెబుతున్నాడు. ఆయన గానీ లేదంటే ఇంతకు ముందు మాట్లాడిన వారు గానీ వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రభుత్వం ఎన్ని రాయితీలిచ్చింది, ఎన్ని ఉపయోగాలు చేసిందనేది చాలా చెప్పారు. ఇటువంటి కాగితం మీద లెక్కలు ఎవరికి కావాలి? ఒకసారి రైతుల దగ్గరికి మీరు మేము కలిసి వెళ్దాం. రాష్ట్రంలో ఏ ఒక్క రైతయినా సరే ఈ ప్రభుత్వ కాలంలో నేను సంతోషంగా ఉన్నానని ఒక్కరినైనా చెప్పమనండి. అవసరమనుకుంటే నేను నా ఎమ్మెల్యే పదవికైనా రాజీనామా చేసి వెళ్లిపోతానని మనవి చేస్తున్నాను. అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అటువంటి వారి కోసం ఒక్క కన్నీటి చుక్క రాల్చడానికి కూడా మన గవర్నర్ గారికి గాని, లేదంటే గవర్నర్ గారి చేత ప్రసంగం చెప్పించిన ఈ ప్రభుత్వానికి గాని దాని గురించి జాలి గుణం లేనటువంటి ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం మేమంతా

సవ్యంగా నడుపుతున్నాం, అంతా జవాబుదారీతనంగా ఉన్నదని చెప్పడం కంటే సుద్ద **• ఇంకొకటి లేదని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: You are repeatedly using un-parliamentary words.

శ్రీ కె.సాంబశివరావు ః ఇందులో అన్ పార్లమెంటరీ పదాలు ఏమున్నాయి సార్.

MR.SPEAKER: How can you say that they are not un-parliamentary words?

శ్రీ కె.సాంబశివరావు ః నేనేం తప్పు మాట్లాడాను సార్. ఏదైనా అన్ పార్లమెంటరీ పదం మాట్లాడి ఉంటే you can expunge that word. రాజీవ్ యువకిరణాల పేరుతో ముఖ్యమంత్రి గారు మంచి ప్రయత్నం చేస్తున్నారు. కానీ నేనదేమంటే మీ పేరుతో లేదంటే ఏదో ప్రయత్నం పేరుతో ప్రభుత్వ రంగం ఉండొద్దా? ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేస్తారా ? ప్రభుత్వ రంగంలో ఏమైనా కొత్త ఉద్యోగాలు కల్పించారా చెప్పండి. గత అయిదారు సంవత్సరాల నుంచి నేను అడుగుతున్నాను. ఒక్క కొత్త ఉద్యోగం లేదు. ప్రైవేటు రంగాల వారు ఏమైనా కొత్త ఉద్యోగాలు సృష్టిస్తే అవన్నీ మన ప్రభుత్వ ఖాతాలో వేసుకోవడం ఇదెక్కడి ధర్మమని మీ ద్వారా వారిని అడుగుతున్నాను. దీని గురించి ఇంకొక మొరటు సామెత కూడా ఉంది. మీరిప్పటికే పార్లమెంటరీ సంప్రదాయాలు చెబుతున్నారు గనుక నేను వాటి జోలికి వెళ్లను.

ఈ బడ్జెట్ ప్రసంగంలో సంక్షేమానికి సంబంధించి బడుగులకు సంబంధించి, బి.సిలకు సంబంధించి అనేక మంది కేవలం వెయ్యి, పదిహేను వందల రూపాయలతో తమ రక్తాన్ని తాకట్టు పెట్టి చాలీ చాలని జీతాలతో బతుకున్నటువంటి వారి గురించి కనీస ప్రస్తావన లేదు. హాస్టళ్లలో ఉండే పిల్లలకు రోజుకు ఒక్క పిల్లవాడికి ఎనిమిది రూపాయలు కూడా కేటాయించలేని, కనికరం లేనటువంటి జాలి లేనటువంటి ప్రభుత్వం ఇది. మా ప్రభుత్వం చాలా గొప్పలు చేసిందని చెప్పుకోవడానికి ఈ ప్రభుత్వం సిగ్గు పడాలని మీద్వారా నేను మనవి చేస్తున్నాను. అల్టిమేట్‌గా నేను మనవి చేసేదేమిటంటే గవర్నర్ వ్యవస్థకు సంబంధించి రెండు అభిప్రాయాలున్నాయి. వాస్తవంగా సమాజంలో గౌరవం కలిగిన పెద్ద మనుషులను తీసుకొచ్చి గవర్నర్ అనే పేరుతో వెనుకటి నుంచి వస్తున్న సంప్రదాయం అనే పేరుతో అటువంటి వ్యక్తులను అవమాన పరచే వ్యవస్థ ఉండటం అవసరమా అనేది నాకు బేసిక్‌గా ఉండే క్వశ్చన్. బ్రిటిష్ కాలపు సంప్రదాయాలతో కూడిన వ్యవస్థ అవసరమా అనేది నా బేసిక్ క్వశ్చన్. ఎందుకంటే దీనికి సంబంధించి.............

---

• Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషమండీ. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ మాట్లాడతారు.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు సాంబశివరావు గారంటే నాకు చాలా గౌరవం. కానీ వారు స్పీచ్ మొదలు పెట్టినప్పటినుంచి అసలు రాజ్యాంగ బద్ధంగా ఈ రాష్ట్రానికి ప్రథమ వ్యక్తిగా ఉన్నటువంటి వారిపైన అసలు ఈ వ్యవస్థ, వారి చేత అవాస్తవాలు చెప్పించడం, అంటే అవాస్తవానికి బదులు వారు వేరే పదాలు వాడారు. ఆవే పదాలు తిరిగి నేను వాడకూడదు కాబట్టి అవాస్తవాలు అని అన్నాను. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ఆ స్థానాన్ని, ఆ వ్యక్తిని అగౌరపరచే విధంగా తన ప్రసంగమంతా జరుగుతున్నది. ఉభయ సభలలో రాజ్యాంగ బద్ధంగా వచ్చినటువంటి ఒక చట్టం ప్రకారం ఒక ఆదేశాల ప్రకారం మనల్ని ఉద్దేశించి ఆయన ఈ రాష్ట్ర భవిష్యత్తుకు రాష్ట్రంలో ఒక దశ, దిశ నిర్దేశించే విధంగా వారు ప్రసంగిస్తే, ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పాలా వద్దా అనే విచక్షణ సభ్యులకు వదిలిపెడదాం. గవర్నర్ గారి స్థానం, వారి వ్యవస్థనే ఇవ్వాళ ప్రశ్నించే విధంగా మాట్లాడటం ఈ సభలో గతంలో ఎప్పుడూ జరగలేదు. గవర్నర్ వ్యవస్థ అసలు ఈ రాజ్యాంగంలో ఉండాలా లేదా అనే దాని గురించి చాలా మంది వివిధ పార్టీలకు చెందిన సభ్యులు బయట మాట్లాడారు. కానీ అటువంటి అంశం మీద సభలో మాట్లాడిన సందర్భాలు ఎప్పుడూ లేవు. గవర్నర్ వ్యవస్థ గురించి వారి ప్రసంగాన్ని అదే విధంగా కొనసాగించడం మంచిది కాదు. దయచేసి వారు ఏది మాట్లాడినా ఒకటి గమనించాలి. ఇవ్వాళ రాంనారాయణరెడ్డి గారా లేదంటే సాంబశివరావు గారా అన్నది కాదు. ఇవ్వాళ మేం ఇక్కడ ఏం మాట్లాడినా మేం రెప్రజెంట్ చేసే పార్టీలకు మా విధానాలు లేదంటే మా ప్రవర్తన, మా సంస్కారం, మా ఆలోచన వంటివన్నీ మా పార్టీలకు ఆపాదించబడతాయి. ఇటువంటి రాజ్యాంగబద్ధమైన విషయాలలో ప్రస్తావన చేసేటప్పుడు గౌరవ సభ్యులు ఏం మాట్లాడినా అది వారి పార్టీలకు సంబంధించి వస్తుందే తప్ప వ్యక్తిగా కాదు. కాబట్టి గౌరవ సభలో మాట్లాడేటప్పుడు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి. ఇటువంటి పరిస్థితులను మీరు పదే పదే కాషన్ చేస్తున్నారు. మేం ప్రభుత్వం నుంచి సూచిస్తున్నాం, అయినా కూడా వారి ప్రసంగం ఇవ్వాళ ఈ సభను అగౌరపరచే విధంగా, ఈ రాష్ట్ర గవర్నర్ గారి వ్యవస్థను కించపరచే విధంగా ఉండటం బాధాకరం. తమరు ఇప్పటికైనా వారికొక డైరెక్షన్‌నిచ్చి గవర్నర్ గారి ప్రసంగం మీద విశ్లేషణకు వారిని పూనుకొని రమ్మనండి లేదంటే వారి ప్రసంగం ఇంతటితో మాన్పించి మరొకరికైనా అవకాశం ఇవ్వండి గానీ ఈ విధంగా మన గౌరవమైన స్థానాలను మనమే కించపరచుకోవడం ఈ సభలో భావ్యం కాదని తమరికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Let me advise you. You have to listen to me, when I am speaking to you. Please sit down. Let me advise you what the Rule position is saying. There are certain Rules and Etiquette that we are to follow in the Debate of this House. One of that is very clear. We should not at any cost, refer to His Excellency the Governor's name or use of the President's Office in the Debate of

this House. You must respect our Institution. It is a part of our Constitutional rights. The Motion we are discussing is the Motion of thanks on the Governor's Address. In the tradition of our Democracy, please try to uphold the values that this House is always maintaining.

సా. 4.20

శ్రీ కూనంనేని సాంబశివరావు: సార్, నేను వ్యక్తిగతంగా గవర్నర్ గారిని గానీ, మరొకరిని గానీ కించపర్చాలనే ఉద్దేశం కాదు. వ్యవస్థకు సంబంధించి సర్కారియా కమీషన్ దగ్గర్నుంచి చర్చలు జరుగుతున్నాయి కాబట్టి, ఇది గవర్నర్ అడ్రస్ పైన మాట్లాడే సందర్భంగా కాబట్టి నామినేటెడ్ పోస్ట్ ఈ ప్రజాస్వామ్యం పైన, బహుశా even భారత దేశ రాష్ట్రపతి కూడా ఎన్నిక ద్వారా ఎన్నికౌతున్నారు. కానీ, నామినేటెడ్ పోస్ట్ అనేదేమన్నా ఉంటే, అది గవర్నర్ పోస్టే. అది అవసరమా అనే బేసిక్‌గా దయచేశాను. O.K. I will stop it at this point Sir. నాలో ఉన్నటువంటి ఆలోచనకనుగుణంగా నేను రైజ్ చేశాను. ఎక్కడో ఒకచోట అంశాన్ని రైజ్ చేయాలి కాబట్టి, ఇదే సరైన వేదిక అనుకొని రైజ్ చేశాను. అందులో ఏదైనా అసంబద్ధంగా ఉందంటే, అది కాదని చెప్పండి, దాంట్లో తప్పేమి లేదు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ కూనంనేని సాంబశివరావు: రెండవ అంశం ఏమిటంటే, ఆర్థిక మంత్రి గారు మాకు చాలా సూక్తులు చెప్పారు. వాటిని వారు కూడా వర్తింప చేసుకుంటే మంచిది.

MR.SPEAKER: Please conclude Sambasiva Rao garu. Please complete. Your time is up. You have to conclude. కంక్లూడ్ చేయండి. టైమ్ అయిపోయింది.

శ్రీ కూనంనేని సాంబశివరావు: ఫైనల్‌గా నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, శ్రీకాకుళం జిల్లాలోని సోంపేటకు మా నారాయణ గారితో ధర్మాన ప్రసాదరావు గారిని ఇద్దరిని వెళ్లమనండి. ఆయనేమో పోలీస్ బలగాలు లేకుండా అక్కడకు వెళ్లలేడు. మా నారాయణ గారు ఒక్కరే వెళ్తారు. అదే విధంగా కొండవీటిధార, గ్రైనేట్ ఇండ్రసీస్ట్ ఇంకా అనేకం ఉన్నాయి. అందువల్ల ఆయన తాలూకు సంబంధించిన విషయం గురించి మాట్లాడుతుంటే, ఆయన మీద కోపంతో ఆయన చెబుతున్నారు. బయట ఏమైనా ఉంటే ఆయనతో తేల్చుకోమనండి. నాకేమి అభ్యంతరం లేదు. ఇక్కడ ఆ ప్రస్తావనకు తెచ్చినందుకు, నేను అందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాననే విషయాన్ని నేను మీ ద్వారా తెలియజేస్తూ, ultimateగా ఈ గవర్నర్స్ అడ్రస్ మొత్తం అంతా కూడా అబద్ధాలతో, అసత్యాలతో నిండినటువంటి, స్వోత్కర్ష. ఈ ప్రభుత్వం వ్రాసి ఇచ్చినటువంటి దాన్ని వారు చదివిందిగా నేను తెలియజేస్తున్నాను. నేనైతే గవర్నర్స్ అడ్రస్‌కు ధన్యవాదాలు తెలియజేయలేకపోతున్నాను.

MR.SPEAKER: Yes. Julakanti Ranga Reddy garu. No, all those things will be expunged. I will take care of it. Leave it at that. I will go thorough the records and expunge all those things. Yes, Julakanti Ranga Reddy garu, మాట్లాడండి.

(ట్రెజరీ బెంచ్ వైపు నుండి మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు)

MR. SPEAKER: Yes, Minister garu,

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, ఏమి లేదు. సోంపేట గురించి కూడా ఒక ధర్మాన ప్రసాదరావుకే సంబంధం కాదు. దేశంలో ఎనర్జీని ఇంట్రడ్యూజ్ చేయాలనేటటువంటి ఒక ప్రయత్నం జరిగింది. కేంద్రంలో కూడా దానికి ఒక అర్థం వచ్చింది. అందరు మినిస్టర్స్ లాగే నేను కూడా, ఈ దేశంలో ఎనర్జీతో అన్ని నడుస్తున్నాయని, ఎనర్జీనే అభివృద్ధి అని, ఎనర్జీనే ఆధునీకమైన జీవనమని, ఎనర్జీనే ఉపాధి అని, ఎనర్జీనే అన్నింటికీ అవసరమనే విధంగా చెప్పినటువంటి వ్యక్తిని నేను. సోంపేటలో ఇండస్ట్రీని పెట్టినవాడిని నేను కాదు. ఇతర మంత్రులు కోరుతున్నట్టుగానే నేను కూడా, ఎనర్జీ కావాలని కోరుకుంటున్న ఒక పౌరుడిగా నేను కూడా ఉన్నాను. ప్రత్యేకంగా సోంపేటకు, నాకు ఏమిటి సంబంధం? దయచేసి, ఆ విధంగా మాట్లాడవద్దని నేను అంటున్నాను. బాధ్యాతాయుతంగా, కొన్ని రాజకీయ పార్టీలు ఇట్లాంటి విమర్శలు చేసుకుంటుంటే బయటకు వేరే సందేశం వెళ్తుంది. దయచేసి వ్యక్తిగతమైన విమర్శలు చేసుకోవద్దని నేను కోరుతున్నాను. అందుకు సంబంధించిన ఒక చట్టం పార్లమెంటు చేసింది. ఆ పార్లమెంట్ ద్వారా వచ్చిన చట్టాన్ని అందరం అమలు చేస్తున్నాం. అలా మాట్లాడుతున్నప్పుడే కొంచెం గౌరవప్రదంగా మాట్లాడాలని నేను కోరుకుంటున్నాను. నేను కూడా వాళ్లలాగ మాట్లాడగలను. కానీ, ఆ విధంగా మాట్లాడను.

నా పద్ధతి కూడా అదే. నేను కూడా కోరుకుంటున్నది అదే. నాలాగే అందరు మంత్రులు. ఇదే తరహాలో అందరు మంత్రులు కూడా కోరుకుంటున్నారు. ఈ దేశంలో ఎనర్జీని సప్లై, డిమాండ్‌కు మధ్య ఉన్నటువంటి గ్యాప్‌ను ఫుల్‌ఫిల్ చేయడానికి, బాగా జరగాలని కోరుకున్న వ్యక్తిని నేను. మంత్రిగా ఉన్నాను కనుక నేను అదే కోరుతున్నాను. నాకు సోంపేటకు ఏమి సంబంధం. గమనించమని నేను కోరుతున్నాను. ఏ పార్టీ వాళ్లు మాట్లాడినా విషయాన్ని గమనించి మాట్లాడమని నేను అంటున్నాను. అంతే తప్ప వ్యక్తిగతంగా నాకు, నారాయణ గారికి, లేదా సాంబశివరావు గారికి ఏమి సంబంధం ఉంటుంది? ఇలాగే విచక్షణారహితంగా మాట్లాడుకుంటూ పోతే, రోజు రోజుకు పాలిటిక్స్ దిగజారిపోతాయి. అంతేగానీ, నన్ను ఒకసారి సోంపేటకు రమ్మంటే ఎలా? ఒకవేళ నేను ఒక్కడిని

అక్కడకు వెళ్లితే, మీరు ఎక్కువ మంది ఉంటే నన్ను అవమానం చేస్తారు. అదే నేనూ ప్రిపేర్ అయి వస్తే, మీకు అవమానం చేయగలను. రాజకీయంలో ఇదే మనం కోరుకుంటున్నామా? ఎందుకు నేను సోంపేటకు వెళ్లి వివాదం కొని తెచ్చుకునేందుకు ప్రయత్నం చేస్తాను? అయితే, నా వాదనైతే ఏది ఉందో, దాన్ని తప్పకుండా వినిపిస్తాను. ఈ దేశంలో ఎనర్జీ ఇంకా డిమాండ్, సప్లై మధ్యన ఉన్నటువంటి గ్యాప్ ఫుల్‌ఫిల్ అయ్యేదాక ఎనర్జీ పెంచాలనే ప్రయత్నంలో అభిప్రాయం ఉందే తప్ప మరొకటి కాదని నేను మీ ద్వారా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: జూలకంటి రంగారెడ్డి గారు, పది నిమిషాల సమయం మీకు ఉంది. మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: కొంచెం కోపంగా ఉండకండి సార్.

అధ్యక్షా, గవర్నర్ గారితో 42 పేజీల గవర్నర్ ప్రసంగ పాఠం 42 నిమిషాల్లో చదివించారు. అయితే, ప్రధానంగా గడచిన సంవత్సరం చారిత్రక సంవత్సరంగా ప్రసంగ పాఠంలో పేర్కొనడం అనేది జరిగింది. అంటే, చారిత్రక సంవత్సరం అంటే, దేంట్లో చారిత్రకం? అంటే సంక్షోభంలో గడచిన సంవత్సరం అంతా కూడా సంక్షేమ పథకాల్లో సంక్షోభం, రాజకీయ సంక్షోభం, ఆర్థిక సంక్షోభం, ప్రభుత్వ సంక్షోభం. అటువంటి చారిత్రక సంవత్సరంగా గడచిన సంవత్సరం మాత్రం గడచిపోయింది.కానీ, ఏదైనా మంచి అనేటటువంటిది గడచిన సంవత్సరంలో మనం ఏదీ చూడలేదు. అది వాస్తవం. దయచేసి కొంచెం వినండి.

అధ్యక్షా, అట్లాగే రాష్ట్రం దశ, దిశ నిర్దేశించేటటువంటి విధంగా........

(శాసనసభా వ్యవహారాల మంత్రి, శ్రీ డి.శ్రీధర్‌బాబు మాట్లాడేందుకు ప్రయత్నించారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మంత్రి గారు మాట్లాడతారు, ఒక నిమిషం కూర్చోండి రంగారెడ్డి గారు. మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ డి.శ్రీధర్ బాబు: సార్, మొన్న ఖమ్మంలో వారి పార్టీకి సంబంధించి ఒక మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో మాట్లాడుతూ, తెలుగు దేశంలోని మహాకూటమిలో తాము భాగస్వామ్యులై చారిత్రక తప్పిదం చేశామని కమ్యూనిష్ట్ నాయకులు చెప్పారు. ఇంకా వాళ్ల ఊబిలో ఉంటే ఎట్లా? సార్, ఇప్పటికైనా బయటకు రండి. ఎన్నికలకు ఇంకా రెండు సంవత్సరాల కాలం ఉంది. రాబోయే రెండు

సంవత్సరాల కాలంలో  అందరం కలిసి ప్రజలకు మంచి చేయవచ్చు. మీరు ఇంకా వాళ్ల ఊబిలో ఉంటే ఎట్లా సార్?

శ్రీ జూలకంటి రంగారెడ్డి:  సార్, మంత్రి గారు మాట్లాడిన సమయాన్ని నా ఖాతాలో నుంచి తగ్గించవద్దు సార్.

(సభలో నవ్వులు)

గౌరవ మంత్రి గారు, శ్రీ డి.శ్రీధర్ బాబు గారు వ్యక్తిగతంగా  నాకు మంచి స్నేహితులు.  మేము ఎవరి ప్రలోభాలకు లొంగి పనిచేయడం లేదు.  నిజంగా మావి త్యాగాల పార్టీలు. ఒకసారి మిమ్మల్ని, ఒకసారి వాళ్లను, ఇంకోసారి ఇంకొకరితో కలిసి, ఉన్న సీట్లను పోగొట్టుకున్న కార్యక్రమాన్ని మేము చేసుకున్నాం.  త్యాగాల పార్టీకి చెందిన వారు  కమ్యూనిష్టులు. కమ్యూనిష్టులు త్యాగాలు చేస్తున్నారు. ఒకర్ని అధికారంలోకి తీసుకురావడానికి అనేక పోరాటాలు చేసిన పార్టీలు కమ్యూనిష్టు పార్టీలు.  అలాంటి త్యాగాల పార్టీని గురించి మీరు ఆ రకంగా మాట్లాడడం సరైనది కాదు. మేము ఎప్పుడైనా  కూడా సీట్ల కొరకో, ఓట్ల కొరకో, పదవుల కొరకో ఎవరితోనూ వెళ్లి మంత్రులయ్యింది లేదు, ముఖ్యమంత్రులయ్యింది లేదు. గతంలో మా పార్టీకి చెందిన నాయకులు మంత్రులుగా పనిచేశాం, ముఖ్యమంత్రులుగా పనిచేశాం, ప్రధానమంత్రులుగా పనిచేశాం.  ఉన్న సీట్లను పోగొట్టుకున్నాం. కాకపోతే, మమ్మల్ని అవకాశవాదంగా మీరు అర్థం చేసుకున్నారు.  పాలసీ మీద, ఒక విధానం మీద పోయా కోట్లుం.

MR.SPEAKER: Ranga Reddy garu, that is not what he  meant. Please leave it at that.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్, మేము ఎవరికీ భయపడం. విధానానికి కట్టుబడి ఉంటాం. దాని కొరకు ఎన్ని త్యాగాలకైనా సిద్ధంగా ఉంటాం. సీట్లు వచ్చినా, పోయినా సరే. అది మీరు అర్థం చేసుకోవడం లేదు. వాళ్ల సంగతి మాకెందుకు?

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డి గారు,  దయచేసి మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, సరే ఏది ఏమైనా గడచిన సంవత్సరం అంతా కూడా,  మనం చూసినట్లైతే అనేక రకాల సంక్షోభాలు, సమస్యలు, మీకు కూడా అనేక రకాల సవాళ్లు ఎదురై, ఆ రకమైనటువంటి సంక్షోభ సంవత్సరంగా అనేక రకాల ఇబ్బందులతోటి కాలం గడచిపోయిందనేటటువంటిది మనం గుర్తించడం అవసరం. కాకపోతే, ఈ యొక్క గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర భవిష్యతు దశ, దిశ నిర్ధేశించేటటువంటి పద్ధతుల్లో వారి యొక్క ప్రసంగ పాఠం లేదని మేము చెప్పదలచుకున్నాం. అందుకొరకే, మేము  గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించి, 18

అంశాలపైన సవరణ కొరకు ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఆ 18 అంశాలను కనుక మీరు పరిగణనలోకి తీసుకున్నట్లైతే దండం పెట్టి వారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు మేం సిద్ధమే. కానీ, ఆ 18 అంశాలు కనుక మీరు పరిగణనలోకి తీసుకోకపోతే ధన్యవాదాలు చెప్పడమనేది ఏ రకంగా కూడా ఉపయోగం లేదని మాత్రం మేము చెప్పదలిచాం. ముఖ్యంగా సంక్షేమ పథకాల విషయానికొస్తే, చాలా గొప్పగా చెబుతున్నారు. ఉదాహరణకు ఇందిరమ్మ ఇళ్ల విషయానికొస్తే, చాలా ఇండ్లు మధ్యలో నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. తర్వాత బిల్లులు రానటువంటి పరిస్థితి ఉంది. బేస్‌మెంట్ లెవెల్ వరకు ఇంటి నిర్మాణం చేసి, లెంటల్ లెవెల్ వరకు నిర్మించిన ఇండ్లన్నీ కూడా నిర్మాణ దశలో ఆగిపోయాయి. తర్వాత ఇండ్ల నిర్మాణం, కేటాయింపుల్లో చాలా రకాల అవకతవకలు జరుగుతున్నటువంటి విషయాన్ని మనం ప్రతినిత్యం చూస్తూనే ఉన్నాం. మనం గ్రామానికి వెళ్లినప్పుడు ప్రతి రోజు చూస్తూనే ఉన్నాం. అదే విధంగా పెన్షన్ల కొరకు, ఇంటి స్థలం కొరకు, అనేక రకాల ప్రజా సమస్యలపైన, రేషన్ కార్డుల కొరకు లక్షల మంది పేద ప్రజానీకం రచ్చబండ కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్నారు. ఆ వచ్చిన దరఖాస్తుల్లో కొంత మందికి మంజూరు చేశారు. చాలా మందికి మంజూరు చేయలేదు. ఇవాళ రేషన్‌కార్డులు కావాలని, పెన్షన్ కావాలని, ఇంటి స్థలం కావాలని, మరుగుదొడ్లు కావాలని, ఇండ్లు కావాలని, ఇంకా వేలాది మంది ప్రజలు ప్రతినిత్యం ఎమ్మెల్యే ఇంటికి, అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడమనేది జరుగుతోంది. కాబట్టి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా సంక్షోభంలోకి నెట్టబడినాయి. వాటినన్నింటిని కూడా ఇవాళ పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. అది పరిష్కారం చేయకపోతే పేద ప్రజలు చాలా నష్టానికి గురి అవుతారనే విషయాన్ని కూడా గుర్తించకపోతే మాత్రం, ప్రభుత్వాన్ని ఇవాళ ప్రజలు క్షమించేటటువంటి పరిస్థితి లేకుండా పోతుంది. అదే విధంగా రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.60,484 లుగా చూపించారు సార్.

సా.4.30

అధ్యక్షా, ఈ సంక్షేమ పథకాలన్నీ సంక్షోభంలో నెట్టబడ్డాయి. వాటన్నింటిని ఈ రోజు పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. వాటిని పరిష్కారం చేయకపోతే పేద ప్రజలు చాలా నష్టానికి గురవుతారు. అది గుర్తించకపోతే ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించే పరిస్థితి లేదు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.60,484గా చూపించారు. రాష్ట్రంలో ధనికుల, పేదవారి తలసరి ఆదాయం చూపించారు. ఇది వాస్తవమా అధ్యక్షా? ఇది వాస్తవమని రుజువు చేస్తే మేము దేనికైనా సిద్ధమే. తలసరి ఆదాయం ఇంత ఉన్నప్పుడు లక్షలాది మందికి రేషన్ కార్డులు ఎందుకు ఇస్తున్నారు? అనేక మందికి సంక్షేమ కార్యక్రమాలు అవసరం లేదు. ప్రభుత్వం చెప్పినట్లు తలసరి ఆదాయం ఉంటే సంక్షేమ కార్యక్రమాలు అవసరం లేదు. పేద, ధనికుల అందరిది కలిపి ఈ సంవత్సరం తలసరి ఆదాయం ఇంత ఉందని

చూపిస్తున్నారు. దానిలో ఏ మాత్రమూ శాస్త్రీయత లేదు. ఈ వాస్తవాన్ని గమనించాలని కోరుతున్నాను. దీనిని సీరియస్‌గా ప్రభుత్వం అర్ధం చేసుకోవాలి.

గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో కరువు వచ్చింది. 878 మండలాలలో కరువు ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికి మూడు మాసాలయినా మూడు పైసలు కూడా ఇచ్చారా? కేంద్ర బృందం దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగాయన్నట్లు గా మూడు మాసాల అనంతరం వచ్చి అక్కడక్కడ కరువు ప్రాంతాలను పర్యటించిపోయారుతప్ప ఇప్పటివరకూ వారు కూడా మూడు పైసలు కూడా ఇచ్చిన పరిస్థితి లేదు. రూ.3,500 కోట్లు అవసరం. కరువుకి గురయిన ప్రజలను ఆదుకోవడానికి అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపించింది. ఇంతవరకూ వారు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైనది. గత 7 సంవత్సరాల కాలంలో రూ.43,000 కోట్లు అవసరమని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని అడిగితే ఇస్తామని చెప్పి ఇప్పటివరకూ వారు ఇచ్చింది రూ.1,900 కోట్లు మాత్రమే. రూ.43,000 కోట్లు ఈ కరువు కేటాయింపులకు అతివృష్టి, అనావృష్టి వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి అవసరమని ఇస్తామన్నారు. రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. మిగతా డబ్బును ఎందుకు ఇవ్వలేదు? రాష్ట్రం నుండి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, కేంద్రంలో మన రాష్ట్రానికి చెందిన మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది? వీరందరూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్రానికి ఎందుకు అన్యాయం జరుగుతోందని నిలదీయాలి. ఆ విధంగా ఆ నిధులు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. పార్లమెంట్ సభ్యులు కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారా? ప్రాంతాలవారీగా ఎక్కడికక్కడ మాట్లాడే వీరు వీర పోరాటాలు చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం కరువు నిధుల కోసం పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వం నుండి ప్రతినిధులు ఏ విధమైన ప్రయత్నం చేయడం లేదు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నష్టపోతున్నారు. చనిపోతున్నారు. ఈ విషయం గమనించాలి.

పంట నష్టపోయిన వారు గతంలో ఎప్పుడూ లేని విధంగా కరెంటు కోత వల్ల, వర్షాలు లేక ప్రాజెక్టులలో నీరు లేక పంట నష్ట పోయి ఒక్క ఎకరానికి దాదాపు రూ.10,000 నుండి రూ.20,000 వరకూ పెట్టుబడి పెట్టుకున్నారు. పంట నష్టపోయిన వారికి ఇప్పటి వరకూ పది రూపాయలు కూడా నష్ట పరిహారం చెల్లించలేదు.

కొన్ని ప్రాంతాలలో క్రాప్ హాలిడేని ప్రకటించారు. వ్యవసాయం చేయడం దండగ, వ్యవసాయం చేస్తే ఆరు అప్పు అవుతుంది, లేకుంటే, మూడు అప్పు అవుతుందని చాలా మంది రైతులు ఆ నిర్ణయానికి వచ్చారు. గిట్టుబాటు ధర లేక ఎరువులు, పురుగు మందులు సరైన పద్ధతిలో నాణ్యమైనవి దొరకకపోవడం వల్ల రైతులు అల్లాడుతున్నారు. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటాము. వారంతా ఎన్ని

కష్టాల్లో ఉన్నారో ఆలోచించాలి. గతంలో ఎప్పుడూ లేనంత విధంగా కష్టాలలో ఉన్నారు. పంట నష్టపోయిన వారున్నారు. వారికి మద్ధతు ధర, గిట్టుబాటు ధర రావడం లేదు.

అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, వాస్తవం. గత సంవత్సరం వడగండ్ల వాన వల్ల మా నల్గొండ జిల్లాలో నష్టపోయిన వారికి రూ.80 లక్షలు మంజూరు చేశారు. ఇంత వరకూ దాదాపు ఒకటిన్నర సంవత్సరం అవుతోంది. ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. వారంతా వచ్చి తిరిగిపోతున్నారు. మొన్న డిడిఆర్‌సి సమావేశంలో కూడా ప్రస్తావించాము. గౌరవ మంత్రులు ఇద్దరికి చెప్పినా లాభం లేక పోయింది. ఇప్పటివరకూ ప్రకటించిన నిధులు ఇవ్వలేదని చెప్పాము. రైతులను ఆదుకొనే విషయంలో రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని ఇవ్వాలి. వ్యవసాయ రంగం సంక్షోభం నుండి బయటపడే విషయంలో ప్రభుత్వం వైపు నుండి వైఫల్యమవుతున్నారు. ఎంతసేపూ అంతర్గత సమస్యలు, ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడం మొదలైన గొడవలతోనే సరిపోతోంది. ప్రజల గోడు ఈ రోజు పట్టించుకునే పరిస్థితి లేదు. దీనిని గమనించకపోతే రైతుల ఉసురు, వారి పాపము ఖచ్చితంగా భరించవలసిన పరిస్థితి వస్తుంది. ఆ విధంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

కరువుకి గురైన ప్రజలు ఉపాధి లేక, పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. బెంగుళూరు, చెన్నై మొదలైన చోట్లకు వలసపోతున్నారు. త్రాగు నీరు దొరికే పరిస్థితి లేదు. మంచినీటి సౌకర్యం కల్పించలేని పరిస్థితి ఉంది. ఉపాధి హామీ పనులున్నాయి. పగడ్బందీగా నడిపే పరిస్థితి లేదు. ఫీల్డ్ అసిస్టెంట్స్ పనులు గుర్తించే విషయంలో, కార్డ్‌లు ఇచ్చిన వారిని పనులకు తీసుకువెళ్లే విషయంలో, కూలి కట్టే విషయంలో ఉపాధి పనులు కల్పించే విషయంలో పనులు కల్పించకపోవడం వల్ల పేద రైతులు ఈ రోజు దూర ప్రాంతాలకు వలసపోతున్నారు. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. రైతుల పరిస్థితి అంతా పోరాటమే. ఎరువుల కొరకు పోరాటం, పురుగు మందుల కొరకు పోరాటం, పండించిన పంటలు అమ్ముకోవడానికి పోరాటం, నీరు కోసం, కరెంటు కోసం పోరాటం, చావడానికి పోరాటం, జీవితమే ఒక పోరాటం . మన రాష్ట్రంలో అందరి పరిస్థితి పోరాటమే. ఈ రకమైన పరిస్థితి ఉంది. ఈ రోజు 40 లక్షల మంది కౌలు రైతులుంటే, 25 లక్షల మందిని గుర్తించారు. 5 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. వారికి బ్యాంకు రుణాలు అందించడం లేదు. కౌలు రైతులకు సంబంధించి చట్టం ఉన్నా అది పేపర్ మీద ఉంది తప్ప కౌలు రైతులకు న్యాయం జరిగే పద్ధతి లేదు. వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయం ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది.

జలయజ్ఞం ధన యజ్ఞంగా సాగుతోంది. మొదట్లో చెప్పాము. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను టేకప్ చేయండని అన్నాము. వెనకబడిన ప్రాంతాలలో త్రాగు నీరు, సాగు నీరు లేక ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారో అక్కడ మాత్రమే ప్రాజెక్టులను తీసుకుని అవసరం ఉన్న నిధులు కేటాయించండని

అంటే, ఒకేసారి మొత్తం ప్రాజెక్టులు కడతామని చెప్పి రూ.72,000 కోట్లు ఖర్చు పెట్టారు. అయితే ఎన్ని లక్షల ఎకరాలకు నీరు ఇచ్చారు? రెండు, మూడు లక్షల ఎకరాలు కూడా కనిపించే పరిస్థితి లేదు. 50 నుండి 20 శాతం స్టేజ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల వరకూ ఒక వైట్ పేపర్ పెట్టమనండి. జిల్లా వారీగా ఏ స్టేజ్‌లో ఉంది, డబ్బు ఎంత అయింది, ఎప్పుడు పూర్తి అవుతుందని పెట్టమంటే ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఇప్పటికయినా ఏ మాత్రమైనా చిత్తశుద్ధి ఉన్నా, ప్రాధాన్యతా క్రమంలో వెనకబడిన ప్రాంతాల ప్రాజెక్టులకు 70,80 శాతం పూర్తయిన ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేస్తే భూములు సాగు చేయడానికి ఉపయోగకరంగా ఉంటుంది.

సా.4.40

త్రాగునీటి సమస్య పరిష్కారమవడానికి అవకాశం ఉంటుంది. కృష్ణా, గోదావరి నదులకు సంబంధించిన వేల టీ.ఎమ్.సి.ల జలం సముద్రంలోకి వృధాగా పోతోంది. ప్రణాళికా బద్ధంగా ప్రాజెక్టుల అవసరాన్ని బట్టి, ప్రాజెక్టులకు డబ్బుని ఖర్చు చేస్తే బాగుంటుంది. మీరు అనవసరమైన ప్రాజెక్టులు కట్టి డబ్బు వృధా చేశారు. ఈ డబ్బు ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసింది. ఇది మన రాష్ట్ర ప్రజలను కుదవ పెట్టి తెచ్చిన డబ్బు. ప్రతి పైసా ఖర్చు విషయంలో జాగ్రత్తగా ఆలోచించాలి. చాలా డబ్బు వృధాగా ఖర్చు చేయడమే కాక, వాటిలో అనేక అవినీతి, అక్రమాలు చోటు చేసుకొన్నాయి. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయకపోతే చాలా నష్టం జరుగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ని నిర్మించి ఇప్పటికే 50 సంవత్సరాలైంది. ప్రాజెక్టుని ప్రపంచ బ్యాంకు నిధులతో పూర్తి స్థాయిలో ఆధునీకరిస్తామని చెప్పారు. ప్రపంచ బ్యాంకు వారు సగం సొమ్మునే ఇస్తారని చెప్పారుట. మీరేమో డబ్బు లేదు కాబట్టి ఎంతవరకు పనులు చేయగల్గితే అంతవరకే చేయమని చెప్పి, మరమ్మత్తులకు మాత్రమే పరిమితమౌతున్నారు. గండ్లుపడడం వల్ల కాలువ చివర పొలాలకు నీరందక రైతులు ఇబ్బందికి గురౌతున్నారు. ప్రపంచబ్యాంకు డబ్బే కాక రాష్ట్ర ప్రభుత్వం కూడా సొమ్ముని కేటాయించి పూర్తి స్థాయిలో ఆధునికీకరణ చేసినట్లైతే, మరో 40 సంవత్సరాలపాటు దీని ద్వారా నీరందడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇది మన రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్ట్ రక్షణ విషయంలో ఇంటెలిజన్స్ వారు అనేక రిపోర్ట్స్ ఇచ్చారు. 150 మంది సెంట్రల్ రిజర్వు పోలీసులను పెట్టాలని, వీడియో కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ సరిగా చేయాలని చెప్పారు. ఈ విషయమై కూడా దర్మాన ప్రసాదరావు గారు, పొన్నాల లక్ష్మయ్య గార్లను కలిసి అనేకమార్లు చెప్పాం. అయినా ప్రపోజల్స్‌ని ప్రక్కన పడేస్తున్నారు. ఈ ప్రాజెక్టుని సరిగా కాపాడుకోకపోతే మన రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుంది. ఈ విషయాలను అర్థం చేసుకొని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

ఏజన్సీ, మైదాన ప్రాంతాల్లోని గిరిజనులు, పేద ప్రజలకు వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారు. పి.హెచ్.సి.ల్లో ప్రభుత్వాసుపత్రులకు కావాల్సిన డాక్టర్లు, సిబ్బంది లేక వైద్యం అందడం లేదు. 'ఆరోగ్య శ్రీ' పథకం ద్వారా కొంత వరకు వైద్యాన్ని అందిస్తున్నారు. దీంట్లో కూడా కొన్ని అవకతవకలు, కార్పోరేటు ఆసుపత్రులకు ఎక్కువగా మేలు జరిగే విధంగా పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వాసుపత్రులైన ఉస్మానియా, గాంధీ మరియు రాష్ట్రంలో ఉన్న వంద, రెండు వందల పడకల ఆసుపత్రులు నిర్వీర్యమై ఉన్నాయి. వీటిల్లో కావాల్సిన మిషనరీ ఉండదు, మందులు ఉండవు, సిబ్బందీ ఉండరు. సరైన వైద్యం పేద ప్రజలకు వీటిల్లో అందించే పరిస్థితి లేదు. ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి చేసి పేద ప్రజలకు వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ సహకారాన్ని అందించాలని కోరుతున్నాను.

ఆరు సంవత్సరరాల వయస్సు నుండి 14 సంవత్సరాల వయస్సు ఉన్న బాలబాలికలకు నిర్బంధ విద్య అందించాలని చట్టం ఉంది. ఆ విధంగా మనం విద్యని అందిస్తున్నామా? మన రాష్ట్రంలో 38 శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారు. వంద శాతం అక్షరాస్యత సాధించాలంటే వంద సంవత్సరాలు కావాలా? విద్య విషయంలో తగు ప్రాధాన్యతను ఇచ్చి, నిర్బంద విద్యని ఖచ్చితంగా అమలు చేయాలి. హస్టల్, స్కూల్ సౌకర్యాలు కల్పించాలి. స్పీకర్ గారి ఆదేశాల ప్రకారం మేము హాస్టళ్లలో పడుకొని వారి పరిస్థితులను చూశాం. హాస్టళ్లలో మంచినీరు లేక, టాయిలెట్స్ లేక రక రకాలుగా అక్కడ ఉన్న విద్యార్థులు అనారోగ్యాలకు గురౌతున్నారు. కాబట్టి హాస్టళ్లను అభివృద్ధి చేయాలి. మెస్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉంది. ఫీజుల రీఇంబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

మన రాష్ట్రంలో 60 రకాల చేతి వృత్తుల పని చేసే వారు రెండు కోట్ల మంది ఉన్నారు. ప్రపంచీకరణ విధానం వల్ల వీరు తమ వృత్తులను కోల్పోయి, ఎక్కడా పని దొరక్క చాలా ఇబ్బందిపడుతున్నారు. చేతి వృత్తుల వారిని మీరు ప్రోత్సహించి వారికి జీవనోపాధి కల్పించాలి. వీరిని నిర్లక్ష్యం చేయరాదని కోరుతున్నాను. ఇప్పటికే చేనేత పనివారలు ఆత్మహత్యలు చేసుకొంటున్న పరిస్థితులను మనం చూస్తున్నాం.

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు ఐదు లక్షల మంది ఉన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. నెం 3ని తీసుకువచ్చింది. ఆ జీఓని అమలు చేయకపోతే ఎట్లా? ఈ జీ.ఓ.ని అమలు చేయకపోవడం వల్ల ఆ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ జీ.ఓ.ని అమలు చేయాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : కంక్లూడ్ చేస్తాను. ఈ జీ.ఓ.ని అమలు చేయాలని కోరుతున్నాను.

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన విషయానికి వస్తే, కార్పోరేషన్, మునిసిపల్ ఎన్నికల గడువు ముగిసి 16 మాసాలైపోయింది. ఆనాటి నుండి అవి స్పెషల్ అధికారుల పాలనలో ఉన్నాయి. గ్రామ పంచాయితి, మండల పరిషత్, జడ్.పి. ఎన్నికలు జరగలేదు. స్పెషల్ అధికారుల పాలనలో ప్రజలు స్పెషల్ కష్టాలను అనుభవిస్తున్నారు. వీరు ప్రజలు మంచినీరు కావాలంటే మాట్లాడరు. కరెంటు విషయం చెపితే మాట్లాడరు. ఏదడిగినా ఈ ఆఫీసర్ ఆ ఆఫీసర్‌కి చెపుతారు ఆ ఆఫీసర్ ఈ ఆఫీసర్‌కి చెపుతారు తప్ప పట్టించుకోరు. ఈ స్పెషల్ ఆఫీసర్స్ కాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, స్థానిక సంస్థలకు మీరు వెంటనే ఎన్నికలు జరపండి. నిధులు ఇవ్వండి. అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయి.

మద్యం విషయంలో అనేక రకాలైన వార్తలు వస్తున్నాయి. సభలో చర్చించడానికి మీరు కూడా అవకాశం ఇస్తామని అన్నారు. మద్యం సిండికేట్స్, బెల్ట్‌షాప్స్ వంటి విషయాలు చాలా వస్తున్నాయి. వీటి విషయంలో ఒక సమగ్రమైన విచారణ జరపాలి.

శాంతి భద్రతల విషయం బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. కానీ బ్రహ్మాండంగా లేదు. అనేక రకాలైన సమస్యలను మనం రోజూ చూస్తున్నాం. హత్యా నేరాల్లో ఉన్న కొంత మందిని నేటికి కూడా పట్టుకోలేక పోయారు. రోజు రోజుకు నేరాలు ఘోరాలు పెరిగిపోతున్నాయి. స్త్రీల పై మాన భంగాలు, అత్యాచారాలు అనేకం జరుగుతున్నాయి. శాంతి భద్రతలు కాపాడే విషయంలో కూడా ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

రాష్ట్రానికి సంబంధించిన 18 అంశాలను గవర్నర్‌గారి ప్రసంగంలో పేర్కొనలేదు. ఈ 18 అంశాలను పరిగణలోకి తీసుకొని ఆలోచించి నిర్ణయం తీసుకొంటే ఈ గవర్నర్‌గారి ప్రసంగానికి దండం పెట్టి ధన్యవాదాలు తెలియజేస్తాను. మీరు వాటిని పరిగణలోకి తీసుకోకపోతే దండగ ప్రసంగమని చెపుతున్నాను. రాష్ట్రం యొక్క దశ దిశ నిర్దేశించబడాలంటే, మేము చేసిన సూచనలను, చెప్పిన విషయాలను మీరు అర్థం చేసుకొని, ప్రజల కష్టాలను తీర్చినట్లైతే అప్పుడే మీకు రాష్ట్రానికి దశ దిశ ఉంటుంది. లేకపోతే, మీకు దశ లేదు, దిశ లేదు రాష్ట్ర నష్టపోతుంది. రాష్ట్రం ఒక అనిశ్చితి పరిస్థితుల్లో ఉంది. మేము చెప్పిన ఈ 18 అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ, ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సా.4.50

శ్రీ డి.శ్రీధర్ బాబుః సర్, నేను ఆ విధంగా మాట్లాడ లేదు. నేను రంగా రెడ్డి గారికి తమ ద్వారా చెప్పేదేమంటే మేము ఆ విధంగా అవకాశవాదం అని ఎప్పుడూ మాట్లాడ లేదు. ప్రతిసారి ఎలక్షన్ల ముందు చాలా ఆలోచనాపరమైన నిర్ణయం చేస్తారనుకున్నాను. సరే, తప్పిదం జరిగిపోయిందని వారే ఒప్పుకున్నారు కనుక సంతోషం. అలాంటి తప్పిదం జరగొద్దని, ఎప్పుడో ఒకప్పుడు వాళ్లు కూడా ఈ సీట్లలో(అధికార పక్షం వైపు ) కూర్చోవాలని మేం ఆశిస్తున్నాము. ఆ విధమైన భావనతో చెప్పాను తప్ప మరొక భావనతో కాదు. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ఎలక్షన్ స్పీచ్‌లాగా మాట్లాడినప్పుడు వారి సభ్యులందరూ కూడా చప్పట్లు కొట్టి స్లోగన్స్ ఇచ్చారు. చివరికి వారు ఒకటి మరచిపోయారు. ఎల్లప్పుడూ మేం ప్రతిపక్షంలో ఉండాలి అని అన్నప్పుడు వారు చప్పట్లు కొట్టడం అనే కార్యక్రమాన్ని మరచిపోవటం జరిగింది. ఆ కార్యక్రమం కూడా చేసి వుంటే బాగుండేదని నేను మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: We leave it at that...... Now the House is adjourned to meet tomorrow morning at 9.00 A.M.

(The House then adjourned at 4.51 P.M.)